
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 272, పేజీలు : 10+4 వెల : 6.50


## మఠాధిపతి ఆత్మహత్య కేసు: ఇంజనీరింగ్ యువతి అరెస్టు

5లో

## భూమివైపుగా దుసుకొస్తున్న ఉపద్రవం

# గ్రామీణ వికాసమే లక్ష్యం



మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో అమరజీవి పొట్టిశ్రీరాములుకు నివాళులు అర్పిస్తున్న సిఎం జగన్

### ప్రతి పల్లెలో ఇంటి ముంగిటకే ప్రభుత్వం

### ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిఎం జగన్

### 'అమరజీవి' పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహాత్మా గాంధీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.గ్రామాల్లో ఆధునీక సాంకేతితను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఆ ఉద్దేశంతోనే గ్రామీణ వికాసానికి అనేక సంస్కరణలను చేపట్టినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అవి నీతి,వివక్షలేకుండా పరిపాలన అందిస్తున్నామన్నారు.ఎన్ని ఇబ్బందులు అడ్డంకులు కలిగించినా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్మోహనరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం జగన్‌కు రాష్ట్రాభివృద్ధి నేపథ్యం అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటాన్ని సాంస్కృతికశాఖ సంచాలకులు మల్లిఖార్జునరావు అందించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపల్లెను ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నామన్నారు.ఇంటి ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకుని వచ్చిన ఘనత తమదన్నారు. ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.ప్రతి ఇంటికి ఏదోక ప్రయోజనం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటింటి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.సమస్యలు,సవాళ్లు ఉన్నా కర్తవ్యం పవిత్రమైందన్నారు. సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. చదువు,వైద్యం, ఆరోగ్యం,వ్యవసాయం కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. వివక్ష,అవినీతికి తావులేకుండా 40 నెలలుగా తమ పాలన కొనగుతోందన్నారు.కులం,మతం,ప్రాంతం,వర్గం పార్టీలనే తేడా చూడకుండా సేవలందిస్తున్నామన్నారు.ప్రతి గ్రామం రూపు రేఖలు మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఈ క్రమంలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి దిశగా ≫2




# 'అమరావతి' నుంచి వైదొలగిన సిజెఐ

### విచారణ బాధ్యత నుంచి విత్‌డ్రా అయిన జస్టిస్ లలిత్

### పిటిషన్లు మరో ధర్మాసనానికి పంపాలని సూచన

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని పిటిషన్లపై సుప్రీం కోర్టులో అనుహ్య పరిణామం చోటు చేసుకుంది. ఫిర్యాదులపై విచారణకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి(సిజెఐ) విముఖతను వ్యక్తం చేసారు.ఈ పిటిషన్లపై విచారణను మరో ధర్మాసనానికి పంపాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి ఆయన సూచన చేసారు. రాజధాని అంశానికి సంబంధించి ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.తీర్పుపై స్టే కోరింది.దీనిపై కెవియట్ పిటిషన్‌ను రైతులు దాఖలు చేసారు.ఈ పిటిషనులపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి(సిజెఐ) జస్టిస్ యు.యు.లలిత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది.విచారణ ప్రారంభం కాగానే గతంలో వివిధ అంశాల్లో ఏపీ సీఎం జగన్‌కు జస్టిస్ యుయు లలిత్ తన అభిప్రాయం ఇచ్చిన అంశాన్ని రైతుల తరపు న్యాయవాది ఆర్యమ సుందరం ప్రస్తావించారు.2014లో రాష్ట్ర విభజన సమయంలో సీనియర్ న్యాయవాదిగా ఉన్న సమయంలో జస్టిస్ లలిత్ అమరావతిపై జగన్‌కు ఇచ్చిన అభిప్రాయాన్ని గుర్తు చేసారు.ఈ అంశంపై సిజెఐ స్పందిస్తూ అవునా! ఈ విషయం తనకు తెలియదని, ఏ అభిప్రాయం ఇచ్చానో చెప్పగలరా ? అని రైతుల తరపు న్యాయవాదిని ప్రశ్నించారు.గతంలో జగన్‌కు జస్టిస్ లలిత్ ఇచ్చిన అభిప్రాయం నకళును ధర్మసనానికి రైతుల తరపు న్యాయవాది అందజేసారు.దానిని పరిశీలించిన ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి తాను ఈ కేసును విచారించబోనని తెలిపారు.తమరు కేసును విచారించినా మాకు అభ్యంతరం లేదని సీజెఐకి రైతుల తరపు న్యాయవాది స్పష్టం చేసారు.అయితే ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకుని వచ్చి రైతుల తరపు న్యాయవాది చాలా మంచి పనిచేసారని సిజెఐ వ్యాఖ్యానించారు.ఈ కేసు విచారణ నుంచి తాను వైదొలుగుతున్నట్లు సిజెఐ స్పష్టం చేసారు. పిటిషన్లను తాను సభ్యుడిగా లేని మరో ధర్మాసనానికి పంపించాలని సిజెఐ రిజిస్ట్రీకి సూచించారు.ఈ కేసు తదుపరి విచారణ తేదీని ప్రకటించాలని అమరావతి రైతుల తరపు న్యాయవాదులు సిజెఐకి విజ్ఞప్తి చేసారు.తాను కేసు విచారణకు విముఖత తెలిపిన తాను తదుపరి విచారణ తేదిని నిర్ణయించడం సరికాదన సిజెఐ వ్యాఖ్యానించారు.ఈ కేసు విచారణ తేదిని రిజిస్ట్రీ వీలు చూసుకుని ప్రకటిస్తోందని వ్యాఖ్యానించారు.

## పలు జిల్లాల్లో కుండపోత

### నెల్లూరు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్



**ప్రభాతవార్త, విశాఖపట్నం:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి బంగాళాఖాతం, ఉత్తర శ్రీలంక తీరంలో సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించిన ఆవర్తన ప్రభావం మరో రెండు రోజులు పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది. మంగళవారం నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ≫2



పురస్కార గ్రహీతలతో గవర్నర్ హరిచందన్, సిఎం జగన్ తదితరులు

# మంచి సమాజం కోసం..

### కళలు, సంస్కృతి, వ్యవసాయం, పాత్రికేయ ప్రముఖులకు సత్కారం

### వైఎస్సార్ జీవిత సాఫల్యఅవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న గవర్నర్ హరిచందన్, సిఎం జగన్

### ప్రముఖ దర్శకుడు కె.విశ్వనాథ్,ప్రజానటుడు ఆర్.నారాయణమూర్తికి జీవిత సాఫల్య అవార్డులు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబాటు, అణచివేత,పెత్తం దారీ పోకడలపై దండయాత్రచేస్తున్న సామాజిక ఉద్యమకారులు, కళాకారులు,పాత్రికేయులు,మహిళా సాధికారత,పారిశ్రామిక దిగ్గజాలకు అవార్డులను ఇచ్చి తమ ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు.వారికి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందన్నారు.మంచి సమాజం కోసం శ్రమిస్తున్న,త్యాగాలు చేస్తున్న వారిని గుర్తించి సత్కరించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందనాన్నరు.రాష్ట్రంలోని ప్రతిభావంతులకు గుర్తింపు నిచ్చేందుకు వీలుగా ప్రతి ఏటా రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు వైఎస్సార్ జీవన సాఫల్య,సాఫల్య అవార్డులను అందజేస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.కళా సాంస్కృతిక,సామాజిక,వైద్య, విద్యాసేవారంగాల్లో అసమాన సేవలను అందించి అతి సామాన్యులుగానే మిగిలి వున్నవారికి తగిన గౌరవం అందిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా స్థానిక ఎ1 కన్వెషన్ హాలు రాష్ట్రంలో వరుసగా రెండవ ఏడాది వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు(జీవనసాఫల్య), అచీవ్‌మెంట్(సాఫల్య) అవార్డుల ప్రధానోత్స కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో కలిసి ఈ అవార్డులను సీఎం జగన్మోహనరెడ్డి ఆయారంగాల్లో ప్రతిభావంతులకు అందజేసారు,వివిధ రంగాల్లో విశేష సేవలు చేసిన 30మందికి ప్రభుత్వం అవార్డులనప్రకటించింది.వారికి 20మందికి జీవనసాఫల్య అవార్డులను,మిగిలిన వారికి సాఫల్య పురస్కారాలను అందించింది,రంగాల వారిగా వ్యవసాయంలో అయిదుగురికి, సంస్కృతి సంప్రదాయలకు సంబంధించి అయిదుగురికి, మహిళాసాధికారత,రక్షణ రంగానికి సంబంధించి మూడు,తెలుగుభాషా రంగానికి సంబంధించి ముగ్గురికి,విద్యారంగానికి సంబంధించి నలుగురికి, మీడియా రంగం నుంచి నలుగురికి, వైద్యరంగానికి సంబంధించి అయిదుగురికి,పారిశ్రామికరంగంలో ఒక్కరి అవార్డులను అందిస్తున్నారు.సీఎం జగన్మోహనరెడ్డి ఈఅవార్డులను గత ఏడాదినుంచి మన గ్రామం,వ్యవసాయం, కళలు,సాహిత్యం. సంస్కృతి-సంప్రదాయాలు, సమాజ సంక్షేమం, అభివృద్ధి వంటి రంగాల్లో నిష్ణాతులకు ఈ అవార్డులకు ఎంపిక చేసారు. వ్యవసాయం రంగం,మన గ్రామంవిభాగంలో అచీవ్‌మెంటు అవార్డులు ఆదివాసీ కేష్యునట్ ఫార్మర్స్ ప్రోడ్యూసర్ కంపెనీకి చెందిన ఏలూరు జిల్లా బుట్టాయి గూడెం వాసి సోడం ముక్కయ్యకు, అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కుశలవ కోకోనట్ ఫార్మర్ ప్రొడ్యుసర్ కంపెనికి చెందిన ఎ.గోపాలకృష్ణ, సీలేరు మండలం తలుపుల గ్రామానికి చెందిన అన్నమయ్య మ్యూచువల్ ఎయిడెడ్ సహకార లిమిటెడ్‌కు చెందిన జయబ్బ నాయుడు,అనకాపల్లి ≫2

## పాదయాత్రలకు, సర్కార్‌కు ఏకకాలంలో హైకోర్టు షాక్



### యాత్రను నిలుపుదల చేయాలన్న ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత

### గతంలో ఇచ్చిన తీర్పును సవరించలేమన్న సిజె

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి మహా పాదయాత్ర అంశంలో ఇటు ప్రభుత్వానికి, అటు రైతులకు ఏపీ హైకోర్టు ఏక కాలంలో షాకిచ్చింది.గతంలో ఇచ్చిన తీర్పు సవరణ కోరుతూ రైతులు దాఖలు చేసిన పిటిషన్‌ను,పాదయాత్ర నిలిపివేయాలని ప్రభుత్వం తరుపున డీజీపీ వేసిన ఫిర్యాదును ఏపీ హైకోర్టు మంగళవారం కొట్టివేసింది.రైతులు పాదయాత్రకు సంబంధించి హైకోర్టుకు కొన్ని అభ్యర్దనలను చేసారు.గతంలో హైకోర్టు సంఘీభావం తెలిపే వారి విషయంలో మినహాయింపులను కోరింది.పోలీసులు గుర్తింపుకార్డులు కావాలని కోరుతున్నారని వివరించింది.పాదయాత్రలో రైతులు వెసులుబాటును అనుసరించి మారుతుంటారని తెలిపింది.అయితే తాము ఇచ్చిన ఆదేశాలను సవరించేది లేదని హైకోర్టు రైతులకు తెలిపింది.తామిచ్చిన తీర్పుకు షరతలుకులోబడి పాదయాత్రజరగాలని హైకోర్టు చెప్పింది.పాదయాత్రలో పాల్గొనే రైతులు డీజీపీ ఇచ్చిన గుర్తింపు కార్డులు లేదా ఇతర అధీకృత గుర్తింపు కార్డునైనా పోలీసులు వచ్చినప్పుడు చూపించాలని రైతులకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. సంఘీభావం తెలిపేవారు పాదయాత్రలో పాల్గొనడానికి అనుమతి ఇవ్వలేమని తెలిపింది.అయితే పాదయాత్రలో మరే రకంగానైనా సంఘీభావం తెలపొచ్చునని సూచించింది. రైతులు కోర్టు నిబంధనలను ≫2

## సచివాలయాలే కేంద్రంగా అభివృద్ధి లక్ష్యాలు



### ఎంపి విజయసాయి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనలో గ్రామ, వార్డు సచివాలయాలను యూనిట్గా తీసుకోవాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలు వెల్లడించారు. ప్రగతి అనేది వాస్తవ రూపంలో ఉండాలని, అందమైన అంకెల రూపంలో చూపడం కాదని సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారని అన్నారు. క్షేత్ర స్థాయిలో నిశితపరిశీలన, పర్యవేక్షణ జరగాలని,సమస్యలనుపరిష్కరిస్తూ సిబ్బంది సామర్థ్యం పెంచేలా పర్యటనలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ 66వ అవతరణ ≫2

## సిఎం ఇంటి ముట్టడి కేసులు 'విత్‌డ్రా'

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఎస్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన సీఎం జగన్ ఇంటి ముట్టడి కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై నమోదు చేసిన కేసులను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. మంగళవారం ఇందుకు సంబంధించిన కీలక ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తాము అధికారంలోకి వస్తే సీపీఎస్‌ను రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు వైకాంగ్రెస్ పార్టీ అధినేత హోదాలో సీఎం జగన్మోహనరెడ్డి వాగ్దానం చేసారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సీపీఎస్ రద్దు కాలేదు.దీనిపై ఉద్యోగులు ఉద్యమం కొనసాగిస్తునే ఉన్నారు.ఈ క్రమంలో సెప్టెంబరు1 తాడేపల్లిలోని సీఎం జగన్‌ను ఇంటిని ముట్టడికి ఉద్యోగ సంఘాలు పిలుపును ఇచ్చాయి. ≫2



మంగళవారం మోర్బీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న ప్రధాని మోడీ

# మోర్బీ బ్రిడ్జి ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన ప్రధాని

### ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన మోడీ, సహాయక చర్యలపై సమీక్ష

**మోర్బీ:** గుజరాత్‌లోని మోర్బీలో తీగల వంతెన ప్రమాద స్థలాన్ని మంగళవారం ప్రధాని నరేంద్రమోడీ పరిశీలించారు. ప్రమాదం జరిగిన కారణాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయకచర్యలను మోర్బీ ఎస్‌పి కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అనంతరం మోర్బీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రధాని వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఉన్నారు. ప్రమాదం తనను కలిచివేసిందని ప్రధాని మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల, క్షతగాత్రుల కుటుంబాలను ఆదుకుంటానని ప్రధాని హామీ ఇచ్చారు. గుజరాత్‌లో పర్యటిస్తున్న ప్రధాని తీగల వంతెన ప్రమాదంతో తన ఎన్నికల ప్రచారం షెడ్యూల్‌ను మార్చుకున్నారు. అహ్మదాబాద్ రోడ్‌షోను ఇప్పటికే రద్దు చేసుకున్నారు.ప్రధాని రాకకు ముందే ఆ బ్రిడ్జికి మరమ్మతులు చేసిన సంస్థపేరును కనిపించకుండా ప్లాస్టిక్ షీట్‌తో కప్పేయడం గమనార్హం. అది ≫2

# ఎందరో త్యాగాల ఫలితం ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం

## గవర్నర్ హరిచందన్

**విజయవాడ, నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** త్యాగధనులు, స్వాతంత్ర్య సమరయోధులు,సాహిత్యవేత్తలు,కళాకారులకు ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో అనేకమంది కళాకారులు ఉన్నారన్నారు.ఎన్నో కళలు ఉన్నాయన్నారు. జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తదితరుల త్యాగాలు మరువలేని వన్నారు. మధురమైన తెలుగు భాష కలిగిన ఆంధ్రప్రదేశ్ ప్రజల సంస్కృతి, సంప్రదాయం ఎంతో విశిష్టత కలిగినవన్నారు.వైఎస్సాఆర్ జీవన సాఫల్య, వైఎస్సాఆర్ సాఫల్య అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో గవర్నర్ హరి చందన్ మాట్లాడుతూ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ఎల్లలు దాటా యన్నారు.ఆయా శతాబ్దాల్లో తెలుగు రాజులు సాగించిన వీరోచిత పాలన,పరాయిదేశాల వారిని ఎదుర్కొన్న ఘటనలు మరువలేనివన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేసారన్నారు.వారి త్యాగాలకు తగినట్లుగా,వారు ఆశించిన రీతిగా ప్రభుత్వం రాష్ట్రాభ్యున్నతికి కృషి జరుగుతుందన్నారు. రాష్ట్రావతరణకు సుదీర్ఘకాలం అమరణ దీక్షను చేసి అశువులు బాసిన అమరజీవి పొట్టిశ్రీరాములు అమరత్వం స్ఫూర్తిదాయకమన్నారు.



అమరజీవులు పొట్టి శ్రీరాములు,వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

వైద్యవృత్తిని చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విశేషకృషి చేసారన్నారు.ఆయన వ్యవసాయం,విద్యారంగాల అభ్యున్నతికి చేపట్టి అములు చేసిన కార్యచరణ ఎన్నటికి మరువలేనిదన్నారు.ఆరోగ్యశ్రీ,108 అత్యవసరవైద్యసేవల కార్యక్రమం మరువలేనివన్నారు.ఆయన జలయజ్ఞం కార్యక్రమం ద్వారా సాగునీటి వనరులఏర్పాటుకు అంకితభావంతో కృషి చేసా రన్నారు. ఆయన పేరిట వివిధరంగాల్లో అసమాన సేవలు ≫2

## మోర్బీ బ్రిడ్జి దుర్ఘటనపై 'సుప్రీం'లో పిటిషన్

5లో



సిఎం జగన్‌కు తాను స్వయంగా చిత్రీకరించిన అమరజీవి పొట్టిశ్రీరాములు,రాష్ట్రోభివృద్ధి చిత్రాన్ని ముఖ్యమంత్రి జగన్‌కు అందిస్తున్న సాంస్కృతిశాఖ డైరెక్టర్ మల్లికార్జునరావు

# గ్రామీణ వికాసమే లక్ష్యం

అడుగులు వేస్తున్నామన్నారు.గతంలో వదువులు,ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకునే పరిస్థితులు ఉన్నాయన్నారు.విద్య ప్రతి ఒక్కరి హక్కుగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ప్రతి పేదవాడు చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.పేదలకు అమ్మఒడి పథకం అమలు చేసిన వర్మన్నారు.రైతు భరోసా పథకం,ఆరోగ్య,పెన్షన్ల పెంపు తీసుకున్నా ఇవన్ని అన్ని వర్గాల పేదల సంక్షేమానికి కీలకంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ప్రగతి కోసమన్నారు.30లక్షల కుటుంబాలకు ముందుగా చెప్పకున్నట్లే ఇళ్లస్థలాల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నామన్నారు.ఇందుకు కొందరు అడ్డంకిగా మారుతున్నారు.పేదలు ఎప్పటికి పేదలుగా మిగిలిపోవాలని ఆలోచిస్తున్నారన్నారు.అయినప్పటికి వారికిళ్ళ స్థలాల పట్టాలను ఇస్తున్నామన్నారు.గ్రామ,వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకున్నా వాటిలో కూడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు మైనార్టీలకు దక్కాయన్నారు.పూర్తి ఫీజు రీయింబర్సు మెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కూడా అప్పులు పాలు కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు..గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపథకం కూడా ఎవ్వరికి మిస్‌కాకుండా అమలు జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఇప్పటికి 65 ఏళ్ళుగా రా ష్ట్రంలో 32 లక్షల నిరుపేదకుటుంబాలున్నాయి.గతంలో పిల్లల చదువులు,ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రభుత్వం నుంచి వారికి హక్కుగా దక్కాల్సిన సేవలను కూడా నోచుకోని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.ఇప్పుడు పేదల రాష్ట్రంలో తలెత్తుకుని తిరిగే పరిస్థితులు కల్పించామన్నారు.వైఎస్సాఆర్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్,హెచ్‌యుఎల్,ఐటీసీ, రిలయెన్స్,అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామన్నారు.ఏటా రూ.18,750లు చొప్పున మహిళలకు మొత్తం రూ.75వేల సహాయం చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్ళవారికి ఆర్థిక చేయూతను ఇచ్చే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసామన్నారు.ఈబీసీ నేస్తం ద్వారా ఉన్నత వర్గాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.ఆరోగ్యశ్రీలో 3500 వరకు సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఈ ఎంఎస్ఎంఈ రంగానికి పెండింగ్‌లో వున్న పారిశ్రామిక రాయితీ రూ.1100కోట్లు ఇచ్చామన్నారు.వైఎస్సాఆర్ ఆసరా పథకం ద్వారా ఆ మహిళలకు సహాయం అందిస్తున్నామన్నారు.వారి రుణాలు నాలుగేళ్లలో పూర్తిగా చెల్లిస్తామన్నారన్నారని ఒక వైపు చేస్తూనే వారు భావితరంతో పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టామన్నారు. ప్రతి పాఠశాల్లోను ఇంటర్నెట్,డిజిటలైజేషన్ వంటి సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ప్రతి పాఠశాలల్లో 10 రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మంచినీరు. టాయిలెట్లు. ప్రహరీలు,లైట్లు,కిచెన్,ఇంగ్లీషు ల్యాబ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు, తొలి దశలో 15,715 పాఠశాలల్లో మార్పులు చేసామన్నారు..ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వాటిలో ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు అందుబాటులో ఉంటారన్నారు.ఆస్పత్రుల్లో నాడు,నేడుతో పూర్తిమార్పులు చేయబోతున్నామన్నారు.సమగ్ర సర్వే,భూరక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.దిశ యాప్‌కు విస్తృతంగా ప్రచారం ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మం త్రులు తానేటి వనిత,ఆర్కే రోజా,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిసమీర్‌శర్మ,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# మంచి సమాజం కోసం..

జిల్లా సబ్బవరం గ్రామాని చెందిన అమృతఫల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీకి చెందిన కెఎల్‌ఎన్ మొక్కలకు, చిత్తూరు జిల్లా కట్టమంచి బాలకృష్ణారెడ్డికి లభించాయి.కళలు,సాంస్కృతిక విభాగంలో కళాతపస్వి కె.విశ్వనాథ్, నటుడు ఆర్.నారాయణమూర్తికి జీవిత కాల పురస్కారాలను ప్రకటించారు. రంగస్థల కళాకారుడు నాయుడు గోపికి కలంకారి నిపుణుడు పిచుక శ్రీనివాస్..ఉదయగిరి ఉడెన్ కట్లరీ తయారీ దారిలో ప్రసిద్ధి చెందిన షేక్ గౌసియా బేగంకు అచీవ్‌మెంటు అవార్డులను ప్రకటించారు.సాహిత్య సేవలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఎమెస్కో ప్రచురణాలయానికి,రచయిత శాంతి నారాయణకి జీవిత కాల సాఫల్య పురస్కారాలు లభించాయి. మహిళా సాధికారత- రక్షణ విభాగంలో ఉయ్యూరుకు చెందిన ప్రజ్వల ఫౌండేషన్ సునీతా కృష్ణన్‌కు జీవిత కాల పురస్కారం లభించింది..రీఫ్‌పోలిసింగ్‌లో రవాడ జయంతి,ఎస్‌వీవీ లక్ష్మీనారాయణ,రాయుడు సుబ్రహ్మణ్యం, హజ్రతయ్య, పి.శ్రీనివాసులకు ఉమ్మడిగా అచీవ్‌మెంట్ అవార్డు లభించింది.వీరు దిశ యాప్‌కు సమాచారం అందిన వెంటనే నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకుని ఒక బాలికను కాపాడినందుకు ఈ అవార్డు లభించింది.విద్యారంగంలో మదనపల్లి రిషివ్యాలీ విద్యాసంస్థకు,కావలి జవహర్ భారతి విద్యాసంస్థకు జీవన సాఫల్య పురస్కారాలు లభించాయి,వ్యక్తిత్వ వికాసం,ఆలోచనా విధానంలో బీవి పట్టాభిరామ్‌కు జీవన సాఫల్య పురస్కారం లభించింది.బ్యాంకింగ్ రంగంలో సందాల్లకు చెందిన దస్తగిరి రెడ్డికి అచీవ్‌మెంట్ అవార్డు లభించింది.మీడియారంగంలో సీనియర్ పాత్రికేయులు బండారు శ్రీనివాస రావు, సతీష్‌చందర్,మంగు రాజాగోపాల్,ఎంఈవీ ప్రసాద్‌రెడ్డికి జీవనసాఫల్య పురస్కారాలు లభించాయి, వైద్యరంగంలో ఏఐజీకి చెందిన డాక్టర్ బి.నాగేశ్వర్‌రెడ్డికి,భారత్‌బయోటెక్‌కు చెందిన డాక్టర్ కృష్ణ ఎల్ల,సుచిత్ర ఎల్లాలకు,శాంతా బయోటెక్‌కు చెందిన డాక్టర్ వర ప్రసాద్‌రెడ్డికి..ఆటోలో ఆస్పత్రుల వ్యవస్థాపకుడు ప్రతాప్,సి.రెడ్డి,ఎల్‌వీప్రసాద్ ఐ ఇన్స్టిట్యూటుకు చెందిన గుళ్లపల్లి నాగేశ్వరరావుకు జీవన సాఫల్య పురస్కారాలు లభించాయి. జీవన సాఫల్యతా అవార్డు గ్రహీతలకు జ్ఞాపికతో పాటుగా రూ.10లక్షలు,అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీతలకు రూ.అయిదు లక్షల నగదు అందజేసారు.అవార్డులు పొందిన వారిలో దాదాపు అందరు నేరుగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సీఎం జగన్‌చేతుల మీదుగా అవార్డులను స్వీకరించారు.కళా తపస్వి కె.విశ్వనాథ్ తరపున ఆయన కుమారుడు అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాననీయ గవర్నర్,తన అమ్మ (శ్రీమతి వైఎస్ విజయమ్మ), ఎందరో మహానుభావుల మధ్య, సామాన్యులుగా ఉన్న అసామాన్యుల మధ్య సమయం గడుపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎందరో మహానుభావులు అందరికి వందనాలంటూ సభికులకు సీఎం జగన్ అభినందనలను తెలిపారు. తన తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున, తెలుగు జాతి తరపున అందరికి వందనాలన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.దేశ అత్యున్నత అవార్డుల తరహాలోనే ఇక పై ఏటా జీవన సాఫల్య,సాఫల్య అవార్డులు ఇస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏటా వివిధ రంగాల్లో గొప్పవారిని, మంచివారిని దేశంలోని అత్యున్నత అవార్డులైన పద్మశ్రీ, పద్మభూషణ్, భారతరత్న వంటి అవార్డులిచ్చి సత్కరిస్తుందన్నారు. మనందరి ప్రభుత్వం కూడా ఇటువంటి కార్యక్రమమే చేపట్టిందన్నారు. రాష్ట్రంలో జాతీయ స్థాయి అవార్డులు కూడా ఇస్తే బాగుంటుందని పలు సూచనలు ఇచ్చిన నేపథ్యంలో వైఎస్సార్ అవార్డులను నెలకొల్పడం జరిగిందన్నారు. డా. వైఎస్సార్ రాజశేఖరరెడ్డి నిండైన తెలుగుదనంతో కూడిన హుందాతో వ్యక్తిత్వమన్నారు. ఆయన పేరుమీద రాష్ట్ర స్థాయిలో అత్యున్నత పౌర పురస్కారాలను ఇవ్వాలని వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు, వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డులను ఇస్తున్నామని ప్రకటించామన్నారు. ఇందులో వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించిన వారికి రూ.10లక్షలు, కాంస్య విగ్రహం, మెమెంటో, యోగ్యతాపత్రం ఇస్తున్నాం. అచీవ్‌మెంట్ అవార్డులు పొందిన వారికి రూ.5 లక్షలు, కాంస్యవిగ్రహం, ప్రతిభాపత్రంతోపాటు పారదర్శకతతోగ్గంగా మరోసారి ఇంకో విషయం చెబుతున్నాను. ఈ అవార్డుల ఎంపికలో కూడా కులం చూడలేదు. మతం చూడలేదు. ప్రాంతం చూడలేదు. చివరికి వారి రాజకీయ పార్టీలను రాజకీయ భావాలను కూడా చూడలేదన్నారు. మీ అందరి కుటుంబ సభ్యుడిగా,మీ వాడిగా తెలుగుజాతిలో మాణిక్యాలను, మకుటాలను, మహానుభావుల్ని ఈ రకంగా సత్కరించడాన్ని దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా మీ అందరికీ మరో కృతజ్ఞత హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను అని సిఎం వైఎస్ జగన్ తన ప్రసంగం ముగించారు.



పురస్కారాలు అందుకుంటున్న ఆర్.నారాయణమూర్తి, కళా తపస్వి విశ్వనాథ్ తరపున అవార్డు స్వీకరిస్తున్న ఆయన కుమారుడు

## ఎందరో త్యాగాల ఫలితం ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం

అందించిన వారికి పురస్కారాలను,నగదు బహుమతిని అందించడం అభినందనీయమన్నారు.ఈ అవార్డులు అందుకున్న వారందరికి అభినందనలు తెలుపుతున్నానన్నారు.ఆయా రంగాల్లో ఎంతో కాలం నుంచి గుర్తింపు పొందని వివిధ రంగాలకు చెందిన విశిష్ట వ్యక్తులను ప్రభుత్వం ఇప్పుడు గుర్తించడం అభినందనీయమన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని అందించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారన్నారు.ఈ వేదికపై నుంచి వైఎస్సార్ జీవన సాఫల్య,సాఫల్య అవార్డులను పొందిన వారికి గవర్నర్ హరిచందన్ అవార్డులను అందజేసారు.రాష్ట్రంలో విద్యా,వైద్య,వ్యవసాయరంగాల్లో అనేక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు,గవర్నర్ ప్రసంగానికి ముందు సాయంత్రానికి వేదికపై నున్న అమరజీవి పొట్టి శ్రీరాములు,వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు.రాజ్‌భవన్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ కార్యక్రమాల్లోను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పాల్గొన్నారు.అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి ఆయన నివాళిని అర్పించారు.

## సిఎం ఇంటి ముట్టడి కేసులు 'విత్‌డ్రా'

సీఎంజగన్ ఇంటి ముట్టడికి ఉద్యోగులు రాకుండా పోలీసులు ఎక్కడికక్కడ ఉద్యోగులను అరెస్ట్ చేసారు. కొందరు ఉద్యోగులపై కేసులు నమోదు చేసారు.ఈ కేసులపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఈ కేసుల వ్యవహారంపై ఉద్యోగుల కోరికపై రాష్ట్ర ప్రభుత్వం పునారాలోచన చేసింది.అందులో భాగంగానే కేసులను ఉపసంహరించుకుంటున్నట్లుగా మంగళవారం ప్రకటించింది.

## పలు జిల్లాల్లో కుండపోత

పలుచోట్ల వర్షాలు దంచి కొడుతున్నాయి. నెల్లూరు జిల్లాలోని కావలి, గూడూరు, సుళ్లూరుపేటలో కుండపోత వర్షం, అద్దంకిలో ఓ మోస్తరు వర్షం కుర వడంతో పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. సోమవారం రాత్రి నుంచి నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. కావలి, వెంకటాపురం, కొవ్వూరు, గూడూరు, ఆత్మకూరు, సుళ్లూరుపేటలో అత్యధికంగా వర్షాలు పడ్డాయి. దీంతో జనజీవనం స్థంభించిపోయింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరోరెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. నెల్లూరు జిల్లాకు ఆరంజ్ అలెర్ట్ ప్రకటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. రేపల్లె, నిజాంపట్నం మండలాలు కుండపోత వర్షాలకు చిగురుటాకుల్లా వణుకుతున్నాయి. జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది. బాపట్ల జిల్లాలోని చీరాల, పర్చూరు, చిన్న గంజాం, ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అద్దంకిలో ఓమోస్తరు వర్షం కురిసింది. ఈ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అటు గుంటూరులోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల్లో జలమయం అయ్యాయి.

## హైకోర్టు షాక్

పాటించకుంటే పాదయాత్ర రద్దుకు డీజీపీ తమను సంప్రదించవచ్చునని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఇదే సందర్భంలో రైతుల పిటిషన్‌తో పాటుగా మహా పాదయాత్రను నిలుపుదల చేయాలని ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు కొట్టేసింది.

## వారం - వర్జ్యం

2-11-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,

కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి

నవమి రా.10-24; ధనిష్ఠ తె.3-39

వర్జ్యం ఉ.08-56 ల 10-25

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** వ్యవసాయదారులకు సామాన్యం. విద్యార్థులకు బాగుంటుంది.

**కర్కాటకం:** సమయస్ఫూర్తితో వ్యవహరి స్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలు.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. తీర్థ యాత్రలు చేయాలన్న ఆలోచన ఫలిస్తుంది.

**కన్య:** ఆలోచనలు అస్థిరంగా ఉంటాయి. కుటుంబంలో వివాదాలకు ఆస్కారం.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. చర్చలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగులకు పనిఒత్తిడి అధికం. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. వృథా కాలక్షేపం మంచిది కాదు.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. ఆలోచనలు ఫలిస్తాయి. చిరకాల కోరిక తీరుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## సచివాలయాలే కేంద్రంగా అభివృద్ధి లక్ష్యాలు

దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర సాధనకై అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని అన్నారు. ఆ మహనీయుని గుర్తు చేసుకుంటూ అభివృద్ధి, శ్రేయస్సు, సంక్షేమం, సామాజిక న్యాయంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మనమంతా కృషి చేయాలని కోరారు. కేసీఆర్ పై ఎత్తుకు నారా బాబు పిరికితనంతో లొంగిపోయాడని, పలాయనం చిత్తగించాడని రామోజీ తన సొంత పేపర్లోనే కీర్తించారని గుర్తుచేశారు. తప్పు చేయకపోతే నక్కజిత్తుల నారా భయపడాల్సిన అవసరం ఏముంది అన్నారు. ఫోన్ సంభాషణల్లో చంద్రబాబు అడ్డంగా పట్టుబడ్డా, ప్రత్యక్ష ఆధారాలు లేవని కొత్త పలుకు లో సరికొత్తగా సమర్థింపులు చేశారని అన్నారు. ఇంత జరిగినా అప్పుడప్పుడు పుట్టల్లో నుంచి కలుగుల్లో నుంచి తలలు బయటపెట్టి విషనాలుకలు చాచే ప్రయత్నం మాత్రం ఇంకా తెలంగాణలో మానుకోవడం లేదని అన్నారు.

## మోర్బీ బ్రిడ్జి ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన ప్రధాని

పసిగట్టిన ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయి. మరోవైపు వంతెన ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శించడానికి ప్రధాని వస్తున్నారని తెలిసి మోర్బీ ప్రభుత్వ ఆస్పత్రికి హుటాహుటిన మరమ్మతులు చేయించారు.

**మరమ్మతుల కంపెనీపై కేసు నమోదు, 9మంది అరెస్ట్ :** తీగల వంతెన మరమ్మతుల బాధ్యతను 2022 నుంచి 2037 వరకు ఒరేవా అనే వాచ్‌ల తయారీ కంపెనీకి చెందిన అజంతా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు మోర్బీ మున్సిపాలిటీ అప్పజెప్పింది. ఆ కంపెనీ ఈ ఏడాది మార్చిలో మరమ్మతులు ప్రారంభించి అక్టోబర్ 26న పూర్తి చేసింది. ఒప్పందంమేరకు మరమ్మతుల ఖర్చులను రాబట్టుకునేందుకు సందర్శకుల నుంచి రూ.17 చొప్పున టికెట్ల రూపంలో వసూలు చేస్తోంది. త్వరగా ఖర్చులు రాబట్టుకోవాలన్న ఉద్దేశంతో 125మందిని మాత్రమే మోయగలిగే సామర్థ్యమున్న వంతెనపైకి 500మందికి అనుమతించడం వల్ల ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. అంతేగాక కొందరు ఆకతాయిలు వంతెనను అటూఇటూ ఊపేందుకు ప్రయత్నించడంకూడా సిసిటివి ఫుటేజీల్లో రికార్డయింది. మరమ్మతులు చేపట్టిన సంస్థలపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. నిర్వాహకులు మరమ్మతులు సరిగా చేపట్టలేదని, నాణ్యతా పరీక్షలు నిర్వహించలేదని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు 9మందిని అరెస్ట్ చేశారు. వారిలో ఒరేవా కంపెనీ మేనేజర్లు ఇద్దరు, ఇద్దరు టికెట్ల విక్రేతలు, ఇద్దరు మరమ్మతుల కాంట్రాక్టర్లు, ముగ్గురు సెక్యూరిటీ గార్డులున్నారు.

**141కి చేరిన మృతులు, మరో 100మందికిపైగా గల్లంతు :** గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చు నదిపై బ్రిటీష్ కాలంనాటి తీగలవంతెన ఆదివారం సాయంత్రం కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 141మంది మరణించారు. వందలమంది గాయపడ్డారు. పలువురు నదిలో కొట్టుకుపో యారు. వారి ఆచూకీ కోసం రాష్ట్ర,జాతీయ విపత్తు సహాయక సిబ్బంది ఇంకా గాలిస్తున్నారు. గాలింపు పూర్తయ్యేసరికి మరోవందమంది వరకూచనిపోయినట్లు నిర్ధారణఅయ్యే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు.

# శరణార్థుల వలసలను దండయాత్రగా అభివర్ణించిన బ్రిటన్ హోంమంత్రి బ్రేవర్మన్

**లండన్:** బ్రిటన్ హోంమంత్రి, భారత సంతతికి చెందిన సుయెలా బ్రేవర్మన్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. బ్రిటన్ దక్షిణ తీరంలో శరణార్థుల వలసలను ఆమె దండయాత్రగా వర్ణించడంపై ప్రతిపక్షాలు దుమారం రేపుతున్నాయి. ఇంగ్లాండ్ దక్షిణ తీరంలోని ఓ శరణార్థుల కేంద్రంపై పెట్రోల్ బాంబు దాడి జరిగిన మరుసటి రోజే పార్లమెంట్ దిగువసభలో ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఆమె వ్యాఖ్యలపై ప్రతిపక్షాలతోపాటు శరణార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.


దేశంలోకి అక్రమ వలసలపై నియంత్రణ లేకుండా పోయింది. ఇంగ్లీష్ ఛానల్ ద్వారా చిన్న పడవల్లో పెద్ద సంఖ్యలో వలసదారులు ఇక్కడికి చేరుకుంటున్నారు. ఈ ఏడాది ఇప్పటికే 40 వేలమంది దక్షిణ తీరానికి చేరుకున్నారు. నేర ముఠాల సాయంతో వారు ఇక్కడికి వస్తున్నారు. వారిలో కొందరు ఆ ముఠాల సభ్యులే. అందువల్ల వారందరినీ కష్టాల్లో ఉన్నవారిగా భావించొద్దని బ్రేవర్మన్ అన్నారు. వలసదారుల దండయాత్రను కట్టడి చేయడంలో ఏ పార్టీ తీవ్రంగా కృషి చేస్తుందో ప్రజలకు తెలియాలి అని బ్రేవర్మన్ వ్యాఖ్యానించారు. దండయాత్ర అనే పద ప్రయోగాన్ని

### తప్పు పట్టిన ప్రతిపక్షాలు

ప్రతిపక్ష లేబర్ పార్టీ తప్పు పట్టింది. ప్రధాని రిషి సునాక్ చెప్పే దయాపూరిత సంప్రదాయాన్ని ఇలాంటి భాష అపహాస్యం చేస్తుందని స్కాటిష్ నేషనల్ పార్టీ విమర్శించింది. బ్రిటన్ శరణార్థుల మండలి కూడా బ్రేవర్మన్ మాటలను ఖండించింది. శరణార్థుల దుస్థితిని దండయాత్రగా వర్ణించడం తగదంది. యుద్ధం, ఘర్షణల వాతావరణం నుంచి బయటపడేందుకే వారు వస్తున్నారని తెలిపింది.

బ్రేవర్మన్ ఇప్పటికే వివాదాస్పద వ్యాఖ్యలతో విమర్శలనెదుర్కొన్నారు. వీసా పరిమితి దాటినా బ్రిటన్‌లోనే ఉండిపోతున్నారంటూ భారతీయులను ఉద్దేశించి సైతం ఆమె వ్యాఖ్యలు చేశారు. లిజ్‌ట్రస్ ప్రభుత్వంలోనూ హోంమంత్రిగా పని చేసిన బ్రేవర్మన్ వృత్తిపరమైన తప్పిదాలతో ఓసారి పదవి కోల్పోయారు.

నూతన ప్రధాని రిషి సునాక్ ఆమెను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. దేశ సరిహద్దులను కాపాడటంపై ఆమె దృష్టి సారిస్తారంటూ సమర్థించారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.58కోట్లు

మరణాలు-65.95 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1043

మరణాలు - 50

**తెలంగాణలో**

తాజా కేసులు- 71

మృతులు -0

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:01/11/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 854671
2nd Prize Rs.7000/- 59274
3rd Prize Rs.3500/-
07233 23146 44915 54742 60577
66259 69672 80237 83802 94679
4th Prize Rs.200/-
0980 1477 3133 3189 4288 4965 5657
6472 7375 7813
5th Prize Rs.100/-
0179 0656 1939 4656 5005 5822 6450
7164 7280 8709
6th Prize Rs.50/-
0004 0816 1692 3618 4905 6685 8917
0051 0847 1980 3733 4988 6708 8945
0076 0857 2048 3748 5073 6811 9034
0093 0887 2084 3769 5167 6909 9102
0121 1097 2633 3951 5234 7193 9167
0169 1193 2639 4036 5372 7410 9211
0200 1231 2643 4079 5434 7438 9250
0217 1284 2800 4179 5470 7597 9353
0243 1491 2861 4295 5940 7621 9525
0250 1501 2915 4477 6030 7757 9600
0325 1620 3174 4534 6071 8448
0389 1626 3184 4753 6113 8588
0501 1634 3267 4794 6190 8637
0694 1640 3271 4862 6227 8789
0728 1659 3540 4899 6618 8792

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 326309
2nd Prize Rs.7000/- 29606
3rd Prize Rs.3500/-
05019 16215 23564 37340 42861
53183 59296 67127 82232 95196
4th Prize Rs.200/-
1549 1640 2352 3421 3866 5581 6317
7099 7663 8820
5th Prize Rs.100/-
1243 1877 1913 3206 3268 3914 5715
5731 6087 7931
6th Prize Rs.50/-
0081 1586 2807 4171 6047 7956 9393
0137 1607 2964 4388 6124 7957 9419
0255 1674 3020 4825 6162 8168 9614
0367 1758 3181 4925 6163 8303 9621
0388 1771 3440 5009 6256 8492 9625
0469 1825 3468 5158 6279 8538 9731
0625 1871 3495 5187 6310 8539 9758
0715 1892 3526 5353 6436 8760 9772
0926 2039 3635 5500 6478 8926 9903
0948 2070 3695 5537 6742 9050 9987
1136 2178 3881 5567 7050 9072
1163 2257 3970 5721 7138 9178
1222 2442 4093 5816 7231 9229
1251 2658 4101 5849 7474 9278
1560 2797 4136 5870 7904 9392

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:01/11/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 647835
2nd Prize Rs.7000/- 61575
3rd Prize Rs.3500/-
04125 04207 06468 34620 36371
50740 57848 66065 67541 90453
4th Prize Rs.200/-
0299 1421 2554 4341 5843 6399 7217
7846 7951 9951
5th Prize Rs.100/-
0087 0529 1491 3800 4663 4814 5330
7288 8079 9671
6th Prize Rs.50/-
0026 1840 3096 4693 6497 7995 9093
0083 1867 3121 4735 6716 8032 9175
0136 2230 3234 4815 6899 8066 9625
0390 2246 3285 4894 6949 8262 9637
0451 2361 3337 5127 7055 8332 9672
0483 2399 3396 5238 7096 8396 9705
0512 2430 3421 5248 7164 8409 9777
0909 2582 3570 5281 7402 8504 9792
0967 2586 3603 5354 7424 8601 9922
1001 2747 3715 5361 7644 8741 9986
1018 2785 3847 5374 7657 8840
1345 2928 4002 5512 7825 8897
1350 2979 4164 5514 7858 8929
1572 3031 4213 6062 7910 9076
1612 3082 4515 6409 7943 9079

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 785493
2nd Prize Rs.7000/- 10902
3rd Prize Rs.3500/-
04166 19349 26973 44802 56950
58768 60616 72784 78025 97521
4th Prize Rs.200/-
1701 2214 2409 3349 6338 6610 8556
8963 9788 9976
5th Prize Rs.100/-
0390 0576 0581 0895 1901 3485 5148
6891 8747 8796
6th Prize Rs.50/-
0004 1158 2357 4009 5262 7341 9026
0044 1167 2421 4046 5303 7399 9054
0170 1437 2428 4070 5551 7449 9076
0196 1515 2749 4131 5757 7653 9130
0218 1567 2803 4236 5850 7862 9300
0248 1617 2822 4390 6056 7882 9517
0395 1642 2944 4447 6312 8233 9582
0614 1673 3021 4536 6493 8270 9664
0623 1763 3135 4574 6494 8277 9734
0690 1772 3176 4613 6671 8638 9803
0714 1800 3483 4779 6822 8668
0770 1891 3754 4909 6828 8673
1033 1955 3844 4924 7059 8770
1040 1956 3911 5035 7130 8798
1143 2238 4003 5188 7186 8955

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:01/11/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 416132
2nd Prize Rs.7000/- 96574
3rd Prize Rs.3500/-
00379 01518 09046 23880 54847
77875 86567 95632 96747 98765
4th Prize Rs.200/-
0759 1218 1394 1489 1528 1554 3529
6043 7402 9507
5th Prize Rs.100/-
1018 4031 4952 5688 5722 5807 6882
7517 7896 9718
6th Prize Rs.50/-
0014 0986 2472 4483 6284 7555 9149
0098 1272 2555 4629 6588 7558 9234
0316 1307 2619 4693 6602 7769 9254
0328 1436 2849 4927 6662 7929 9296
0353 1505 2878 5087 6746 7956 9484
0375 1584 3021 5094 6864 7978 9674
0426 1632 3277 5314 6867 8184 9707
0475 1764 3549 5593 7006 8327 9807
0495 1765 3693 5599 7021 8427 9847
0581 1876 3787 5719 7072 8578 9852
0607 1923 3958 5729 7102 8697
0672 1978 3986 5790 7373 8726
0721 2091 4153 5921 7384 8810
0847 2271 4174 6134 7491 8836
0936 2347 4235 6188 7533 8952

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 198217
2nd Prize Rs.7000/- 89119
3rd Prize Rs.3500/-
02884 43176 45115 52457 62238
65096 70153 85750 91150 94916
4th Prize Rs.200/-
0812 1929 2374 3782 4336 5082 8931
9062 9218 9887
5th Prize Rs.100/-
1254 1570 1591 2944 3217 5236 5333
5421 5663 8877
6th Prize Rs.50/-
0096 0875 2461 3840 5660 7272 8733
0120 1350 2712 4311 5706 7339 8938
0123 1388 2789 4392 5713 7470 9120
0204 1536 2949 4490 6159 7498 9127
0221 1552 3026 4698 6416 7506 9401
0311 1569 3110 4699 6525 7704 9600
0451 1623 3150 4851 6550 7802 9618
0499 1780 3258 4972 6565 7897 9661
0604 1846 3297 5044 6614 8007 9701
0612 1866 3405 5077 6831 8039 9953
0733 2216 3672 5299 6972 8290
0831 2330 3711 5404 7096 8323
0841 2395 3735 5543 7097 8426
0847 2412 3740 5551 7129 8460
0849 2448 3817 5598 7156 8675

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:01/11/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 185787
2nd Prize Rs.7000/- 01779
3rd Prize Rs.3500/-
00305 05057 25899 42775 50205
50466 60974 81167 85193 94093
4th Prize Rs.200/-
0706 1218 1356 6493 6843 7145 8263
8265 8442 9002
5th Prize Rs.100/-
1416 3836 3857 5136 5233 6260 6731
6801 7499 8989
6th Prize Rs.50/-
0200 1377 3377 4437 5342 7476 8208
0478 1692 3430 4444 5577 7670 8335
0486 1825 3583 4551 5713 7689 9179
0521 1917 3603 4565 6082 7743 9201
0541 2114 3638 4594 6151 7747 9243
0600 2134 3731 4643 6170 7918 9307
0625 2314 3750 4662 6182 8019 9415
0656 2413 3864 4669 6578 8023 9511
0685 2492 3949 4806 6620 8029 9715
0696 2534 3970 4907 6624 8043 9874
0702 2587 3987 4946 6652 8058
0843 2801 4181 5128 6793 8136
1033 3044 4220 5175 7120 8156
1127 3253 4255 5179 7141 8191
1187 3301 4306 5293 7165 8199

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 523900
2nd Prize Rs.7000/- 69096
3rd Prize Rs.3500/-
02902 09808 23402 36428 44026
64373 65080 69069 71973 87102
4th Prize Rs.200/-
1273 1800 2086 2781 2800 2821 4395
4812 7262 9056
5th Prize Rs.100/-
2052 2272 2777 3873 4521 6094 8637
9313 9425 9980
6th Prize Rs.50/-
0032 1266 3797 5253 6065 8179 9394
0035 1456 3821 5267 6245 8223 9400
0145 1649 3827 5291 6347 8301 9498
0251 1767 3847 5430 6376 8558 9516
0388 1788 3886 5561 6738 8625 9697
0453 1917 4046 5575 6817 8693 9748
0532 2184 4048 5640 6925 8729 9793
0586 2193 4470 5660 7371 8885 9833
0784 2500 4670 5731 7547 8899 9843
0831 2569 4828 5734 7594 8907 9971
0991 2630 5043 5747 7757 9044
1005 3063 5084 5804 7902 9260
1215 3113 5115 5828 7983 9265
1242 3312 5149 5952 8139 9362
1254 3315 5206 6013 8150 9386

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:01/11/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 754301
2nd Prize Rs.7000/- 34895
3rd Prize Rs.3500/-
01548 09129 15851 24797 26795
54454 55095 88615 92086 98594
4th Prize Rs.200/-
0931 1362 3518 3750 4861 5064 5420
5548 5558 5710
5th Prize Rs.100/-
0989 1655 1738 3003 4921 4966 5183
5862 6782 9959
6th Prize Rs.50/-
0004 1444 2438 4074 6089 7678 9322
0144 1465 2442 4478 6480 7806 9338
0327 1706 3392 4562 6481 8028 9344
0391 1753 3400 4569 6574 8087 9356
0581 1818 3455 4640 6622 8109 9397
0651 1843 3459 4804 6631 8248 9423
0898 1923 3484 4978 6766 8314 9497
0901 1952 3623 5099 6824 8428 9677
0973 1984 3730 5417 6826 8462 9846
1063 2048 3807 5608 7089 8583 9921
1075 2052 3831 5730 7271 8941
1124 2214 3849 5944 7306 8953
1247 2270 3872 5950 7381 9049
1317 2355 4021 5954 7449 9059
1349 2393 4026 6073 7629 9151

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 838406
2nd Prize Rs.7000/- 56130
3rd Prize Rs.3500/-
31830 50015 58834 62911 65962
84031 87126 88934 89613 92799
4th Prize Rs.200/-
1248 1754 4504 5420 7409 7800 8129
8760 9596 9634
5th Prize Rs.100/-
0007 0010 0649 1492 3021 4309 5195
5308 6919 8350
6th Prize Rs.50/-
0014 1873 3101 5068 6611 7725 9461
0152 1895 3546 5451 6654 7746 9554
0222 1987 3641 5594 6833 7849 9597
0245 2059 3664 5607 7007 7891 9604
0286 2117 3698 5859 7027 7916 9699
0666 2199 3808 5887 7066 7943 9708
0807 2489 3933 5925 7135 8127 9754
0937 2556 4273 5932 7153 8322 9807
1081 2619 4399 6040 7284 8332 9842
1158 2627 4494 6199 7292 8385 9903
1425 2723 4500 6250 7298 8404
1644 2862 4592 6289 7314 8667
1655 2916 4648 6424 7356 8923
1747 2993 4726 6481 7420 9080
1838 2994 5062 6512 7426 9179

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:01/11/22

SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 735122
2nd Prize Rs.7000/- 68200
3rd Prize Rs.3500/-
13454 24603 35620 46204 57802
68728 79902 81229 81644 92317
4th Prize Rs.200/-
1893 2229 4873 5119 5261 6766 7397
8901 8940 9628
5th Prize Rs.100/-
2805 3121 4247 4534 4902 5899 9135
9245 9468 9472
6th Prize Rs.50/-
0545 2001 3166 5028 6028 7668 9413
0572 2029 3190 5041 6184 7874 9415
0731 2108 3460 5044 6376 7927 9426
1049 2345 3548 5074 6465 8067 9469
1104 2415 4006 5167 6503 8177 9627
1124 2423 4081 5225 6612 8231 9760
1125 2514 4190 5325 6623 8247 9910
1167 2532 4231 5539 6639 8305 9913
1223 2789 4579 5665 6662 8734 9964
1271 2802 4673 5804 6908 8823 9967
1289 2941 4790 5878 7080 8944
1535 2974 4800 5937 7206 8949
1725 3034 4859 5970 7288 8959
1788 3052 4910 5975 7488 9195
1895 3094 4925 6003 7612 9382

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 612218
2nd Prize Rs.7000/- 45913
3rd Prize Rs.3500/-
12831 23500 34737 45365 56594
67822 78325 78779 89447 91562
4th Prize Rs.200/-
0131 1310 2828 3089 4074 6045 6101
7701 8208 8606
5th Prize Rs.100/-
0059 1552 3822 4563 5284 5374 5828
6609 8126 9214
6th Prize Rs.50/-
0051 1046 2346 4134 5752 7439 9029
0062 1202 2670 4239 5754 7488 9090
0076 1270 2832 4434 5772 7632 9211
0123 1354 2908 4554 6061 7664 9267
0147 1517 2932 4668 6159 7781 9522
0407 1648 3005 4729 6312 7802 9704
0412 1680 3028 4793 6346 7860 9728
0415 1770 3387 4928 6500 8032 9730
0545 1844 3459 4944 6558 8283 9884
0575 1957 3542 4981 6571 8342 9956
0731 2040 3632 5055 6832 8371
0822 2064 3744 5150 6922 8424
0883 2093 3745 5610 7026 8597
0908 2327 3872 5693 7414 8866
1019 2334 4109 5720 7424 8994

# పోలీసులకు లొంగిపోయిన దేవక్క



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ విజయరావు,పక్కన మావోయిస్టురాలు శ్రీరామోజు రాజేశ్వరి అలియాస్ దేవక్క

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 1, ప్రభాతవార్త:** సిపిఐ, ఎంఎల్, పీపుల్స్‌వార్ మావోయిస్టు గతంలో తూర్పు డివిసి, ఎల్లవరం దళంలో ఏరియా కమిటీ సభ్యురాలిగా పని చేసిన శ్రీరామోజు రాజేశ్వరి అలియాస్ దేవక్క అలియాస్ లక్ష్మీ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ విజయరావు ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లోని కాన్ఫరెన్స్ హాల్ వద్ద లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆమెకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ప్రకారం లొంగిపోయిన శ్రీరామోజు రాజేశ్వరికి నాలుగు లక్షల రూపాయల రివార్డును అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆమె గుంటూరు జిల్లాలోని తాడికొండ మండలం శివాలయం వీధిలో పుట్టి పెరిగారని, 1974 సంవత్సరంలో శ్రీరామోజు నరేంద్ర అలియాస్ సుబ్బన్న, నెల్లూరు జిల్లాలోని కావలి మండలం, సర్వాయపాలెం అగ్రహారం గ్రామానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంది. 1984 సంవత్సరంలో సీనియర్ నాయకుల సూచనల మేరకు భర్తతో కలిసి రాజేశ్వరి అజ్ఞాతంలోకి వెళ్లాలని నిర్ణయించుకుని వాళ్ల ఇద్దరు కొడుకులను గుంటూరు హాస్టల్‌లో వదిలిపెట్టి డెన్ల నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర జిల్లాలకు వెళ్లేవారన్నారు. భర్తతో కలిసి ముందుగా తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో, తరువాత విశాఖపట్నంలో పార్టీకి డెన్ కీపర్లుగా పని చేసే సమయంలో సీనియర్ కేడర్‌లకు ఆశ్రయం ఇవ్వడం, పార్టీ రహస్య సమావేశాలకు సంబంధించిన ఏర్పాట్లు చేయడం, దళ సభ్యులకు, నాయకులకు వైద్య సహాయం అందించడం, ఆయుధాల నిర్వహణ, పార్టీ నిర్వహణ లాంటి కార్యకలాపాల్లో పాల్గొందని పేర్కొన్నారు. 1987లో నరేంద్ర, దేవక్క డీసీ నిర్వహణలో ఉన్నప్పుడు మరో ఐదుగురు నక్సలైట్లతో పాటు అధిక మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రితో కాకినాడలోని 2 టౌన్ పోలీసులు 15.12.1987న అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారని వివరించారు. ఈ అరెస్టు జరిగిన 12 రోజుల్లో 27.12.1987న నక్సలైట్లు గుర్తేడు ప్రాంతంలో 8 మంది ఐఏఎస్ అధికారులను కిడ్నాప్ చేసి వారిని విడిపెట్టడానికి బదులుగా ఈ ఏడు మంది కేడర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారని తెలియజేశారు. 1987 డిసెంబరులో నరేంద్ర, రాజేశ్వరితో కలిపి మొత్తం 7 మంది నక్సలైట్లను విడుదల చేసి గుర్తేడు అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారని, వెంటనే నరేంద్ర, రాజేశ్వరి అటవీ ప్రాంతం యుజిలుగా మారి తూర్పు డివిసి ఎల్లవరం దళంలో చేరారు. నరేంద్ర సుబ్బన్న పేరు మీదు, రాజేశ్వరి దేవక్క పేరు మీద ఎల్లవరం దళంలో ఎసిఎం (ఏరియా కమిటీ సభ్యులు) హోదాలో కూడా పని చేశారని వెల్లడించారు. రాజేశ్వరి అలియాస్ దేవక్క హత్య, బస్సు దహనం, ప్రభుత్వాస్తులు ధ్వంసం లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాలు పంచుకుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈమె పేరు మీద రూ.4 లక్షలు రివార్డును ప్రకటించిందని స్పష్టం చేసిందన్నారు. ఆమె భర్త శ్రీరామోజు నరేంద్ర అలియాస్ సుబ్బన్న 2018న గుండెపోటుతో మరణించారన్నారు. భర్త చనిపోవడం, ఇటీవల కాలంలో కొంత మంది సీనియర్ మావోయిస్టు కేడర్‌లు లొంగిపోవడం చూసి లొంగిపోయి స్వేచ్ఛా జీవితం గడపడానికి నిర్ణయించుకుందని, అలాగే వృద్ధాప్యం, ఆరోగ్య సమస్యల కారణంగా లొంగిపోయారని ఆమె తెలిపిందని పోలీసు అధికారులు తెలిపారు.

## ఆరోగ్య వర్సిటీకి ఇక వైఎస్సార్ పేరు

### బిల్లుకు గవర్నర్ ఆమోదం

**విజయవాడ, నవంబరు1,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మారింది.ఈ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మంగళవారం నుంచి డాక్టర్ వైఎస్సార్ హెల్త్ వర్సిటీగా మారుతుంది.ఆ మేరకు ఏపీ ప్రభుత్వం తీసుకుని వచ్చిన బిల్లుకు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలిపారు.ఇందుకు సంబంధించి గవర్నర్ హరిచందన్ ఆమోదంతో ప్రభుత్వం నిన్ననే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ విశ్వవిద్యాలయం పేరును మార్పు చేయాలని ఏపీ ప్రభుత్వం సెప్టెంబరు 21 అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది.ఈ తీర్మానాన్ని శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించాయి. దాంతో బిల్లును ఆమోదం నిమిత్తం గవర్నర్‌కు పంపించారు.బిల్లుకు గవర్నర్ హరిచందన్ ఆమోదం తెలపడంతో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరు మారింది. ఈ పేరు మార్పుపై ఎన్టీఆర్ కుటుంబసభ్యులు, విపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి.పేరు మార్పుబిల్లుకు అసెంబ్లీఆమోదం తెలపడంతో గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలిపారు.



కొల్లేరును పరిశీలించిన జిల్లాకలెక్టర్

## కొల్లేరు భూముల్లో కలెక్టర్ ప్రశాంతి

**నరసాపురం (ఆకివీడు) - ప్రభాతవార్త :** ఆకివీడు మండలం పెదకాపవరం కొల్లేరు సరస్సును జిల్లాకలెక్టర్ పి. ప్రశాంతి మంగళవారం పరిశీలించారు. 5వ కాంటూరు దాటి లోపలకు వెళ్లారు. ఆ ప్రాంతంలోని చెరువులను పక్షులను చూసారు. 5వ కాంటూరు వరకువున్న భూముల వివరాలను చెరువుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. కొల్లేరు సమస్యలను కొల్లేరు వాస్తవ పరిస్థితిని అధికారుల నుండి ఆమె సేకరించారు. ఇందుకు సంబందించిన మ్యాప్‌లను కూడా కలెక్టర్ చూసారు. కొల్లేరు గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెదకాపవరం కాపురస్తులు వారికున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి. మురళి, జిల్లా నీటివనరుల అధికారి పి.నాగార్జున, తహశీల్దారు ఎన్ వెంకటేశ్వరరావు, ఎంపిడివో ఎస్.శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతంపై న్యాయ సమీక్ష



**విశాఖపట్నం (అల్లిపురం), నవంబరు 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఈపీడిసిఎల్) పరిధిలోని శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు, సర్కిళ్ల పరిధిలో వ్యవసాయ విద్యుత్తు ఫీడర్లను వేరు చేయడం ద్వారా విద్యుత్ సరఫరా నష్టాల తగ్గింపు విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి సంబం ధించిన పనులకు, విపత్తు సంభవించే ప్రాంతాల్లో యుజి (అండర్ గ్రౌండ్) కేబులింగ్ పనులకు టెం డర్లను పిలవడానికి ముందుగా సంబంధిత డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు పంపినట్టు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ పంపిణీ పునర్వ్య వస్థీకరణ పథకం (ఆర్‌డిఎస్‌ఎస్)లో భాగంగా సంస్థ పరిధిలో అధికలోడ్ కలిగి వున్న 11కెవి ఫీడర్లను విభజించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను మకరుగుపరచడం, వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు నాణ్యమైన నిరంత రాయ విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలను అభి వృద్ధి చేయడం గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలకు నిరంతరం త్రీఫేజ్ విద్యుత్ సర ఫరా కోసం ప్రత్యేక ఫీడర్ల ఏర్పాటు పనులకు, విపత్తు సంభవించే ప్రాంతాల్లో యుజి (అండర గ్రౌండ్) కేబులింగ్ పనులకు టెండర్లను ఆహ్వానించడం జరుగు తోందన్నారు. వీటికి సంబంధించిన పనుల్లో పారదర్శకత కోసం వినియోగదారుల నుంచి సూచనలు, సలహాలు, అభ్యంతరాలను స్వీకరించేందుకు వీలుగా ఈ డాక్యు మెంట్లను న్యాయ సమీక్షకు పంపినట్టు తెలియజేశారు. ఈ డాక్యుమెంట్లను జ్యుడీషియల్ కమిషన్ అధికారిక వెబ్సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జ్యూడిషియల్ ప్రీవ్యూ. ఏపి.జీవోవి.ఇన్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. ఈ అంశంపై ప్రజలు, వినియో గదారులు తమ సలహాలు, సూచనలు, అభ్యంత రాలను 7పని దినాల్లోగా జ్యుడిషి యల్ కమిషన్ ఈ మెయిల్ ఐడి జెడ్జి-జెపిపిఅట్‌దిరేట్ ఆఫ్‌ఏపి.జీవోవి.ఇన్‌లేదా ఏపిజ్యూడిషియల్‌ప్రీవ్యూ అట్‌దిరేట్ ఆఫ్‌జీమెయిల్. కమ్‌నకు పంపించవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.






## కన్నుల పండువగా పుష్పయాగ మహోత్సవం

### భక్తితో పుష్పాల ఊరేగింపు

**తిరుమల,నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రం పురస్కరించుకుని ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవమూర్తులకు మంగళవారం సాయంత్రం పుష్పయాగమహోత్సవం వేడుకగా జరిగింది. సువాసనలు వెదజల్లే 14 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి,భూదేవిసమేత మలప్పస్వామికి వేదోక్తంగా పుష్పార్చన నిర్వహించారు.రంగురంగుల పుష్పాల మధ్య స్వామి అమ్మవార్ల వైభవం మరింత ఇనుమడించింది. శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారంలోని కళ్యాణమండపంలో మంగళవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి వారికి స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేపట్టారు. మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు పుష్పయాగ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను పట్టువస్త్రాభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్పకైంకర్యం చేశారు. చామంతి, సంపంగి, నూరు వరహాలు, రోజా, గన్నేరు. మల్లె, ముల్లెలు, కనకాంబరం, తామర, కలువ, మొగలిరేకులు,మానససంపంగి పుష్పాలు, తులసీ, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రాలతో స్వామి అమ్మవార్లకు అర్పించారు. వేదపండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం,కృష్ణయజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం పఠించారు.అంతకుముందు తిరుమలలోని పాపవినాశనం మార్గంలో ఉన్న ఉద్యానవనం నుంచి పలురకాల సువాసన పుష్పాల బుట్టలు శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులు, ఉద్యోగులు భక్తితో మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి తీసుకువచ్చారు. ఏడుకొండలవానికి 9టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డు సభ్యులు మధుసూదన్‌యాదవ్, మారుతీప్రసాద్, శ్రీవారి ఆలయడిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, విజిఓలు బాలిరెడ్డి, గిరిధర్, ఏవిఎస్‌ఓలు సాయిగిరిధర్, శివయ్య, పారుపత్తేదార్ తులసీప్రసాద్ పాల్గొన్నారు.

## అక్టోబర్‌నెలలో వందకోట్లకు పైగానే హుండీ ఆదాయం

# రూ.122కోట్లు దాటిన రాబడి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి ఆదాయం కానుకల రూపంలో ఏనెలకానెల రికార్డుస్థాయిలో చేకూరుతోంది. ప్రతినెలలో రోజువారీగా హుండీకి సరాసరి 4కోట్ల రూపాయలు వరకు చేకూరుతోంది. గత ఆరునెలల్లో నెలవారీగా 120కోట్లరూపాయలుపైగానే హుండీ ఆదాయం రావడం తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో రికార్డునెలకొల్పింది. గడచిన అక్టోబర్ నెలకు సంబంధించి 122.89కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం విశేషం. గతనెలలో ఏడుకొండలస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజుల పాటు జరిగి ముగియడంతో నెలరోజుల హుండీ ఆదాయం 122కోట్లు రూపాయలు రికార్డు నెలకొల్పింది. తొమ్మిదిరోజులు జరిగిన వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అక్టోబర్ 1వతేదీ నుంచి 5వరకు ఐదురోజుల హుండీ ఆదాయం అంతం తమాత్రంగారోజువారీగా 3కోట్ల రూపాయలు దాటలేదు. అక్టోబర్ 5రోజుల హుండీ ఆదాయం 13.15కోట్లు రూపాయలు లభించింది. ఇక 3.78 లక్షలమంది భక్తులు ఆరోజుల్లో స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

నెల రోజులకుగాను స్వామివారికి భక్తులు మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం 122.89కోట్లు రూపాయలు చేకూరింది. 22,43,105మంది భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకున్నారు. ఈనెల 31న 70,560మంది, 30న 80,131మంది, 29న 84,878మంది, 28న 63,512మంది, 27న 67,439మంది భక్తులకు దర్శనం చేయించారు. కాగా 30వతేదీ 4.47కోట్లు రూపాయలు, 27న 4.60కోట్లు, 31న 4.18 కోట్లు రూపాయలు, 23నహుండీ ద్వారా 6.31కోట్లు రూపాయలు ఆదాయం వచ్చింది. ఈనెలలో అత్యల్పంగా 5వతేదీ హుండీ ఆదాయం 1.95కోట్లు రూపాయలు లభించింది. 9వతేదీ 5కోట్లు,13న 5.65కోట్లు,20వతేదీ 5.85కోట్లు రూపాయలు, 16న 4.67కోట్లు హుండీకి కానుకలు రాగా మిగిలిన రోజుల్లో సరాసరి 3నుంచి 4కోట్ల రూపాయలు మధ్యే ఆదాయం చేకూరింది. ఇక రోజువారీగా భక్తుల సంఖ్య 80వేలమంది వరకు తిరుమలేశుని దర్శించుకున్నారు. గత ఆరునెలల హుండీ ఆదాయం నెలవారీగా 130కోట్లు రూపాయలు వరకు చేకూరింది. వరుసగా గత ఐదు నెలలుగా నెలవారీ హుండీ ఆదాయం పరిశీలిస్తే మార్చినెలలో హుండీ ద్వారానే 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌నెలలో 127.05కోట్లు రూపాయలు, మేమాసంలో 130.5కోట్లు రూపాయలు హుండీ కానుకల ద్వారానే వడ్డీకాసులవాడికి ఆదాయం చేకూరింది. ఇక జూన్‌నెలకు సంబంధించి 123.76కోట్లు రూపాయలు,జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం విశేషం. ఆగస్టులో 123కోట్లురూపాయల వరకు చేకూరింది. సెప్టెంబర్‌లో 122.19కోట్లు రూపాయలు హుండీ ఆదాయం లభించింది. ఆరునెలల్లో దాదాపు వెయ్యికోట్లు రూపాయలు పైమాటగానే ఆదాయం హుండీ ద్వారా రావడం విశేషం.

## సత్యసాయి జిల్లాను కర్ణాటకలోకి చేర్చండి:ఆనంద రంగారెడ్డి

### విద్య, ఉపాధి, వైద్యం, వ్యాపార రంగాలకు కర్ణాటకతోనే సత్సంబంధాలు

### ఏ రాజధాని వద్దు కర్ణాటక రాజధాని బెంగళూరు కావాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద రంగారెడ్డి

**మడకశిర టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త:** అనంతపురం, సత్యజాయి జిల్లాలోని మడకశిర హిందూపురం, పెనుకొండ, పట్టపర్తి, రాయదుర్గం, కళ్యాణదుర్గం, కదిరి నియోజకవర్గాలను కర్ణాటక రాష్ట్రంలో కలపాలని మాజీ ఏడిసిసి బ్యాంకు ఉపాధ్యక్షుడు ఆనంద రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంగా ఆయన మడకశిరలో పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. భారతదేశంలో 8రాష్ట్రాలు రాష్ట్రఅవతరణ దినోత్సవం జరుపుకుంటున్నాయి.వారితోపాటు 5కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా వాటి ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకుంటున్నాయి. అంటే దేశంలో మూడింట ఒకవంతు రాష్ట్రాలు ఈదివానే అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నాయి. ఈ రాష్ట్ర అవతరణ జరు పుకుంటున్న రోజే ప్రజలకు పత్రికల ద్వారా ఒక చారిత్రాత్మక అవసరాన్ని తెలియ జేయదలచినాను అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఒక రాజధాని ముద్దు..మూడు రాజధా నులు వద్దు అని కొందరు. మూడు రాజధానులు ముద్దు ఒకరాజధానివద్దు అని కొందరు వాదనలు ప్రతివాదనలు చేస్తున్న విషయం విదితమే. పుట్టపర్తి అనం తపురం కర్నూలు జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు బెంగుళూరు రాజధానిగా ఉంటనే కర్ణాటకలో విలీనం అయితేనే ఎంతో ఉపయోగం ఉంటుందని ఆయన అన్నారు. ఈ విషయం 1953, 1956 సంవత్సరాల్లోనే చాలా మంది పెద్దలు ఆనాడే ఈ డిమాండ్ చేశారన్నారు. మడకశిర ప్రథమ శాసనభ్యులు స్వర్గీయ రెడ్డి సిద్దన గౌడ్ ఆనాడే దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లడానికి రవాణా సౌకర్యాలు లేకపోయినా ఢిల్లీకి వెళ్లి ఈ డిమాండ్ చేశారు. ఆయన ఢిల్లీకి వెళ్లి నెలల తరబడి మడకశిరకు రాకపోతే ఆనాడు ఆయన బ్రతికే ఉన్నాడా?అనిఇక్కడి ప్రజలు అనుమానాలు కూడా వ్యక్తం చేశారన్నారు. ఇప్పటికైనా నాయకులు మేధావులు విద్యార్థులు ఈ విలీనాన్ని బలప రిచి ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్ !

### 8న మళ్లీ 12గంటలు తిరుమల ఆలయం మూత

**తిరుమల,నవంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 8వతేదీ మంగళవారం మరోసారి దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయం మూతబడనుంది. అన్నిరకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. 8వతేదీ ఏకంగా 12గంటలపాటు ఆలయ తలుపులు మూసివేస్తారు. చంద్రగ్రహణం కారణంగా 8వతేదీ మధ్యాహ్నం 2.39గంటలనుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణంఉంటుంది. ఈకారణంగా మంగళవారం ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటలవరకు ఆలయ తలుపులు మూసిఉంచుతారు. బ్రేక్ దర్శనం, శ్రీవాణి, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాలు, అన్నిరకాల ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు.కల్యాణోత్సవం,ఊంజల్‌సేవ,ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుతినిస్తారు.

## అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**గుంతకల్లు రైల్వే, నవంబరు 1 ప్రభాతవార్త:** అవినీతి నిర్మూలనకు ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలని వక్తలు పేర్కొన్నారు. అవినీతినిర్మూలన వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక రైల్వే ఆఫీసర్స్‌క్లబ్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలోదక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ అధికారి అనితా బరీక్, అదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ, మురళీ కృష్ణ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్‌లు మాట్లాడుతూ దేశంలో అవినీతి వటావృక్షంగా పెరుగుతున్నదని, అక్రమంగా డబ్బులు ఇవ్వడం, తీసుకోవడం హక్కుగా భావించడాన్ని నిర్భయంగా ఎదుర్కొని నిలదీయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అవినీతికి పాల్పడుతూ ఆడంభరాలను ప్రదర్శించడం ద్వారా వ్యవస్థ అవినీతితో కుళ్లిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి రహితంగా ఆదర్శవంతంగా జీవించడం ద్వారా సమాజం మొత్తం ఆదర్శవంతంగా ఉంటుందన్నారు. యూరప్ లాంటి దేశాల్లో అవినీతిని నిష్కృతంగా భావిస్తారని, మన దేశంలో కూడా అలాంటి పరిస్థితి వస్తేనే అవినీతి నిర్మూలన సాధ్యమన్నారు. అవినీతి రహిత నిర్మూలన సాధ్యమన్నారు. అవినీతి రహిత సమాజాన్ని హక్కుగా భావించి అందులో మన బాధ్యత ఏంటో తెలుసుకుని ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయా విభాగాలకు చెందిన వెండర్లు తదితరులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ప్రశాంత్‌కుమార్, బాలాజీ కిరణ్, సుదర్శన్‌రెడ్డి, గంగరాజు, సెల్వకుమార్, కిశోర్‌కుమార్, తులసీరాం, రాజేంద్రప్రసాద్, రామస్వామి, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడిఆర్‌ఎం మురళీ కృష్ణ

## ఎస్‌ఆర్‌ఎంలో ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్స్ సదస్సులు

### 3నుంచి 6వ తేదీ వరకు సైంటిఫిక్ సెషన్స్

### 3న ఎపి గవర్నర్,మంత్రులు,ఎమ్మెల్సీల రాక,ఇస్రో డిఏఈ ఆధ్వర్యంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఎగ్జిబిషన్

**మంగళగిరి, నవంబరు 1, ప్రభాతవార్త :** ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 88వవార్షిక సమావేశాలకు ఏపిఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం వేదికగా మారింది. ఈనెల 3నుంచి 6వతేదివరకు అకాడమీ వార్షిక సదస్సులు జరుగనున్నాయి. వీటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఘనంగా ఏర్పాట్లు చేస్తుంది.ఈ సందర్భంగా 3వ తేది ఉదయం 11.30గంటకు ఇస్రో,డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీలు ఏర్పాటు చేసే ప్రతిష్టాత్మక సైంటిఫిక్ ఎగ్జిబిషన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ హరిచందన్ ప్రారంభించనున్నారు.రాష్ట్ర అటవీ,పవర్,సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గౌరవ అతిధిగాను,ముఖ్యమంత్రి సలహాదారు ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ ప్రత్యేక ఆహ్వానితులు గా కార్యక్రమానికి విచ్చేస్తున్నారు.బెంగళూరుకు చెందిన ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంస్థ ఏటా 3రోజులపాటు అకాడమీ వార్షిక సమావేశాలను నిర్వహిస్తుంటుంది.1934లో బెంగళూరు కేంద్రంగా ఈ సమావేశాలు మొదలయ్యాయి.కాగా ఈ ఏడాది మన రాష్ట్రంలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటికీ అరుదైన నిర్వహణ బాధ్యతలు లభించాయి.నవంబర్ 4,5,6తేదీల్లో సమావేశాలు యూనివర్సిటీలో జరగనున్నాయి.


**నూతన పరిశోధనల ఆవిష్కరణలే సదస్సుల లక్ష్యం:** బోధన,పరిశోధనల్లో నాణ్యతే ఏ విద్యా సంస్థకైనా కీలకం,ఈ రెండు అంశాల్లోనూ భారత్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలు ప్రపంచ యవనికపై సత్తా చాటుతున్నాయి.ఫలితంగా దేశీయంగా ఎన్నో నూతన ఆవిష్కరణలు తెరమీదకు వస్తున్నాయి.ఈ తరహా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాని న్ని యువతకు అలవర్చి కొత్త సృజనకు ప్రాణం పోయడమే ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లక్ష్యం.ఇందుకోసం ఏడాదికోసారి దేశంలోని వివిధ పట్టణాల్లో మూడు రోజులపాటు వార్షిక సదస్సులు నిర్వహించి శాస్త్రవేత్తల సూచనలు,ఆలోచనలను ఔత్సాహిక -పరిశోధకులకు అందిస్తుంది.ప్రస్తుతం అకాడమీ ప్రెసిడెంట్‌గా ఉన్న డాక్టర్ యువి వాగ్మరే కోరిక మేరకు 88వ వార్షిక సదస్సులను ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించేందుకు ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ముందుకొచ్చింది.పరిశోధనా రంగంలో నిష్ణాతులైన శాస్త్ర వేత్తలు,కేంద్ర ప్రభుత్వ పండింగ్ ఏజెన్సీలైన డిఎస్టీ,డిబిటి,సీఎస్ఆర్, డిఆర్వో తదితర సంస్థల నుంచి ఎమినెంట్ సైంటిస్టులు సుమారు 300మంది వరకూ హాజరవుతున్నారు.వీరందరికీ అవసరమైన అన్ని సదుపాయాలను ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఏర్పాటు చేసింది.ఇందుకోసం వివిధ కమిటీలను ఏర్పాటుచేసి బాధ్యతలను ఆయా కమిటీలకు అప్పగించింది.

**ప్రతిష్టాత్మకంగా సైంటిఫిక్ ఎగ్జిబిషన్ :** ఈ సందర్భంగా జాతీయస్థాయిలో సైంటిఫిక్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేస్తున్నారు.ఇస్రో,డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ సంస్థలు దీనికి సహకారం అందిస్తున్నాయి.ఉపగ్రహ ప్రయోగాల



పరికరాలు మెడల్ శాటిలైట్లు,ఇతరత్రా కీలక పరికరాలు,మెషీన్లను ప్రదర్శనలో ఉంచుతున్నారు.నాలుగురోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ ను అందుబాటులో ఉంచుతారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్ళు,కాలేజి విద్యార్థులను యూనివర్సిటీ ఆహ్వానిస్తుంది.వీరికి అవసరమైన రవాణా సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తుంది.

**ఏర్పాట్లుపూర్తి:** ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ వార్షిక సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను యూనివర్సిటీ పూర్తి చేసింది. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య మనోజ్ కె.ఆరోరా,ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఆచార్య నారాయణరావులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ బి.రాజశేఖర్,టెక్నికల్ ఎడ్యుకేషన్ కమీషనర్ నాగరాణి,కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా బాస్కర్లతో పాటు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి లు హాజరవుతున్నారు.



రైల్వే క్రూ లాబీ బుకింగ్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న డిఆర్‌ఎం రమణారెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## అలసత్వం వీడండి.. ఎన్నికలు ఎంతో దూరం లేవు

### రూరల్ మండల నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, నవంబరు 1 ప్రభాతవార్త బ్యూరో:** సార్వత్రిక ఎన్నికలకి ఇక ఎన్నో రోజులు లేవు.. సమయం దగ్గర పడుతోంది.. ఇక నుంచి నాయకులు అలసత్వం వీడి జనంలోకి విస్తృతంగా వెళ్లాలని మాజీ మంత్రి పరిటాల సునీత తెలుగు దేశం పార్టీ నాయకులకు సూచించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ మండల నాయకులతో మంగళవారం పరిటాల సునీత తన స్వగృహంలో సమావేశయ్యారు. ఈ కార్యక్రమంలోపార్టీ కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ పురోగతిపై సునీత ఆరాతీశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి గెలుపు కోసం మనమందరం కష్టపడి పనిచేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఓటరు నమోదుపై దృష్టి సారించాలనిచెప్పారు. మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు కూడా ఎక్కువ సమయం లేదని మనం ఇప్పటి నుంచే జనంలోకి విస్తృతంగా వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా చిన్న చిన్న విబేధాలను పక్కనపెట్టి నాయకులంతా సమిష్టిగా కార్యకర్తలను కలుపుకుని మ ఉందుకు వెళ్లాలని సూచిం చారు. రానున్న ఒకటిన్నర సంవత్స కాలం మనకి చాలా కీలకమైనదని అది అం దరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఓటరు నమోదు ప్రక్రియలో నకిలీ ఓట్లు అలాగే టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపు మీద ప్రత్యేకంగా దృష్టి సారిచాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు తొలగించి ఉంటే.. అధికారుల దృష్టికి తీసుకెళి మళ్లీ నమోదు చేయించాల్సిన బాధ్యత కూడామనమే తీసుకో వాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో మన ఏజెంట్లు పక్కాగా రికార్డులు ఉం డేలా చూసుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ గెలుపు చాలా కీలకమని పరిటాల సునీత అభిప్రాయ పడ్డారు.

## రైలు ప్రమాదాలను అప్రమత్తతతోనే నివారించాలి

### రైల్వే సేఫ్టీ సెమినార్‌లో డిఆర్‌ఎం రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, నవంబరు 1 ప్రభాతవార్త:** రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండడం ద్వారానే రైలు ప్రమాదాలను నివారించగలమని డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌లోని క్రూ బుకింగ్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఆయన అదనపు డిఆర్‌ఎం మురళీ కృష్ణ, సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి, డిఇఇ (టిఆర్‌ఎస్‌ఓ) ప్రశాంత్ కృష్ణసాయిలతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం లోకోరన్నింగ్ సిబ్బందితో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా, రైళ్ల నడిపేసమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకా కుండా ఏకాగ్రతతో విధులను నిర్వర్తించాలన్నారు. ఈ మధ్య తరచుగా సంభవించిన ఆయిల్ ట్యాంకర్ల ప్రమాదాల సమయంలో తమ డివిజన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండటం ద్వారానే ఘోర ప్రమాదం తప్పిందన్నారు. గూడ్స్ రైళ్లు, ఆయిల్ ట్యాంకర్, దూరంతో వంటిప్రత్యేక రైళ్ల నడిపే ముందు సదరు రైలు ఫార్మేషన్‌ను ఇరువైపులా ఒకసారి పరిశీలించడం /తనిఖీ చేసుకోవాలని సూచించారు.

వార్త

మనిషి తలదాచుకోవడానికి తాటాకైనా,
బంగారు రేకయినా ఒకటే.
-జాన్ లాసెటర్

-సెనెకా

# ప్రాణాలనే మింగేస్తున్న ప్రమాదాలు

యుద్ధానికి వెళుతున్న వీరుడు విజయమో, వీరస్వర్గమో అన్నట్లుగా కధన రంగంలో దూకుతారు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసినా దానికి ఒక లక్ష్యం, అర్థంపరమార్థం ఉంటుంది. వీటన్నింటికంటే మించి దేశం కోసం ప్రాణ త్యాగం చేశామనే మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం యుద్ధంలో అసువులు బాసిన వీర జవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేని, అర్థంపరమార్థం అంతకంటే ఉండదు, అన్నెం పున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. ఒకరో ఇద్దరో కాదు. ఒకరోజో, రెండురోజులో కాదు. యేటా వేలాది మంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. సోమవారం తెలంగాణలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అరడజన్ మందికిపైగా మరణించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన ఒక కుటుంబం బంధుమిత్రులతో కలిసి శ్రీశైలంవెళ్లి స్వామివారిని దర్శించుకొని ఆదివారం సాయంత్రం తిరిగివస్తుండగా వీరు ప్రయాణిస్తున్న వాహనం ట్రక్కును ఢీకొట్టడంతో డ్రైవర్‌తోసహా ముగ్గురు మరణించగా, మరో తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. ఇక వికారాబాద్‌జిల్లాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు మోటార్ సైకిల్‌పై ఉపాధ్యాయుల సంఘ సమావేశానికి హాజరై తిరుగు ప్రయాణంలో కొడంగల్ వద్ద జరిగిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించగా మరొకరు తీవ్రగాయాలతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. అంతకుముందు రోజు జరిగిన మరో ప్రమాదంలో కారు నేరుగా బావిలో పడిపోవడంతో నలుగురు అక్కడికక్కడే మరణించారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లోనే యేటా పదిహేనువేల మందికిపైగా రోడ్డు ప్రమాదాల్లో అసువులుబాస్తున్నారు. యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. దేశవ్యాప్తంగాచూసినా రోడ్డు ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా యేటా దాదాపు పన్నెండు లక్షల మంది చనిపోతున్నారు. మరో ఐదు కోట్ల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. భారతదేశంలో సగటున రోజూ రెండువందల యాభై మందికిపైగా మృతిచెందుతున్నట్లు అంచనా. పోలీసు రికార్డుల్లోకి రాని, అందని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. బహుశా భారత్, చైనా యుద్ధంలో కూడా ఇంత మంది మరణించి ఉండరేమో. చనిపోయేవారిలో అధికశాతం పద్దెనిమిది నుంచి ముప్పైఏళ్ల వయసులో ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడో, లేక చేతికి అందివస్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటే ద్రవించని హృదయం ఉండదు. ప్రమాదాల్లో ఇంతపెద్దఎత్తున మరణించినా, మరణిస్తున్నా వారిగురించి ఏమాత్రం నేతలు పట్టించుకోకపోవడం బాధాకరం. ప్రకృతి బీభత్సానికి గురైనవారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. కానీ యేటా వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యంకాదు. ప్రమాదాల గురించి పాలకులకు తెలియందికాదు. చర్యలు తీసుకోవడం లేదని కూడా చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. సవరణలు చేస్తున్నారు. భారీఎత్తున జరిమానాలు విధిస్తున్నారు. అయినా ఇవి ఆగడం లేదు. ఎన్నో అధ్యయనాలు కూడా జరుగుతున్నాయి. సిఫారసులు ప్రభుత్వాలకు అందుతున్నాయి. అయినా ఆచరణకు నోచుకోవడం లేదు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను గుర్తించిన కేంద్రప్రభుత్వం 2005 లోనే కేబినెట్ సబ్ కమిటీ సూచన మేరకు రహదారి భద్రత ట్రాఫిక్ నిర్వహణ అనే అంశంపై ఎస్ సుందర్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాలను సమగ్రంగా అధ్యయనం చేసిన ఆ కమిటీ 2017 ఫిబ్రవరిలో ఒక నివేదికను సమర్పించింది. ఎనభై శాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, మద్యం సేవించడం తదితర కారణాల వల్లనే జరుగుతున్నాయని చాలాస్పష్టంగా ఆ నివేదికలో పేర్కొంది. రహదారుల వెంట ఉండే మద్యంషాపులు వాహన డ్రైవర్లను మద్యం మత్తులో ముంచుతున్నాయి. మద్యం ద్వారా జరుగుతున్న ఈఅనర్థాన్ని పాలకులు గుర్తించడంలేదు. గుర్తించినా ఆదాయం ముందు ఈ ప్రాణాలు లెక్కలోకి తీసుకోవడం లేదు. భారత్‌లో నడిచే వాహనాల సంఖ్య ప్రపంచ వాహనాల్లో ఒకశాతమే. దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాలు మొత్తంప్రపంచరోడ్డు ప్రమాదాల్లో పదకొండు శాతాన్ని ఆక్రమిస్తున్నాయంటే ఏస్థాయిలో జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. భారత్‌లో అతి పెద్ద రహదారి వ్యవస్థ ఉన్నట్లు పేరున్నా రోడ్లనిర్మాణాలు, డిజైన్లు అన్నీ లోపభూయిష్టంగా ఉన్నాయనే విమర్శలను కొట్టివేయలేం. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. ఈ ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి. మద్యం మత్తులో వాహనాన్ని నడిపి ప్రాణాలు తీసిన వాహన చోదకులకు కఠిన జైలు శిక్షతో పాటు మళ్లీ జీవితకాలంలో వాహనాన్ని నడపడానికి వీలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. అవసరం అనుకుంటే చట్టానికి మరింత పదును పెట్టాలి. అంతేకానీ సమీక్షలు, సమావేశాలు, ప్రకటనలతో కాలం గడిపితే ఈ ప్రమాదాలు మరింత పెరుగుతాయి.

పుస్తకాలు చదివినంత మాత్రాన జ్ఞాని కావడం అన్నది, రాజుగారి ఖజానాలోని ధనాన్ని లెక్కపెట్టేవాడు ధనవంతుడు కావడం వంటిది.



స్వామి తపోవన్ మహారాజ్

నిరంతరం ఎదుటివారి మెప్పుకోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### నివారింపదగ్గ విషాదం

గుజరాత్‌లోని మోర్బి పట్టణంలో ఒనదిపై ఉన్నపురాతన రోప్ బ్రిడ్జి కూలినఘటనలో 141మంది ప్రాణాలుకోల్పోవడం, వంద మందికిపైగా గాయాల పాలవ్వడం తీవ్ర విషాదకర ఉదంతం. మనసును కలచివేసిన దుర్ఘటన. ఈదుర్ఘటనకు మూలకారణం ఏదైనప్పటికీ మానవ నిర్లక్ష్యం మాత్రంపెద్ద పాత్ర వహించింది. ఇది నివారింపదగిన పెను విషాదం. దాదాపు నూటయాభై ఏళ్ల వయస్సున్న ఈబ్రిడ్జి ఓ పర్యాటకఆకర్షణ. ఆరు నెలలుగా మరమ్మతుల కోసం మూసివేశారని, నాలుగు రోజుల క్రితమే తెరిచారని వార్త. అదికూడా అధికారుల నుండి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండానే తెరిచారట. ఎంత బరితెగింపు పర్యాటక ప్రాంతంలో దీపావళి పండుగ సందర్భంగా పెరిగే పర్యాటకుల తాకిడి, లాభాలు దృష్టిలో ఉంచుకున్నారు తప్పితే ప్రాణాలకు వచ్చే ప్రమాదాన్ని లెక్కలోకి తీసుకోలేదు. బ్రిడ్జిపై అనుమతించిన కెపాసిటీని మించి యాత్రికులు రాకుండా చూడాల్సింది. ప్రమాదం పొంచి ఉన్న సందర్భాలను గుర్తించి అవి తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### భృతిని రద్దు చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవచర్చిల్లో ఆధిపత్యంకోసం, ఆస్తుల కోసం ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. వివిధ మతాల ప్రార్థనా మందిరాలు, దేవాలయాల్లో ఆధ్యాత్మిక భావనపోయి పెత్తనం, వ్యాపార సరళి పెరిగిపోతున్నది. ఈక్రమంలో కొంత మంది దొంగ సన్యాసులు కూడా పీఠాల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారు. పాలకుల అండదండలతో భూముల కైంకర్యం కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు వీరికి ఇస్తున్న నెలవారి భృతులు, ఇతర సౌకర్యాలు వెంటనే రద్దు చేయాలి. కేటాయించిన భూములను వెనక్కితీసుకోవాలి. ప్రజలు పన్నులు చెల్లించేది వీరికి ధారాదత్తం చేయడానికి కాదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పుస్తక పఠనం పెరగాలి

స్మార్ట్‌ఫోన్లు వచ్చినప్పటి నుంచి ప్రజలు దాదాపుగా పత్రికలూ, పుస్తకాలు చదవడంమానేశారు. ఏసమాచారం అయినా క్షణాల్లో ఫోన్లలో లభ్యమవుతుండడంతో ఒంటరిగా ఫోన్లకే అతుక్కుపోతున్నారు. రోజూ ఉదయం కాఫీ తాగుతూ దినపత్రికలు చదవడంలో ఉన్న మాధుర్యాన్ని ఆస్వాదించలేక సెల్‌ఫోనులో బంధీ అయిపోతున్నారు. ఇప్పటికైనా మేల్కొని వారానికి ఒక్కసారి అయినా గ్రంథాలయానికి వెళ్లి వివిధ పత్రికలూ పుస్తకాలు చదువుతూ నలుగురిలో బతకాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### పెరుగుతున్న నేరాల సంఖ్య

దేశంలో బాలలపై నేరాలసంఖ్య పెరుగుతోందన్న నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2016-21 మధ్య అయిదేళ్ల కాలంలో ఈ తరహా నేరాల సంఖ్య 22 శాతం పెరగడం, అందునా పోక్సో చట్టం తీసుకువచ్చాక కూడా నేరాలలో పెరుగుదల నమోదు కావడం క్షేత్రస్థాయిలో పోక్సో చట్టం వైఫల్యం అయిందనడానికి ప్రత్యక్ష నిదర్శనం. బాల బాలికలపై జరుగుతున్న నేరాలలో 33 శాతం లైంగిక నేరాలే కావడం, అందునా బాలికలపై లైంగిక నేరాలలో 56 శాతం పెరగడంవంటి గణాంకాలుమనమెంతటి దౌర్భాగ్యపూరిత పరిస్థితుల్లో జీవిస్తున్నామో తెలుస్తోంది. అతి తక్కువ వయస్సు అంటే రెండేళ్ల వయస్సులో కూడా బాలికలపై లైంగిక నేరాలు జరుగుతున్నాయంటే కామపిశాచుల తీవ్ర మానసిక ప్రవృత్తికి అద్దం పడుతోంది.

- సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### వంచనా రాజకీయాలకు కాలం చెల్లింది!

బిజెపితోనే రాష్ట్రాభివృద్ధి అనిపార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు అంటున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత బిజెపి పాత్రను రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. విభజన హామీల అమలు విషయంలో బిజెపి కుంటిసాకులు చెబుతూ దొంగ నాటకాలాడుతుంది. నిబద్ధతలేని లాలూచీ రాజకీయాలు చేయడం కూడా ప్రజలు ఓ కంట కనిపెడుతున్నారు. ప్రత్యేక హోదా దగ్గర నుంచి రాష్ట్ర రాజధాని వరకు బిజెపి పాత్ర మోసపూరితంగా ఉంది. రాష్ట్ర రాజధాని విషయం మాకు సంబంధం, బాధ్యత లేదని కోర్టుకు కేంద్రం తెలియపరచినప్పుడు బిజెపికి రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని మరోసారి స్పష్టమైంది. కనీసం అమరావతిలో కేంద్ర కార్యాలయాలకు భూమి కేటాయిస్తే వాటి నిర్మాణం కూడా చేపట్టలేదు. ఆదిశగా రాష్ట్ర నాయకులు కేంద్రాన్ని అడిగిన పాపాన పోలేదు. ఇంత జరిగాక, బిజెపికి అంట కాగిన వాళ్లు కూడా భ్రష్టు పట్టిపోవడం ఖాయం.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పార్టీలు మారడం సమంజసంకాదు

ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల హయాం నుంచి కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉండి కుడి భుజాలుగా వ్యవహరించి పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడి సేవ చేసిన గులాంనబీ ఆజాద్, కెప్టెన్ అమరీందర్‌సింగ్, కపిల్ సిబాల్ వంటి వారు పార్టీ మారటం, సొంత పార్టీ పెట్టుకోవడం సమంజసంగా లేదు. ముదిరిన వయసులో ఇలాంటి పనులు చేసి వారు సాధించేది ఏదీ ఉండదు.

-బి. పెంటయ్య, నల్గొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆకలి చావులకు కారకులెవరు?

దేశ ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ అవి ఆశించిన స్థాయిలో ఫలితాలనివ్వకపోవడం వల్లనే మనదేశానికి ఈదుర్గతి దాపురిస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి, పర్యవేక్షణ సక్రమంగా ఉండకపోవడం, గర్భస్థ మహిళలకు పుష్టికరమైన ఆహారం లేకపోవడం, పౌష్టికాహార లోపం అరికట్టేందుకు సమగ్రమైన ప్రణాళికలు లేకపోవడం, జనాభా పెరిగిపోతుండడంవంటి కారణాలే ఈ పరిస్థి తికి కారణమని నిపుణుల అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు, పాలకులు, అధికార యంత్రాంగం మేధావులు అందరూ కలసికట్టుగా ఆలోచించి ప్రజలను ఈ కష్టాల నుంచి గట్టెక్కించాలి. ముఖ్యంగా పేదరికం నుంచి ఆకలి బాధల నుంచి విముక్తి చేసేందుకు కృషిచేయాలి.

**మోటె చిరంజీవి**

అభివృద్ధి అంటే అద్దంలా మెరిసే రోడ్డు, ఆకాశాన్నంటే బహుళ అంతస్తుల భవనాలుకాదు. ఆకలి ఎరుగని సమాజం. పస్తులుండని ప్రజలు. కానీ ఈ భూమి మీద ప్రతి ఏడుగురిలో ఒకరు నిత్యం ఖాళీ కడుపుతోనే నిద్రపోతుండడం కలవరపెట్టే అంశం. కొవిడ్ మహమ్మారి ఈ పరిస్థితులను మరింత జఠిలం చేయగా, పేదరికం,ఆకలి విషయాల్లో భారత్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పోషకాహార లోపం, చిక్కిపోయినపిల్లలు (ఎత్తుకు తగ్గ బరువులేని ఐదేళ్లలోపు పిల్లలు), ఎదుగుదలలేని పిల్లలు (వయస్సుకు తగ్గ ఎత్తులేని ఐదేళ్లలోపు పిల్లలు), పిల్లల మరణాలు (ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు) వంటి నాలుగు పారామీటర్స్‌ను ఉపయోగించి గ్లోబల్ హంగర్ ఇండెక్స్ అనే సంస్థ చేపట్టిన సర్వేలో తేలింది. దీని ప్రకారం భారత్‌లో ఎలాంటి పరిస్థితులున్నాయో అర్థం చేసుకోవచ్చు. తీవ్ర పోషకాహారలోపాన్ని ఎదుర్కొంటున్న ఐదేళ్లలోపు పిల్లలసంఖ్యలో మొత్తం 121 దేశాల్లో భారతదేశం టాప్ ర్యాంక్‌లోఉంది. వ్యవసాయ రంగంలో వినూత్న పరిశోధనల ఫలితంగా పంటల ఉత్పత్తి పెరుగుతున్నా నేడు చాలా దేశాల్లో ప్రజలు ఆకలి బాధతో అలమటిస్తున్న దీనదృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు కరోనా విపత్తు, మరోవైపు పర్యావరణ విధ్వంసం, వీటికితోడు అనేకదేశాల్లో అంతర్గత యుద్ధాలు వెరసి ఆహార కొరత కోట్లాది మంది జీవితాలను నరకంగా మారుస్తున్నది. ప్రపంచంలో ప్రతి తొమ్మిది మందిలో కనీసం ఒకరు తగిన ఆహారానికి నోచుకోవడం లేదని ఐక్యరాజ్యసమితి నివేదికలు నిగ్గుతేల్చాయి. తగిన పోషకాహారం అందక పేదదేశాలతో పాటు అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల్లోనూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పోషకాహార లోపం మహిళలు, పిల్లల పాలిట ప్రమాదకరంగా మారింది. నానాటికీ ప్రపంచ జనాభా పెరుగుతన్నందున ఆహార భద్రత అనేది అత్యంత ప్రాధాన్యత గల సమస్యగా పరిణమించింది. మలేరియా, క్షయ, హెచ్ఐవి వ్యాధులకంటే పోషకాహార లోపంతో నీరసించి మృత్యువు పాలవుతున్న వారిసంఖ్య అధికంగా ఉండటం ఆందోళనకరం. చాలా దేశాల్లో కొనుగోలు శక్తి లేని పేదవర్గాల వారు ఆహార ఉత్పత్తులను అందుకోలేకపోతున్నారు. అలాంటి దుర్భర పరిస్థితుల వల్లనే గత దశాబ్దకాలంలో ఆకలి సమస్య కారణంగా పేద దేశాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలుపోతూ శరణార్థులుగా మారుతున్నారు. ఈ శరణార్థులు ఆహారానికే కాదు, కనీస మానవహక్కులకు కూడా దూరమవుతున్నారు. వీరు ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. అధిక ధరలకు ఆహారపదార్థాలను కొనలేని ప్రజలు వ్యాధులకు లోనై అస్థిపంజరాలను తలపిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 11శాతం మంది పోషకాహార లోపంతో సతమతమవుతుండగా మరోవైపు 40 శాతం మంది మధ్య వయస్కులను అధిక బరువు వేధిస్తుండడం విచిత్రమైన పరిణామం. పేద దేశాల్లో ఆకలి తాండవిస్తుండగా, పెద్దల్లో ఊబకాయం పెరగడం సమాంతర పరిణామం. నేడు ప్రపంచ జనాభాలో 30 శాతం మందికి తగినంత ఆహారం దొరకడం లేదు. దీనికి కారణం మంచి పోషకాలున్న ఆహారాన్ని కొనుగోలు చేయడం సామాన్యులకు 'ఖరీదైన' వ్యవహారంగా మారింది. అల్పాదాయ వర్గాలు ప్రజల నాణ్యత లేని, పోషక విలువలు లేని ఆహారాన్ని కొనకతప్పడం లేదు. సామాన్యులు తక్కువ ధరకు లభించే ఆహారంతోనే సంతృప్తి పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రజలందరికీ ఆహార భద్రత అన్న నినాదం ఓప్రహసనంగా మారింది. అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల అది సాకారమయ్యే పరిస్థితి కానరావడం లేదు. అన్ని దేశాల్లోనూ పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వారిలో కొనుగోలు శక్తి పెంచేలా, నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మనదేశం రెండవ స్థానంలో ఉండడం ఒకవైపు, మరోవైపు పోషకాహార లోపంతో



అగ్రస్థానంలో ఉంటూనే ఆకలి కేకల్లో భారత్ తొలిస్థానంలో నిలవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. 2021అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో,3 శాతం జనాభాకు తగిన ఆహార దొరక్కపోవడం గమనించారు. కరోనా విజృంభణతో అదనంగా 11.8 కోట్ల ప్రజలు ఆకలి కోరలలో చిక్కుకున్నారు. 2021-22లో 816 మిలియన్ టన్నుల రికార్డుస్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. 2020-21లో 311మిలియన్‌టన్నులు, 2019-20లో 298 మిలియన్ టన్నులు, 2018-19 285 మిలియన్ టన్నులు. భారతదేశం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిస్థాయికి చేరినా పోషకాహార లోపం 2018లో 18.8 శాతం ఉండగా 2020లో 15.8 శాతం వరకు క్రమంగా పెరుగుతూనే ఉన్నది. నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహారలోపం, ఆకలి చావులు పెరుగుతూనే ఉన్నాయి. భారత్‌లో దాదాపు 14 శాతం (అనగా 190 మిలియన్లు) ప్రజలు పోషకాహార లోపంతో, 20శాతం ఐదేళ్లలోపు పిల్లలు తక్కువ బరువుతో, 35శాతం పిల్లలు స్టంటెడ్ గ్రోత్తో, 52 శాతం 15-40 ఏళ్లలోపు మహిళలు రక్తహీనతతో సతమతం అవుతున్నారు. ప్రపంచ దేశాల సగటు కంటే భారత్‌లో ఆకలి చావులు ఎక్కువ ఉన్నాయని నివేదికలు తెలిపాయి. దేశంలో ప్రతిరోజూ దాదాపు 19కోట్లమంది ఆకలి కడుపులతో నిద్రపోతున్నారని, ప్రతి దినం 1500 మంది ఐదేళ్లలోపు బాలలు పోషకాహార లోపం వల్ల చనిపోతున్నారని, ఆ విధంగా ఏటా మూడులక్షల మంది బాలలు ప్రాణాలు కోల్పోతున్నారని 2020 జాతీయ ఆరోగ్య నివేదిక నిగ్గు తేల్చింది. పోషకాహార లేమి ఉన్నమాట నిజమేనని కేంద్రం అంగీకరించినా ఆకలిచావుల సమాచారం తమవద్ద లేదంటున్నది. పేదల కోసం ఇప్పటికే చాలా చేశామంటున్నది. ఏ చావు మీద ఆకలిచావు అని రాసిఉండదు. పేదరికం, పోషకాహారలేమి, సరైన విద్య, చికిత్సచేయించుకోలేని స్థితి. అలాగే సామాజిక న్యూనతను అనుభవించే నేపథ్యం తప్పనిసరిగా అకాలఆకలి చావులకు దారితీస్తాయి. అన్నపూర్ణగా విరాజిల్లిన భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడకుండా, అన్నమోరామచంద్రా అనిఅందరూ పిలిచే స్థాయికి దిగజారింది అనిచెప్పడంలో అతిశయోక్తికాదు. రేషన్ కార్డులున్న వారిలో 90శాతంమంది ఆహార ధాన్యాలను ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పొందగలిగామని సర్వేలో చెప్పారు. కనుక ప్రజాపంపిణీ వ్యవస్థను విస్తృతం చేయడానికి సర్కారు కృషి చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రేషన్ కార్డులన్నింటికీ సబ్సిడీపై ఆహార ధాన్యాలను కేంద్రం సమకూర్చడం లేదు. జాతీయ ఆహార భద్రతా చట్టం కార్డులకు మాత్రమే ఇస్తామంటోంది. మిగతా కార్డులన్నింటి సబ్సిడీ మొత్తాన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలే భరించాల్సివస్తోంది. మొత్తంగా చూస్తే సుమారు 40కోట్లమంది ప్రజలు ప్రజాపంపిణీ వ్యవస్థకు వెలుపలనేఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థను అమలు చేయడం మానేసి 'ఒక దేశం ఒకే రేషన్' కార్డు వంటి మాటల మాటున ఉన్నదానికి మరిన్ని చిల్లులు పెట్టడం అమానుషం. దేశ ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ అవి ఆశించిన స్థాయిలో ఫలితాలనివ్వకపోవడం వల్లనే మనదేశానికి ఈదుర్గతి దాపురిస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి, పర్యవేక్షణ సక్రమంగా ఉండకపోవడం,గర్భస్థ మహిళలకు పుష్టికరమైన ఆహారం లేకపోవడం, పౌష్టికాహార లోపం అరికట్టేందుకు సమగ్రమైన ప్రణాళికలు లేకపోవడం,జనాభా పెరిగిపోతుండడంవంటి కారణాలే ఈ పరిస్థితికి కారణమని నిపుణుల అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు,పాలకులు,అధికార యంత్రాంగం మేధావులు అందరూ కలసికట్టుగా ఆలోచించి ప్రజలను ఈ కష్టాల నుంచి గట్టెక్కించాలి. ముఖ్యంగా పేదరికం నుంచి ఆకలి బాధల నుంచి విముక్తి చేసేందుకు కృషిచేయాలి. పేదప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి పరిష్కరించడం, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కృషిచేయడం, ఆహారపథకాలను విస్తరించడం, పేదల ఆర్థికాభ్యున్నతికి అన్ని విధాలా చేయూతనివ్వడం ప్రభుత్వాల కనీసధర్మం. ఆ ధర్మాన్ని చిత్తశుద్ధితో నెరవేర్చాలి. దారిద్ర్యం, ఆకలి, అనారోగ్యం, నిరుద్యోగం, వీటన్నింటిని అరికట్టిన నాడే ప్రజలకు మేలు జరుగుతుంది. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ●

# నిబంధనలు అతిక్రమించిన కళాశాలలపై చర్యలేవి?

**డా.యం.అఖిల మిత్ర**

ఓ సమాజం ఆర్థికంగా నిలదొక్కుకోగలగాలి, లేదా అభివృద్ధి చెందాలి అంటే విద్య అత్యవసరం. సిద్ధాంతాల ప్రకారం అభివృద్ధి చెందిన దేశాల కంటే పేద దేశాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతాయి. కారణం అభివృద్ధి చెందిన దేశాలు ప్రయోగాత్మకంగా ఉపయోగించే విధానాలు. కానీ కొందరు ఆర్థికవేత్తలు దీన్ని అంగీకరించరు. వారి దృష్టిలో అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. వాటికున్న వనరులలాంటివి. పేద దేశాలు పేద దేశాలుగానే ఉండిపోతాయి. వాటికున్న వనరులలాంటివి. సమాజానికి చెందిన బలహీనతల నుంచి సమాజాన్ని రక్షించాలంటే కేవలం విద్య మాత్రమే మార్గం. విద్యముఖ్య ఉద్దేశ్యం సమాజ నిర్మాణమే. దశాబ్దకాలంలో విద్యని విస్మరించిన ప్రభుత్వంఎక్కువగా ప్రైవేట్ పరం చేసింది. ప్రభుత్వకళాశాలల్లో విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలతో పోల్చుకుంటే వెయ్యోవంతు కూడా ఉండరు. అత్యధికంగా విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్నారు. మరి వీరికి చదువు చెబుతున్న అధ్యాపకుల పరిస్థితి మరీ దుర్భరంగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రైవేట్ అధ్యాపకుల బతుకు అగమ్యగోచరంగా తయారైంది. చాలా కళాశాలల్లో అధ్యాపకులకు పొమ్మనక పొగపడెతున్నారు. గత రెండు సంవత్సరాలుగా జీతాలు ఇవ్వని కళాశాలలు, పాఠాలు చెప్పించుకొని, చాకిరీ చేయించుకొని అర్థజీతంతో సరిపెట్టిన కళాశాలలు. కొన్ని కళాశాలల్లో పిహెచ్‌డి పూర్తి కాలేదని కొందరిని ఇంటికి పంపారు. మరికొన్నికళాశాలల్లో సీనియర్లకు జీతాలు ఎక్కువ ఇస్తున్నామని ఇంటికి పంపారు. మరికొన్ని కళాశాలలు ఆరునెలలు జీతాలు ఇవ్వక రాబోవు నెలల్లో జీతాలు ఇవ్వలేమని మీ దారి మీరు చూసుకోండి అని హెడ్స్‌ప్రిన్సిపాల్‌తో మీటింగులు పెట్టి చెబుతున్నారు. అసంఘటిత రంగంలో ఉండే కార్మికుల కన్నా హీనమైన బతుకు. రోడ్డెక్కుదాం అనుకుంటే రెక్కాడితే కానీ డొక్కాడని జీవితం. బోధన తప్ప వేరేపని తెలియని వైనం. ప్రభుత్వ అధ్యాపకుల అజమాయిషీ పెత్తనం భరించలేక ఉద్యోగం వదులుకోలేక సతమతవుతున్నారు. ఇప్పుడు



సాంకేతిక విద్యలో ఎక్కువగా మూక్స్ విధానం అవలంబించడం వలన ఉపాధ్యాయులను తొలగిస్తున్నారు. ఆన్‌లైన్ కోర్సుల ద్వారా విద్యాభ్యాసంలో కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, ట్యాబ్ ద్వారా దేశంలో విరివిగా ఉపయోగిస్తున్నారు. ఆన్‌లైన్ విద్య ఓ రకంగా దూరవిద్య. ఈ విధానంలో అభ్యసన, అవగాహనల కొరకు ఓ ప్రత్యేక అనుకూల స్థితి కలుగుతుంది. ఇది చాలా లాభదాయకంగానూ నిరూపించబడుతుంది. దీని నష్టాలు కూడా నేటి ప్రపంచం గమనిస్తూ ఉంది. విద్యార్థులలో పాఠశాలల పట్ల అనాసక్తి ఉపాధ్యాయుల పట్ల అనాదరణ, విద్యావిధానం పట్ల సరైన పట్టు లేకుండాపోతున్నది. భౌతికంగా అభ్యసన జరుగుతుంది కానీ మానసికంగా విద్యాభ్యాసం జరగడం లేదు. విషయ సంగ్రహణ జరుగుతున్నది కానీ విషయ పరిజ్ఞానం పెంపొందింపబడడం లేదు. విద్యలో ఇదే కీలకం. ఇదియే లోపిస్తున్నది. నిన్నమొన్నటివరకు విద్యార్థులకు పాఠాలునేర్పిన గురువులునేడు పొట్టకూటికోసం ప్రత్యామ్నాయ పనులకు వెళ్లే పరిస్థితి. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల ఆగడాలకు హద్దుపద్దు లేదు. బోధన నమ్ముకొని జీవనం సాగించిన వీరిని ఇప్పుడు తొలగించే పద్ధతి వెతుకుతున్నాయి. దీనికితోడు గత ఎనిమిది సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క అధ్యాపకపోస్టు భర్తీచేయలేదు. విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వకళాశాలలో అధ్యాపకులు లేక మూసివేతకు గురైనాయి. విశ్వవిద్యాలయాలలో కొలువులు భర్తీ చేద్దామన్న ఇంకితజ్ఞానం అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్రప్రభుత్వాలకు లేకుండా పోయింది. కొన్నివిశ్వవిద్యాలయాల్లో కీలకమైన పరీక్షల విభాగం కాలేజీ అభివృద్ధిమండలి అన్నీ ఔట్‌సోర్సింగ్ ద్వారా నడుస్తున్నాయి. పరీక్షల మూల్యాంకణం, పేపర్ సెట్టింగ్ అన్నీ ప్రైవేట్ వ్యక్తులచేతులలో ఉంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఎంసెట్, నీట్ పరీక్షలు పేపర్ లీక్ చేసిన వారిపై ఏ చర్యలు తీసుకున్నారో తెలియదు. గతంలో కరోనా ప్రభావంతో వచ్చిన లాక్‌డౌన్‌లో సగంజీతం ఇచ్చి ఇప్పుడు ఇస్తాం అప్పుడిస్తాం అని అంటున్నారు. సంవత్సరం నుంచి యాజమాన్యం జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాలలపై విశ్వవిద్యాలయ అధికారులు చర్యలకు ఉపక్రమించాలి. విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలుచేస్తూ జీతాలు చెల్లించకుండా లెక్చరర్ల జీవితాలతో ఆడుకుంటున్న కళాశాలల యాజమాన్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. తక్షణమే యాజమాన్యాలు బకాయి జీతాలు చెల్లించి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. విశ్వవిద్యాలయ అధికారులు ఉన్నత విద్యాధికారులు చర్యలు చేపట్టకపోతే వీరిపైన క్రిమినల్ కేసులు పెట్టాలి. ●

# పోలవరం నిర్వాసితుల గోడును పట్టించుకోండి

**సి.హెచ్.ప్రతాప్**

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల భవితవ్యంపై ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు ఆరంభదశలోనే ముంపు సమస్య రాబోతుందని కాబట్టి నిర్వాసితుల పునరావాసం పట్ల జాగరూకతతో వ్యవహరించాలని పర్యావరణవేత్తలు హెచ్చరించారు. అయితే ప్రభుత్వాలు వీటిని పెడచెవిన పెట్టి తమదైన పంథాలో వ్యవహరించాయి. తాజాగా రెండు తెలుగురాష్ట్రాల ప్రభుత్వాల వైఖరి భూములు, ఊళ్లు, ఇళ్లు కోల్పోయి నిర్వాసితులైన లక్షలాది మంది గిరిజన నిర్వాసితులను భయాందోళనకు గురిచేస్తోంది. పర్యావరణ వేత్తలు చెప్పినట్లుగానే ప్రాజెక్టులో ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల నిర్మాణం జరుగుతున్నప్పుడు గోదావరికి కొద్దిపాటి వరద వచ్చినా ముంపు గ్రామాలు మునిగిపోయి లక్షలాది మంది ప్రాణాలు అరచేతిలో పట్టుకొని పరుగులు తీస్తున్నారు. ఇటీవలి వరదలకు కొండలపై, ఎగువ ప్రాంతాలలో పునరావాస క్యాంపుల్లో తలదాచుకుంటున్న నిర్వాసితులకు ఎప్పుడు తిరిగి తమ గ్రామాలకు వెళ్తామో తెలియని పరిస్థితి నెలకొంది. ముంపు గ్రామాలన్నీ బురదతో నిండి ఆవాసయోగ్యం కాకుండా ఉన్నాయి. చాలీచాలని వసతులతో నివసిస్తున్న వీరి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి చందనా ఉంది. ప్రాజెక్టు నిర్మాణానికి తమ ఊరిని, ఇంటిని భూములను ధారబోసినవారు ఇప్పుడు బతుకుజీవుడా అంటూ నానాపాట్లు పడుతున్నారు. తొలిదశ పునరావాసం కూడా మూడేళ్లుగా నత్తనడక సాగుతోంది. నిర్వాసితులకు ఇప్పటికీ పునరావాసం కల్పించలేకపోయారు. మూడేళ్లుగా వాళ్లు గోదావరి వరదల్లో చిక్కుకుని తాత్కాలికంగా ఎక్కడోఅక్కడ పునరావాసం ఏర్పాటు చేసుకుంటూ పడుతున్న అవస్థలు ఇన్నీ,అన్నీకావు. అనేక గిరిజన గ్రామాల ప్రజలు వారి ఊరి సమీపంలో ఉన్న కొండలెక్కి బతుకు జీవుడా అని వరద రోజుల్లో ఊపిరి తీసుకోవాల్సివస్తోంది. పూర్తి పునరావాసం ఏర్పాటు చేయకపోవడంతో ఆ కుటుంబాల వారు తమ ఊళ్లు ఖాళీ చేయలేకపోతున్నారు. డిపిఆర్ ప్రకారం 47.72 మీటర్ల ఎత్తులో డ్యాం నిర్మిస్తే లక్షాపదివేల మంది నిర్వాసితులవుతారు. అదే ప్రాజెక్టు ఎత్తును 41.145 మీటర్లకు తగ్గిస్తే 20వేల మంది మాత్రమే నిర్వాసితులవుతారని చెబుతోంది. అయితే ఇటీవలి వరదలకు లక్షమందిదాకా నిర్వాసితులవగా, ప్రాజెక్టుఎత్తు 38 మీటర్లు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తిరిగి నిపుణుల కమిటీ చేత పునరావాస అధ్యయనం చేయించి, డిజైన్ ప్రకారం డ్యాం ఎత్తు నిర్మిస్తే ఎంతమంది నిర్వాసితులవుతారో లెక్కలు కట్టించి



తదనుగుణంగా ఆర్‌ఆర్ ప్యాకేజి వారికి వర్తింపచేయాలి. ఇటీవల పోవలరం నిర్వాసితులు ముఖ్యమంత్రిని కలిసి పోలవరం నిర్వాసితులకు ఇప్పటివరకు పునరావాసం ప్యాకేజి అందలేదని మొరపెట్టుకున్నారు. వారు ఇచ్చిన వివరాల ప్రకారం పోలవరం ప్రాజెక్టు 45.72 కాంటూరు పరిధిలో ప్రభావితమయ్యే ఎనిమిది మండలాల్లో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి, భూమికి భూమి పథకం అమలు, పునరావాసానికి సంబంధించి రూ.33వేల కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది. ఇప్పటివరకూ రూ.ఏడున్నర కోట్లు మాత్రమే చెల్లింపులు జరిగాయి. ఈ పరిధిలో 1,06,006 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉండగా 8,927కుటుంబాలకు మాత్రమే కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 41.15 కాంటూరు పరిధి వరకూ తన బాధ్యత అని చెబుతున్నారు. అయితే ఈ పరిధిలోనూ పూర్తిస్థాయిలో నిర్వాసితులకు పునరావాసం కల్పన, పరిహారం చెల్లింపులు జరగలేదు. 115 గ్రామాల్లో ఇప్పటివరకూ 27 గ్రామాలను మాత్రమే తరలించారు. మొత్తం పునరావాస కాలనీలు 75 నిర్మించాల్సి ఉండగా, ఇప్పటివరకు 26 మాత్రమే పూర్తయ్యాయి. ఈ ఐదు మండలాల్లో 21వేల కుటుంబాలకు గాని తొమ్మిదివేల కుటుంబాలను మాత్రమే తరలించారు. ఈ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్చలు జరిపి నిర్వాసితుల సమస్యలకు పరిష్కారం కనుక్కోవాల్సిన అవసరంఎంతైనా ఉంది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పోలవరానికి జాతీయ హోదా ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ చట్టం అమలులోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలైనా కేంద్ర ప్రభుత్వం కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించలేదు. జాతీయ హోదా ఇచ్చి మొత్తం ఖర్చు అంతా కేంద్రం భరిస్తే రాష్ట్రంపై ఎలాంటి ఆర్థికభారం పడకపోగా, లక్షలాది ఎకరాలు అదనంగా సాగులోకి వస్తాయని కోట్లాది మంది ఆంధ్రులు ఎన్నో ఆశలుపెట్టుకున్నారు. కానీ ఆ దిశగా కేంద్రం సత్వర అడుగులు వేయలేనందున విభేదాలు పక్కన పెట్టి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమైక్యంగా నిలిచి కేంద్రంతో పోరాడైనా ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా రాబట్టడం ఎంతో అవసరం. ఆంధ్రులకు జీవనాడి అయిన పోలవరానికి ఊపిరి పోసింది లక్షలాది గిరిజన నిర్వాసితులే అనడంలో సందేహం లేదు. తరతరాల సంప్రదాయాలు, జీవన విధానం, జీవ సమైక్యతను గంగలోకి పోసి వారు ఈ ప్రాజెక్టు కారణంగా వేరే ప్రాంతాలకు వెళ్లవల్సివస్తోంది. ఈ గిరిజన జాతిని, వారి సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. అప్పట్లో కొట్టుమిట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలను పెద్ద మనసుతో పెద్దన్నగా అండగా నిలిచి అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ●

# మోర్బీ బ్రిడ్జి దుర్ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్

**న్యూఢిల్లీ, నవంబరు 1:** గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చునదిపై తీగల వంతెన కూలిన దుర్ఘటనపై దర్యాప్తు జరిపించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ఘటనపై రిటైర్డ్ జడ్జీ నేతృత్వంలో జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి, దర్యాప్తు చేపట్టేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సర్వోన్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. దీనిపై నవంబరు 14న విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.



**గుజరాత్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి: కేజ్రీవాల్**

వంతెన కూలడం వెనక మానవ తప్పిదాలతో పాటు నిర్వహణ లోపాలు కూడా బయటపడుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు గుజరాత్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. ఈ ఘటనపై జ్యుడిషియల్ దర్యాప్తు చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్‌చేస్తున్నారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా ఘటనపై తీవ్రంగా స్పందించారు. ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ప్రభుత్వం దిగిపోయి ఎన్నికలకు వెళ్లాలన్నారు. గత ఆదివారం సాయంత్రం మోర్బీ నగరంలోని తీగల వంతెన కూడి 134 మంది దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఇంకా పలువురు నదిలో గల్లంతయ్యారు. వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## బ్రిటిషర్ల చేతిలో ఊచకోతకు గురైన రాజస్థాన్ గిరిజనులకు ప్రధాని నివాళులు



ఒకే వేదికను పంచుకున్న మోడీ, గెహ్లాట్

**జైపూర్, నవంబరు 1:** ప్రధాని మోడీ, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ (కాంగ్రెస్), మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్ ఒకే వేదికను పంచుకున్న ఘటన జరిగింది. 1913లో బ్రిటిషర్ల చేతిలో ఊచకోతకు గురైన రాజస్థాన్ గిరిజనులకు మంగళవారం ప్రధాని నరేంద్రమోడీ నివాళులర్పించారు. ఆ సందర్భంగా బాంస్‌వారా జిల్లాలోని మాన్‌గడ్ హిల్‌లో 'మాన్‌గడ్‌ధామ్ కీ గౌరవ్ కథ్తా' పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై వీరు ఒకే వేదికను పంచుకున్నారు. ఈ సభకు హాజరైన భిల్ ఆదివాసీలు, ఇతర ప్రజలనుద్దేశించి నేతలు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, సిఎం గెహ్లాట్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. ప్రధాని మోడీ మాట్లాడుతూ తాను గుజరాత్ సిఎంగా ఉన్న సమయంలో గెహ్లాట్ రాజస్థాన్ సిఎంగా పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్య మంత్రులుగా గెహ్లాట్‌జీ తానూ కలిసి పని చేశామని, గెహ్లాట్‌కు ఎంతో పాలనా అనుభవం ఉన్నదని ప్రధాని అన్నారు. వేదికపై కూర్చున్న అందరికన్నా ఆయనే సీనియర్ అని ప్రధాని అన్నారు. అంతకుముందు గెహ్లాట్ మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ నడయాడిన దేశానికి ప్రధాని కావడం వల్ల మోడీజీ ఏ దేశం వెళ్లినా అమితమైన గౌరవం పొందుతున్నారని అన్నారు. మాన్‌గడ్‌ధామ్ గుజరాత్, రాజస్థాన్ సరిహద్దుల్లో ఉంది. బ్రిటీష్ హయాంలో ఊచకోతకు గురైన 1500మంది గిరిజనులకు గుర్తుగా దానిని నిర్మించారు. ఇప్పుడు దానిని జాతీయ స్మారకంగా ప్రకటించారు.

స్వాతంత్ర్య పోరాట చరిత్ర రచనలో ఈ గిరిజనుల త్యాగానికి తగిన ప్రాధాన్యత దక్కలేదని ప్రధాని అన్నారు.

దశాబ్దాలుగా జరిగిన తప్పును తామిప్పుడు సరిచేస్తున్నామన్నారు. భారత దేశ గత, ప్రస్తుత, భావి చరిత్రలో గిరిజనుల గురించి చెప్పకపోతే అది అసంపూర్ణమని ప్రధాని అన్నారు.

## డిప్లొమాలో ర్యాంక్ సాధించిన 71 యేళ్ల చదువరి

**బెంగళూరు, నవంబరు 1:** చదువుకోవాలనే కోరిక ఉంటే వయసు ఆటంకం కానేకాదని ఒక వృద్ధుడు నిరూపించాడు. 68ఏళ్ల వయసులోఒ డిప్లొమాలోచేరి రాష్ట్రస్థాయిలో టాపర్‌గా నిలిచి గోల్డ్‌మెడల్‌సాధించి ఔరా అనిపించాడు. కర్నాటక రాష్ట్రం ఉత్తర కన్నడ జిల్లా శిరసిపట్టణం ఆదర్శ నగరకు చెందిన నారాయణ భట్ 71కు చదవరడం అంటే ఎంతో ఇష్టం బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్‌లో మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేస్తూ 2008లో రిటైర్ అయ్యారు. ఆ తర్వాత గుజరాత్‌తోపాటు ఇతర రాష్ట్రాల్లోని పలు పరిశ్రమల్లో పనిచేసి చివరకు శిరసిలో సివిల్ కాంట్రాక్టర్‌గా నిర్మాణ పనులు చేస్తున్నారు. అయితే సివిల్ వర్క్సలో తనకు అవగాహన లేకపోవడంతో డిప్లొమా చేయాలని నిర్ణయించుకున్నారు. దీనితో ఆర్ఎన్‌శెట్టి పాలిటెక్నిక్ కాలేజిలో చేరారు. డిప్లొమాకోర్సులో 90శాతం మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించాడు. డిగ్రీ పట్టాను ముఖ్య మంత్రి చేతులమీదుగా బుధవారం అందుకున్నారు. 1953లో జన్మించిన నారాయణ్‌భట్ కార్వార ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజినుంచి 1973లో మెకానికల్ డిప్లొమా పూర్తిచేసారు. అప్పుడు రాష్ట్రంలో రెండో ర్యాంకుసాధించారు. ఇపుడు మొదటి ర్యాంకుసాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

కాలేజిలో చేరాక మొదటి సెమిష్టర్‌పరీక్షల్లోనే 90.30శాం మార్కులు సాధించాడు.

## ఆప్ మంత్రికి రూ.10 కోట్లు లంచం ఇచ్చా: ఆర్థిక నేరగాడు సుఖేష్


**న్యూఢిల్లీ, నవంబరు 1:** ప్రముఖుల నుంచి డబ్బు వసూళ్లు చేసి అరెస్టయిన ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మంత్రి సత్యేంద్ర జైన్‌పై సంచలన ఆరోపణలు చేశాడు. తీహార్‌జైలులో తనకు రక్షణ, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు సత్యేంద్ర జైన్ తన నుంచి బలవంతంగా రూ.10 కోట్లు వసూలు చేశారన్నాడు. అలాగే దక్షిణాదిలో ఆప్ పార్టీ ముఖ్యమైన పదవి, రాజ్యసభ సీటు ఇస్తానని ఆశచూపెట్టి మరో 50 కోట్లు వసూలు చేశారని చెప్పారు. ఢిల్లీ జైళ్ల శాఖ డిజి సందీప్ గోయెల్‌కు కూడా రూ.12 కోట్లు లంచం ఇచ్చినట్లు వెల్లడించాడు. ఈ మేరకు తగిన ఆధారాలు సూచిస్తూ ఢిల్లీలోని మండోలి జైలు నుంచి తన లాయర్ ద్వారా సుకేశ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు లేఖ రాయడం సంచలనం సృష్టించింది. సత్యేంద్ర జైన్, సందీప్ గోయెల్‌కు చేసిన చెల్లింపులను తాను గత నెలలో సిబిఐ దర్యాప్తు బృందానికి వెల్లడించానని, సిబిఐ విచారణ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశానని చంద్రశేఖర్ పేర్కొన్నాడు. దాంతో సత్యేంద్ర జైన్ తనను బెదిరిస్తున్నారని, ఫిర్యాదును ఉపసంహరించుకోవాలంటూ వేధింపులకు గురిచేశారని, దాడి చేశారని సుకేశ్ ఆరోపించాడు. 'ముడుపుల కేసులో 2017లో నన్ను అరెస్టు చేసిన తర్వాత తీహార్ జైలులో ఉంచారు. అప్పుడ జైళ్ల శాఖ మంత్రిగా ఉన్న సత్యేంద్ర జైన్ అనేక సార్లు నన్ను సందర్శించారు. 2019లో కూడా జైలుకు వచ్చి కలిశారు. జైలులో రక్షణ, కనీస సౌకర్యాలు కల్పించాలంటే ప్రతి నెల రూ.2 కోట్లు ఇవ్వాలని ఆయన సెక్రటరీ నన్ను అడిగారు' అని ఫిర్యాదులో పేర్కొన్నాడు.



రాజ్యసభ్యకు నామినేట్ చేస్తామని హామీ ప్రముఖుల నుంచి డబ్బు వసూలు చేశారన్న ఆరోపణలపై అరెస్టయిన చంద్రశేఖర్‌ను తొలుత తీహార్ జైలులో ఉంచారు. కానీ అతను పలుమార్లు చేసిన విజ్ఞప్తి మేరకు ఢిల్లీలోని మండోలి జైలుకు మార్చారు. తనను హత్య చేస్తామటూ తీహార్ జైలు నుంచి బెదిరింపులు వచ్చినట్లు అతను పేర్కొన్నాడు. '2015 నుంచి సత్యేంద్ర జైన్ నాకు తెలుసు. సౌత్ జోన్‌లో పార్టీలో నాకు ముఖ్యమైన పదవిని ఇస్తానని, తర్వాత నన్ను రాజ్యసభకు నామినేట్ చేయడానికి కూడా హామీ ఇవ్వడంతో పార్టీకి విరాళంగా నేను రూ.50 కోట్లకుపైగా ఇచ్చాను' అని ఢిల్లీ ఎల్జీకి రాసిన లేఖలో సుకేశ్ తెలిపారు.

## భూమివైపుగా దూసుకొస్తున్న ఉపద్రవం!
## ధరణికి సమీపంగా మూడు గ్రహశకలాలను గుర్తించిన నాసా

**న్యూయార్క్, నవంబరు 1:** ఒక నెల రోజుల క్రితం నాసా అంతరిక్ష లోతుల్లో ఓ ఆస్టరాయిడ్‌ను స్పేస్ క్రాఫ్ట్‌తో ఢీ కొట్టించడం ద్వారా విజయవంతంగా దారి మళ్లించింది. ఈ లోను మకో పిడుగులాంటి వార్తను వెల్లడించింది నాసా. భూమికి అత్యంత సమీపంగా వచ్చే అవకాశం ఉన్న మరో మూడు గ్రహశకలాలను గుర్తించిందట. అంతేకాదు సౌరవ్యవస్థ లోపలే అవి దాక్కుని ఉన్నాయని, వాటి గమనాన్ని అంచనావేయడం చాలా కష్టతరంగా మారిందని నాసా ప్రకటించింది. ఈ మేరకు చిలీలోని సెర్రో టోలోలో ఇంటర్ అమెరికన్ అబ్జర్వేటరీ వద్ద టెలిస్కోప్‌కు అమర్చిన డార్క్ ఎనర్జీ కెమెరా ద్వారా ఈ మూడు గ్రహశకలాలను గుర్తించగలిగింది నాసా బృందం. మూడు గ్రహశకలాల్లో రెండు కిలోమీటర్ వెడల్పుతో ఉన్నాయి. మూడవది మాత్రం ఒకటిన్నర కిలోమీటర్ వెడల్పుతో ఉండి భూమిని ఢీకొట్టే అవకాశముందని నాసా స్పష్టం చేసింది. అయితే సౌర వ్యవస్థ లోపలి భాగంలో అదీ భూమి, శుక్ర గ్రహం అర్బిట్‌ల మధ్య ఈ మూడు గ్రహ శకలాలు గుర్తించామని, సూర్యకాంతి కారణంగా వీటి గమనాన్ని గుర్తించడం కష్టతరంగా మారిందని నాసా బృందం తెలిపింది. వీటిని 2022 ఎపి7, 2021 ఎల్‌జె4, 2021 పిహెచ్27గా వ్యవహరిస్తున్నారు. ఇందులో 2022 ఎపి7 ఒకటిన్నర కిలోమీటర్ వెడల్పుతో కిల్లర్ ప్లానెట్‌గా గుర్తింపు దక్కించుకుంది. సాధారణంగా కిలోమీటర్ కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న ఆస్టరాయిడ్స్‌ను కిల్లర్ ప్లానెట్‌గానే వ్యవహరిస్తుంటారు.



ఎందుకంటే ఇవి చేసే డ్యామేజ్ ఎక్కువ. అందుకే ఆ పేరు వచ్చింది. అయితే గత ఎనిమిదేళ్లలో ఇంత ప్రమాదకరమైన గ్రహశకలాన్ని గుర్తించడం మళ్లీ ఇదే. ఇది ఏదో ఒకరోజు ఖచ్చితంగా భూకక్ష్యలోకి అడుగుపెడుతుందని భూమిని ఢీకొట్టి తీరుతుందని అంచనా వేస్తున్నారు నాసా సైంటిస్టులు. మిగతా 2021 ఎల్‌జె4, 2021 పిహెచ్ 27 మాత్రం భూమార్గానికి దూరంగానే వెళ్లనున్నాయి. అయితే ప్రమాదకరమైన ఆ గ్రహశకలాన్ని దారి మళ్లించడం, నాశనం చేయడం గురించి ఇప్పుడే ఎలాంటి ప్రకటన చేయడం కుదరదని నాసా స్పష్టం చేసింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1043, మృతులు 50
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,54,638

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరా బాద్, అక్టోబర్31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 1043కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46, 54,638కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,07,943మంది కోలుకోగా 17,618మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,29,077కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,31,913కి చేరగా,79,82,039 మంది వరకు కోలుకున్నారు.1,48,386మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,21,975కి చేరింది.అందులో 67,47,373మంది కోలుకున్నారు. 71, 386 మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68, 994కి చే రింది. అందులో 40,26,580మంది కోలుకు న్నారు. 40,299మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితులు 35,92, 043కి చేరారు.

# ఇపిఎఫ్ఓ ఖాతాదార్లకు నెలాఖరులోగా వడ్డీజమ

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఇపిఎఫ్ఓ ఖాతా ఉన్నవారికి ఈ వారంలోనే వడ్డీని ఖాతాదారుల ఖాతాలో ఇపిఎఫ్ఓ జమచేస్తుందని పెన్షన్‌దారులు సంతోషిస్తున్నారు. తమ పిఎఫ్ సొమ్ముకు రావాల్సిన వడ్డీ ఎప్పుడు జమ అవుతుందోనని ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. దీపావళి లోపే వడ్డీవస్తుందనుకున్నారు. కానీ ఈ నెలాఖరునాటికి చందాదారుల అందరిఖాతాల్లో జమకావచ్చని తెలుస్తోంది. ఇప్పటివరకూ ఇపిఎఫ్ వడ్డీరానట్లయితే దీపావళి తర్వాత ఒకసారి పరిశీలనచేసుకోవాలని ఉద్యోగసంఘాలు పింఛన్‌దార్లకు సమాచారం చేరవేస్తోన్నాయి. మొత్తం 6.5 కోట్ల ఇపిఎఫ్ చందాదారులు ఉడగా 15.7 లక్షలకోట్ల ఆస్తులను ఇపిఎఫ్ఓ నిర్వహిస్తోంది. ఈ ఏడాది జూన్‌లో 2021:22 ఆర్థికసంవత్సరానికి ఇపిఎఫ్ ఖాతాదారులకు 8.1శాతం వడ్డీని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన సంగతి తెలిసిందే. ఇపిఎఫ్ ఖాతాదారులు తాము జమచేసిన మొత్తంపై ప్రతి ఏటా లభించే వడ్డీ విధిగా ఇపిఎఫ్ఓ జమచేస్తుంది. నాలుగుదశాబ్దాల్లో ఇదే తక్కువ వడ్డీ. 1977:78 సంవత్సరంలో ఇపిఎఫ్ వడ్డీ ఎనిమిదిశాతం ఉండేది. రెండేళ్లక్రితం ఇపిఎఫ్ వడ్డీరేటు ఎక్కువ ఉండేది. 202:21 ఆర్థికసంవత్సరానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్‌ట్రస్టీస్ 8.5శాతం వడ్డీ ఇచ్చింది. కానీ 2021:22 ఆర్థికసంవత్సరానికి 8.1శాతం వడ్డీమాత్రమే ప్రకటించింది. వడ్డీజమచేసినా పట్టికలో కనిపించడంలేదని సోషల్‌మీడియాలో పెద్దస్థాయి రచ్చజరిగింది. దీనిపైనా క్లారిటీ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ. ఇపిఎఫ్ఓ ఖాతాదారుల అకౌంట్లలో వడ్డీ జమ అవుతోందని పట్టికలో కనిపించకపోతే అందుకు సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడేషన్ కారణమని క్లారిటీ ఇచ్చింది. ఇపిఎఫ్ఓ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌చేస్తున్నందున ఖాతాదారుల అకౌంట్లలో వడ్డీకనిపించదని తెలిపింది.

వడ్డీజమ ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తవుతుంది. ఈ పిఎఫ్ నిల్వలను తెలుసుకోడానికి ఇపిఎఫ్‌ఇండియా ప్రభుత్వ వెబ్‌సైట్ ప్రారంభించాలని, ఇపాస్‌బుక్ పై క్లిక్‌చేసి కొత్త వెబ్‌సైట్ ప్రారంభం అవుతుందని, యుఎఎన్ నంబరు, క్యాప్చాకోడ్ పాస్‌వర్డ్ ఎంటర్‌చేయాలని, లాగిన్‌చేసినతర్వాత పాస్‌బుక్‌కనిపిస్తుందని, పాస్‌బుక్ డౌన్‌లోడ్‌చేస్తే అందులో వడ్డీ జమ అయిందోలేదో కనిపిస్తుందని వివరణిచ్చారు. ఉమంగ్ యాప్‌లో ఇపిఎఫ్ ఖాతా తనిఖీచేయడానిక ఇముందు మీ స్మార్ట్‌ఫోన్‌లో ఉమంగ్‌యాప్ డౌన్‌లోడ్‌చేసుకుని ఆధార్‌నెంబరు ఇతర వివరాలతో లాగిన్ కావచ్చని ఇపిఎఫ్ఓ కూడా వివరించింది.

# 63.58కోట్లకు పెరిగిన కరోనా కేసులు 65.95 లక్షలకు చేరిన వైరస్ మరణాలు

**జెనీవా, నవంబరు 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 63.58 కోట్ల మందికి కరోనా సోకి వారిలో 65.95 లక్షల మందిచనిపోయారు. మరో 36,135 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.52 కోట్లకు పైగా నమోదుకాగా వారిలో 1.40 కోట్ల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.42 లక్షల మంది చనిపోయారు. మరో 7706 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.73 కోట్లకు పైగా నమోదుకాగా మరో 50.87 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.78 కోట్లమందికి కరోనా సోకి వారిలో 15.52 లక్షలమంది చనిపోయారు. మరో 7735 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.33 కోట్లకుపైగా నమోదు కాగా మరో 29.44 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.87 లక్షల మంది చనిపోయారు. మరో 9581 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 18.73 కోట్లకుపైగా నమోదు కాగా మరో 50.26 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,129 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,19,867 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లుఆదేశాలు ప్రకటించాయి. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,852 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,10,433 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే 21,586 మంది చనిపోయారు. రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,53,935 మందిపరిస్థితి విషమంగా ఉంది.



## పుణెలో భారీ అగ్నిప్రమాదం

**పుణె, నవంబరు 1:** మహారాష్ట్రలోని పుణె నగరంలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. లుల్లా నగర్ చౌక్ ప్రాంతంలోని మార్వెల్ విస్టా భవనం టాప్ ఫ్లోర్‌లోని వెజిటా రెస్టారెంట్‌లో ఉదయం 8.45 నిమిషాలకు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేందుకు ప్రయత్నాలు చేశాయి. మూడు ఫైరింజన్లు, వాటర్ ట్యాంకర్లను రంగంలోకి దింపినట్లు పుణె అగ్నిమాపక దళ అధికారులు తెలిపారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన విడియో నెట్టింట్లో వైరల్‌గా మారాయి. ఇందులో మంటల ధాటికి కాలిపోతున్న రెస్టారెంట్ రూఫ్, కిటికీలు కూలి కిందపడిపోవడం కనిపిస్తోంది. అయితే ఈ ప్రమాద సమయంలో రెస్టారెంట్ మూసివేసి ఉండడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించిచలేదు. కానీ భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## మఠాధిపతి ఆత్మహత్య కేసులో ఇంజినీరింగ్ యువతి అరెస్టు

**రామనగర, నవంబరు 1:** కర్ణాటకలోని లింగాయత్ మఠాధిపతి బసవలింగస్వామి ఆత్మహత్యకేసులో ఇప్పటికే మహిళతోపాటు ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేసారు. హనీట్రాప్ బ్లాక్‌మెయిల్ వ్యవహారంలో కొత్తగా బెంగళూరుకు చెందిన ఇంజనీరింగ్‌యువతి, కన్నూరు మఠాధిపతిలను అరెస్టుచేసారు. రామనగరజిల్లా కచుగల్ బందే మఠాధిపతి సంత్ బసవలింగస్వామి గత సోమవారం తన ప్రార్థన మందిరంలో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకన్న సంగతి తెలిసిందే. గుర్తుతెలియని మహిళ తనను హనీట్రాప్‌చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి వేధించినట్లు స్వామీజీ స్యూసైడ్‌నోట్‌లో వెల్లడించారు. బెంగళూరుకు చెందిన 21 ఏళ్ల ఇంజనీరింగ్‌యువతి, కన్నూరు మఠం పీఠాధిపతి మృత్యుంజయస్వామిని అరెస్టుచేసారు. బసవలింగస్వామితో ఇంజనీరింగ్ విద్యార్థిని స్నేహంచేసి ఏప్రిల్‌లో సన్నిహితంగా విడియోకాల్స్‌చేసిందన ఇపోలీసులు తెలిపారు. ఆ కాల్‌రికార్డులను బసవలింగస్వామిని బ్లాక్‌మెయిల్‌చేయడానికి మహిళ కన్నూరుమఠాధిపతి మృత్యుంజయస్వామి ఉపయోగించుకున్నారని తెలిపారు. బసవలింగస్వామితో చిరకాలంగా వైరంతో ఉన్న మృత్యుంజయస్వామి బ్లాక్‌మెయిల్‌చేయడానికి కుట్రపన్నారని పేర్కొన్నారు. 1997నుంచి బసవలింగస్వామి అధిపతిగా ఉన్న కంచుగల్ బందెమఠాన్ని తన చేతుల్లోకి తీసుకోవాలనే దురుద్దేశ్యంతో హనీట్రాప్‌చేసారని చెప్పారు. బ్లాక్‌మెయిల్ వెనక ఉన్న ప్రధానకారణం ప్రతీకారమని, ఇరువురు స్వామీజీలమధ్య వివాదం కొనసాగుతోందని పోలీసులు గుర్తించారు. హనీట్రాప్‌కు ఫిబ్రవరిలో ప్లాన్‌వేసి ఏప్రిల్‌లో విడియోతీసారని పోలీస్ అధికారి సంతోష్‌బాబు తెలిపారు. నాలుగు అసభ్యకర విడియోలు విడుదలచేస్తామంటూ ఒక మహిళ మరికొందరుకలిసి తనను బెదిరించినట్లు బసవలింగస్వామి తన స్యూసైడ్‌నోట్‌లో పేర్కొన్నారు. తనస్థానంనుంచి తొలగించాలని భావించిన కొందరు వ్యక్తులు ఇలా కుట్రపన్నినట్లు ఆయన అందులో ఆరోపించారు. ఈకేసులో స్వామీజీ ఫోన్‌కాల్స్‌నుపరిశీలించిన పోలీసులు 25 మందిని విచారించారు. చివరకు మృత్యుంజయస్వామి మహిళపాత్రను గుర్తించారు. మృత్యుంజయస్వామి ప్లాన్‌ప్రకారమే తాను హనీట్రాప్ ఉచ్చులోకి లాగినట్లు యువతి పోలీసులకు తెలిపింది. కంచుగల్ బందే పీఠాధిపతి పదవికోసమే ఇలాచేసినట్లుపోలీసులు వెల్లడించారు.



# అత్యవసర మందుల కొరతతో అల్లాడుతున్న శ్రీలంక

**కొలంబో, నవంబరు 1:** శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం అన్ని విభాగాలను దెబ్బతీసింది. హెల్త్‌కేర్‌వ్యవస్థలో మందుల కొరత బాధిస్తోంది. అధికారులు, వైద్య ప్రాక్టీషనర్లకు మందుల కొరతతో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. అంతర్జాతీయ అర్థికసంస్థలు, ద్వైపాక్షిక భాగస్వాములు ప్రత్యేకించి భారత్‌లాంటి దేశాలు అత్యవసర క్రెడిట్‌ను మంజూరుచేస్తున్నా ఆరోగ్యరంగానికి మాత్రం ఇప్పటికీ కొరతగానే ఉంది. ఇప్పటికిప్పుడుచూస్తే 150కిపైగా అత్యవసర మందులు కొరతగా ఉన్నాయి. గరిష్టస్థాయిలో సరఫరాను కొనసాగించేందుకు ప్రయత్నాలుచేస్తున్నట్లు ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్‌జనరల్ డా.డిఆర్‌కె హేరత్ తెలిపారు. ఇంధనం, ఆహార ఉత్పత్తులకొరతకంటే కూడా మందుల కొరత ఎక్కువగా ఉంది. డాలర్ల నిల్వలు లేకపోవడం, సరఫరాలు మిందగించడం వంటి వాటితో ప్రభుత్వం ఇంధన సరఫరాను కూడా క్రమబద్దీకరించింది. అన్నిరంగాల్లో కొరత ఎదురవుతున్న శ్రీలంకలో ఇప్పటికీ ఆర్థికసంక్షోభం వీడలేదు. చద్రవ్యోల్బణం అక్టోబరునెలలో 66శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం 85.6శాతంగా ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ బాహ్య నిధుల సౌకర్యం ప్రకారంచూస్తే శ్రీలంక ఈ ఏడాదిచివరినాటికి అందుతుందని భావిస్తోంది. శ్రీలంక తమ రుణాలను క్రమబద్దీకరించుకునేందుకు కృషిచేస్తోంది. ఈలోపు మందుల కొరతను ఎదుర్కొనేందుకు ఆసుపత్రులు ఇటీవల ఏర్పాటుచేసిన కేంద్రీకృత మందుల సరఫరాపైనే ఆధారపడి ఉన్నారు. కేన్సర్‌మందుల కొరత ఎక్కువ ఉందని డాక్టర్లు చెపుతున్నారు. అలాగే వివిధ వైద్య ఉపకరణాలుకూడా కొరతతోనే ఉన్నాయి. ల్యాబ్ పరీక్షలకు ఉపకరించే ఇన్వెస్టిగేషన్లనను ఎక్కువ కొనుగోలుకు కృషిచేస్తున్నట్లు డా.పెరీరా చెప్పారు. మందులకొరతను తీర్చేందుకుగాను వైద్యరంగ నిపుణులు దాతలనుంచి విరాళాలు సేకరిస్తున్నారు. 80శాతం వైద్య ఉత్పత్తులన్నీ కూడా దిగుమతిచేసుకున్నవే. 2021లో ఈ దేశంలో సుమారు 800 మిలియన్ డాలర్ల వైద్య ఉత్పత్తులు దిగుమతి అయ్యాయి. కొన్నేళ్లుగా భారత్ శ్రీలంకకు భారీస్థాయిలో మందులు సరఫరాచేస్తోంది. ఇపుడు కూడా కొన్నిభారతీయ కంపెనీలు శ్రీలంకకు సరఫరాచేస్తున్నాయి. రణిల్ విక్రమ్‌సింఘే ప్రభుత్వం ఈ సరఫరాకోసమే 200 మిలియన్ డాలర్లను కేటాయించింది. బిలియన్ డాలర్ల రుణవిధానం భారత్ పెంచింది. శ్రీలంకకు ఇప్పటివరకూ నాలుగు బిలియన్ డాలర్ల ఆర్థికసాయం భారత్ అందించినసంగతి తెలిసిందే.చెల్లింపులు క్లియర్‌కాగానే కొత్త ఉత్పత్తులసరఫరాలను కూడా సిద్ధంచేసారు.

# సల్మాన్‌ఖాన్, అమృత ఫడ్నవీస్‌లకు వై ప్లస్

## అక్షయ్‌కుమార్‌కు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పించిన మహారాష్ట్ర ప్రభుత్వం



**ముంబయి, నవంబరు 1:** బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ భార్య అమృత ఫడ్నవీస్‌లకు వై ప్లస్, అక్షయ్‌కుమార్, అనుపమ్‌ఖేర్‌లకు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీరి కుటుంబాలకు పొంచి ఉన్న ప్రమాదంపై రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పంజాబ్‌లో ప్రముఖ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులో నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి సల్మాన్‌కు బెదిరింపులు రావడంతో ప్రభుత్వం ఆయనకు ఉన్న ఎక్స్ గ్రేడ్ భద్రతను వైప్లస్‌గా అప్‌గ్రేడ్ చేసింది. దాంతో, ఇద్దరు సాయుధ గార్డులు సల్మాన్‌కు అనునిత్యం కాపలాగా ఉండనున్నారు. ఇంటి వద్ద మరో ఇద్దరు భద్రతా సిబ్బంది నిత్యం పహారా కాస్తారు. అమృత ఫడ్నవీస్‌కు కూడా ఇదే విధమైన భద్రతను కల్పించనున్నారు. అక్షయ్‌కుమార్‌కు ఎక్స్ కేటగిరీ భద్రత కింద మూడు షిఫ్ట్‌లలో ముగ్గురు భద్రతా సిబ్బంది రక్షణ కల్పిస్తారు. మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన 41మంది ఎమ్మెల్యేలు, 10మంది ఎంపీలకు వై ప్లస్ భద్ర తను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు మహావికాస్ అ ఘాడీ కూటమిలోని శివసేన, ఎన్‌సిపి, కాంగ్రెస్ లకు చెందిన 25మంది నేతలకు కేటగిరైజ్డ్ భద్ర తను షిండే ప్రభుత్వం తొలగించింది. మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే, ఆయన కుటుంబ సభ్యులు, శరద్ పవార్, ఆయన కుటుంబసభ్యులకు భద్రతను కొనసాగిస్తోంది.

# తమిళనాడును ముంచెత్తుతున్న భారీ వర్షాలు : ముగ్గురి మృతి



**చెన్నై, నవంబరు 1:** ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తమిళనాడులో చెన్నై నగరం సహా 13 జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత 24 గంటల్లో కురిసిన వర్షాలకు తమిళనాడులోని అనేక ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. వర్ష భీభత్సానికి ముగురు మరణించారు. లోతట్టు ప్రాంతాలు జలబయం అయ్యాయి. చెన్నైలో రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల కారణంగా ఎనిమిది జిల్లాల్లో పాఠశాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. కాగా, తమిళనాడుతో పాటు పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాలకు భారత వాతావరణ విభాగం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తమిళనాడును ఈ నెల 29న ఈశాన్య రుతుపవనాలు తాకాయి. ఈ నేపథ్యంలో ప్రాంతీయ వాతావరణ కేంద్రం నవంబరు 2 వరకు చెన్నై నగరానికి భారీ వర్ష సూచన చేసింది. తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని ఆర్ఎంసి పేర్కొంది.

# రూ.కోట్లు వెచ్చించి మరమ్మతులు

# చినుకుపడితే చిత్తడి

## ఆలయానికి పొంచి ఉన్న ప్రమాదం

**శ్రీకాళహస్తి, నవంబర్ 1 ప్రభాతవార్త:** పురాతన ఆలయం. శతాబ్దాల నాటి కళాఖండం. భావితరాలకు సంప్రదాయాల్ని, సంస్కృతిని అందించే మహా కళాఖండానికి నేడు పొంచి ఉంది ప్రమాదం. రూ.లక్షలకు లక్షలు వెచ్చించి ఎన్ని సార్లు మరమ్మత్తులు. కాంట్రాక్టర్ల జేబులు ఫుల్. ఫలితం నిల్. శ్రీకాళహస్తీశ్వరాలయం కురుస్తున్న వర్షాలకే ఉరుస్తోంది. ఆలయం గొడుగులా మారి భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోట్లు వెచ్చించి తయారు చేసిన బంగారు రథాలకు ముసుగులు ధరించి వర్షం నుంచి కాపాడే పరిస్థితి చోటు చేసుకుంది. పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం పుణ్యక్షేత్రం ఆంధ్రరాష్ట్రంలోని చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రంలోని శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని చారిత్రక ఆధారాలను బట్టి చోళ, పల్లవుల కాలంలో నిర్మించినట్లు తెలుస్తోంది. 1905లో తమిళనాడుకు చెందిన నాటుకోటు చెట్టియార్లు రూ.10లక్షలు వెచ్చించి జీర్ణోద్ధారణ గావించారు. అతిపురాతన ఆలయం వందసంవత్సరాల వరకు నిర్మాణం చెక్కుచెదరలేదు. ఆలయంలోపల రాతికట్టడాలు నాటి ఇంజనీరింగ్ నైపుణ్యాలు. నాణ్యతకు తార్కాణంగా ఉన్నాయి. అయితే ఉపరితలంలోని శ్లాబ్‌కు 20 సంవత్సరాల్లో మూడు సార్లు మరమ్మత్తులు చేసినా ప్రయోజనం శూన్యం. పురాతన కాలంనాటి కట్టడాలు ప్రమాదస్థాయికి చేరుకున్నాయి. దీని పరిరక్షణపై దృష్టిపెట్టాల్సిన అధికారులు 'టేకిట్ ఈజీ' గా వ్యవహరిస్తుండగా, పర్యవేక్షించి, పరిశీలించి పరిరక్షించాల్సిన పురావస్తుశాఖ తిరిగి చూడటం లేదు. ఇదే నిర్లక్ష్యం 1516లో శ్రీకృష్ణదేవరాయులచే నిర్మించిన చారిత్రక కట్టడం రాజగోపురంను కాలగర్భంలో కలసిపోయేటట్టుచేసింది. ఆలయ ఆదాయాలు, భక్తుల మనోభావాలను వ్యాపార రంగంగా మలచుకుంటున్న దేవాదాయశాఖ ఆలయ పరిరక్షణపై దృష్టి సారించకపోవడం దురదుష్టకరం.

కొద్దిపాటి వర్షానికే..

పురాతన శ్రీకాళహస్తీశ్వరాలయం కొద్దిపాటి వర్షానికే పై కప్పు నుంచి ఉరుస్తోంది. గతంలో ఆలయం తూర్పు భాగంలో ఆలయ ప్రహారీపక్కన భక్తకన్నప్ప కొండను తొలచి రోడ్డు నిర్మించారు. దాంతో ఆగోడ నుంచి నీళ్ళు లోపలికి ప్రవేశించాయి. దీంతో ఆలయం నీళ్లకుండలా మారింది. దీనిని అరెస్టు చేయడానికి నేటి ఇంజనీరింగ్ విభాగం లక్షలకు లక్షలు వెచ్చించారు. గోడపక్కన కాలువ నిర్మించారు. పురాతన కాలంలో కైలాసగిరి అనబడే కన్నప్ప కొండను తొలచి ఆలయం నిర్మించారు. వందసంవత్సరాల పాటు పెద్దపెద్ద తుఫాను వర్షాలు, నెలల తరబడి వర్షాలకు కూడా ఆలయంలో నీటిబొట్టు వచ్చేది కాదు. అలాంటిది ప్రస్తుతం కొద్దిపాటి వర్షాలకే ఆలయం లోపల, ప్రాకారంలోని మండపాలు "ఎటిటి కుండల్లా" మారాయి. ఇటీవల రూ.కోటి వెచ్చించి జీర్ణోద్ధారణ గావించిన "ఎమణికంఠేశ్వరాలయం" కూడా ఉరుస్తుందంటే పనుల్లో నాణ్యత ఏపాటిదో అర్థమవుతోంది.

పురాతన ఆలయానికి మరమ్మత్తులు:-

పురాతన శ్రీకాళహస్తీశ్వరాలయానికి 20సంవత్సరాల్లో మూడుసార్లు మరమ్మత్తులు చేపట్టారు. ఆలయం 11 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా ప్రధాన ఆలయం సుమారు ఏడు ఎకరాల్లో నిర్మాణం చేపట్టబడి ఉంది. వందేళ్ళుగా చెక్కు చెదరని ఆలయం ఉపరితల భాగం పూర్వం సున్నంతో తయారు చేయబడింది. నాటి పనుల్లో నాణ్యతతో ఎలాంటి అవాంతరాలు జరగలేదు. 1994-95లో మొదటిసారిగా మరమ్మత్తులు చేపట్టాలని గుర్తించారు. 2000 సంవత్సరంలో సుమారు రూ.6లక్షలతో సున్నంతో మరమ్మత్తులు మ్యాట్ వేసి జరిపారు. 10 సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. మళ్లీ లీకేజీలు రావడంతో అప్పటి అధికారులు రూ.38లక్షలతో టెండర్ పిలిచారు. స్థానిక కాంట్రాక్టర్ టెండర్ దాఖలు చేసి కూడా పనులు చేపట్టలేదు. కారణం అధికారులు రూపొందించిన పనితో సాధ్యం కాదని తాను చెల్లించిన ఇఎండి కూడా వదులుకొన్నారు. తర్వాత లీకేజీల పనుల్లో నిపుణులైన బెంగుళూరుకు చెందిన ఓ కంపెనీ ద్వారా ప్రయోగాత్మకంగా చేపట్టారు. దానికి లక్షలు వెచ్చించారు. మళ్ళీ హైదరాబాదుకు చెందిన ఓప్రముఖ కంపెనీతో రూ.32లక్షలు(2013)వెచ్చించారు. 2014లో వర్షాలు కురవకపోవడంతో 'ప్లాస్టరింగ్' అదిరిందని గొప్పలు చెప్పుకున్నారు. అయితే పురాతన కాలంలో "ఏ టెక్నాలజీతో" చేపట్టారో ఏమో కానీ ప్రస్తుతం నేడు అత్యాధునిక టెక్నాలజీ అంటూ ఇంజనీరింగ్ విభాగం చేపడుతున్న పనులు మొక్కుబడిగా మారుతున్నాయి. మళ్ళీ 2015లో నవంబర్, డిసెంబర్‌లోనే 'మ్యాట్ పరచి' పూర్తిచేశారు. కానీ మళ్ళీ యధాతదంగా ఆలయంలో ఉరుపులు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా రాతిస్తంభాల్లో నుంచి ఉరుస్తోంది.

బంగారుమయం సరే:-

శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2017 ఫిబ్రవరిలో మహాకుంభాభిషేకం జరిపారు. ఆలయాన్ని బంగారుమయం చేసినట్లు అధికారులు ప్రకటించారు. అధికారుల చొరవ దాతల సహకారం అభినందనీయమే. అయితే మహాకుంభాభిషేకం 12సంవత్సరాలకొకమారు నిర్వహిస్తారు. కాబట్టి మరమ్మత్తులు, జీర్ణోద్ధారణ కార్యక్రమాలు పక్కాగా జరపాలి. అధికారులు ఏం పనులు చేశారో ఏమో కానీ ప్రస్తుతం ఆలయమంతా ఉరుస్తుందంటే మహాకుంభాభిషేకం ఫలితం ఏమిటో అప్పటి అధికారులకే ఎరుక. బంగారుమయం చేయగా వాటిని కాపాడే పైకప్పు గురించి పట్టించుకోలేదంటే పనుల్లో జవాబుదారీతనం తేటతెల్లమవుతోంది. పురాతన కట్టడాలస్థాయిలో ప్రస్తుతం కట్టడం దుర్లభమన్నది జగమెరిగిన సత్యం. ఉన్నవాటిని కాపాడుకోవాల్సిన అధికారగణం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది చర్చనీయాంశం. ఆలయంలోని నిత్యకళ్యాణమండపం, యాగశాల, అమ్మవారి గర్భగుడి ఎదురుగా, శిఖర దర్శనం ప్రాంతాల్లో నీళ్ళు ఊటలా కారుతోంది. అంతేకాక రాహుకేతు మండపాల్లో పరిస్థితి అయోమయంగా మారింది.



రాతిస్తంభాలపై నుంచి కురుస్తున్న వర్షపునీరు చిత్రం

త్వరలోనే మరమ్మత్తులు: శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన మరమ్మత్తులు సిమెంటు పూతలతో సరిపోదని నాటి టెక్నాలజీతోనే నిర్వహించాలని ఐఐటి,పురావస్తు శాఖ ప్రము ఖులు గత నెల పర్యటించి పరిశీలించి అభిప్రాయపడ్డారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. వారిని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దెల ,శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కేంద్రం నుంచి నిపుణులను రప్పించారు.వారు పరిశీలించి పైన వేసిన ప్లాస్టింగ్ మూడు అడుగులు తీసేసి పనులు చేయాల్సి ఉందని అభి ప్రాయపడ్డారు. త్వరలోనే సంప్రదాయబద్దంగా మరమ్మత్తులు చేస్తారని వివరించారు.



# ముందుంది బంగారు భవిష్యత్తు

## - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో:** ఆవిర్భావం నుంచి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బంగారు భవిష్యత్తు దిశగా వడివడిగా అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలుతో జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశాలు పొందుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించుకుని చక్కటి భవిష్యత్తుకు మార్గం సుగమమం చేస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ భవన్ వద్ద జాతీయ జెండాకు వందనం చేసి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో ఎంపిలుతలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, శాసనమండలి విప్ వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్,జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, రజక కార్పోరేషన్ చైర్‌పర్సన్ మీసాల రంగన్న, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం అనంతరం మద్రాసు నుంచి ఆంధ్ర రాష్ట్రంగా, ఆ తర్వాత కాలంలో తెలుగు వారందరినీ కలుపుకుని ఆంధ్రప్రదేశ్‌గా, చివరగా 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్‌గా నిలిచిందన్నారు. తెలుగు వారి స్థానం మొత్తం ఆత్మగౌరవం, అభివృద్ధి అంశాల చుట్టూ సాగిందన్నారు. ఆ అభివృద్ధి కాంక్షే విభజిత ఆంధ్రప్రదేశ్‌ను రానున్న రోజుల్లో నడిపించనుందన్నారు.

మూడు రాజధానులే మార్గం : ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

అభివృద్ధి వికేంద్రీకరణ, అధికర వికేంద్రీకరణ ఆశయంతో ఏర్పాటు చేసిన మూడు రాజధానులు తప్ప రాష్ట్రాభివృద్ధికి మరో మార్గం లేదు. అమరావతి రాజధానిగా ఉంటే రాయలసీమ ప్రాంతం అంధకారంలోనే కొనాసగాల్సి ఉంటుంది.

తెలుగు వారందరికీ శుభాకాంక్షలు : ఎంపి గోరంట్ల మాధవ్

ఆంధ్ర, రాష్ట్ర అవతరణ సందర్భంగా ఖండాంతరాల్లో ఉన్న తెలుగు వారితో కలుపుకుని ప్రతి ఒక్క తెలుగు వాడికి శుభాకాంక్షలు తెలుపుతున్నా, తెలుగు కట్టుబాట్లు, సంప్రదాయాలు కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

అందరూ బాగుండాలి : ఎంపి తలారి రంగయ్య

ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మన రైతులకు మంచి పంటలు పండి లాభాలు రావాలి, మన మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి, మన ప్రాంతం బాగుండాలని కోరుకుంటున్నా. ఈ కార్యక్రమంలో శాసనమండలి విప్ వెన్నపూస గోపాల్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, నగర మేయర్ వసీంలు మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ కోసం ఆత్మార్పణం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహానీయుల స్పూర్తితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

# జగ్గయ్యపేట నందిగామల్లో చంద్రబాబు పర్యటనలో

## ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి :టిడిపి పిలుపు

**జగ్గయ్యపేట, నవంబర్ 1, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాల్లో నిర్వహించే బాదుడే బాదుడు కార్యక్రమంలో ప్రతిఒక్క టిడిపి కార్యకర్త భాగస్వామి కావాలని, ప్రజావ్యతిరేక పరిపాలనను తుదముట్టించేందుకు అందరూ కంకణధారులు కావాలని మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం జగ్గయ్యపేట పాతపేటగట్టుపై చంద్రబాబు బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని నాయకులు పరిశీలించి ఏర్పాట్ల తీరుతెన్నులపై సమీక్షించారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య నివాసంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు పర్యటన విజయవంతం చెయ్యటం గురించి నాయకులు రఘురామ్, తాతయ్య పలు సూచనలిచ్చారు. అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చేలా బాధ్యత వహించాలని కోరారు. జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు, వత్సవాయి గ్రామాల్లో చంద్రబాబు పర్యటన సన్నాహక సమావేశాలను నిర్వహించినట్లు తాతయ్య తెలిపారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు శ్రీరాం సుబ్బారావు, గట్టిడి దుర్గాప్రసాదు, ధూళిపాళ లక్ష్మణరావు, కన్నెబోయిన రామలక్ష్మి, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, కానూరి కిషోర్, గింజుపల్లి రమేష్, పలువురు మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానిక అన్నక్యాంటీన్‌లో 103వ రోజు రనాయకులు రఘురామ్, తాతయ్య భోజనాలు పంపిణీ ప్రారంభించారు. చంద్రబాబు పర్యటనకు అనుమతి కోరుతూ వినతి విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతిరాణా టాటాను మంగళవారం కలుసుకున్న టిడిపి నాయకులు చంద్రబాబు జగ్గయ్యపేట, నందిగామ పర్యటనలో రోడ్‌షో, బహిరంగ సభ ఏర్పాటుకు అనుమతి కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నందిగామ మాజీఎంఎల్‌ఏ సౌమ్య పాల్గొన్నారు.



ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతిరాణా టాటాకు చంద్రబాబు జగ్గయ్యపేట, నందిగామ పర్యటనలో రోడ్‌షో, బహిరంగ సభ ఏర్పాటుకు అనుమతి కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందచేస్తున్న టిడిపి నాయకులు

# రుద్ది వరగట్టు కొండల్లో చిరుతపులి మృతి

## మృతి చెందిన చిరుతకు అటవీశాఖ అధికారుల పోస్టుమార్టం

**దుద్ది(కోసిగి), నవంబరు 1, ప్రభాతవార్త:** కోసిగి మండల పరిధిలోని దుద్ది గ్రామ సమీపంలో ఉన్న వరగట్టు కొండల్లో చిరుతపులి మృతి చెందింది.. మంగళవారం ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సమాచారాన్ని జిల్లా అధికారులకు అందించారు.. దీంతో జిల్లా అటవీ శాఖ అధికారి శివశంకర్‌రెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన చిరుత మృతి చెందిన ప్రాంతానికి వచ్చారు..మృతి చెందిన చిరుతను పరిశీలించి అందుకు గల కారణాలపై విచారించారు.. అనంతరం జాతీయ పులుల సంరక్షణ మండలి(నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటి) వారి అనుమతితో మృతి చెందిన చిరుతపులికి పోస్టుమార్టం చేయించారు..పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు నారాయణస్వామి తన సిబ్బందితో కలిసి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, విఆర్‌వో బసవరాజుల సమక్షంలో పంచనామ చేసి పోస్టుమార్టంను నిర్వహించారు.. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారి శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన చిరుతపులి దేహంపై ఎలాంటి గాయాలు కనిపించడం లేదని, కాగా పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా విచారణ చేపట్టుతామన్నారు..ఈ సందర్భంగా పోస్టుమార్టం నిర్వహించిన చిరుతపులి మృతిదేహాన్ని అక్కడే ఖననం చేసారు..ఈ కార్యక్రమంలో అటవీశాఖ స్క్వాడ్ రేంజర్ అధికారి సుదర్శన్, సెక్షన్ అధికారి మణిధర్‌నాయుడు, ఆదోని రేంజర్ అధికారి రామచంద్రుడు, బీట్ అధికారిణి అనురాధలు పాల్గొన్నారు.. చిరుతపులి మృతి చెందిన విషయం తెలుసుకున్న సమీప గ్రామ ప్రజలు మృతి చెందిన పులిని చూడడానికి తండోపతండాలుగా తరలి రావడంతో ఆ ప్రాంతం జనంతో నిండిపోయింది..



జగ్గయ్యపేటలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను.

# చిరస్మరణీయుడు స్ఫూర్తి ప్రదాత అమరజీవి పొట్టి శ్రీరాములు

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలొడ్డిన యోధుడు, చిరస్మరణీయుడు, స్ఫూర్తి ప్రదాత అమరజీవి పొట్టి శ్రీరాములు అందించిన త్యాగం అమోఘమైనదని ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు ప్రజలు ఈ మహనీయుని పేరు మర్చిపోలేరని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను శ్లాఘించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో పాత అప్సర సినిమా హాలు రహదారిలో 1954లో ప్రతిష్టించిన శ్రీరాములు విగ్రహానికి మంగళవారం పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంలో పాల్గొన్న ఉదయభాను భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై, మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు శ్రీరాములు అంటూ కీర్తించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ శ్రీరాములు వంటి త్యాగధనులు నేటి యువతకు పోరాట పటిమను ఆదర్శంగా అందించారని, తెలుగు వారున్నంత కాలం శ్రీరాములు పేరు నిలిచిపోతుందన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు మానేపల్లి బ్రహ్మం, నాయకులు ఆకుల బాజీ, ఆవాల భవానీప్రసాదు, చారుగుండ్ల కొండ, కొత్తా పురుషోత్తం, గుంజా లక్ష్మణ్, లాహోరి బద్దునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో చిక్కిన డిప్యూటీ తహసీల్దార్

**కాకినాడ, సెప్టెంబర్ 01, (ప్రభాతవార్త బ్యూరో);** లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు కాకినాడ జిల్లా జగ్గంపేట మండల డిప్యూటీ తహసీల్దార్. టేకు చెట్లు నరకడం కోసం ఎన్వోసీ సర్టిఫికెట్ తీసుకునేందుకు ఓ రైతు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌ను సంప్రదించారు. అయితే సర్టిఫికెట్ ఇవ్వాలంటే చెట్టుకు రూ.300 చొప్పున మొత్తం రూ.16,000 డిమాండ్ చేశాడు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్. దీనికోసం ముందస్తుగా రూ.3,000 తీసుకోగా మిగిలిన సొమ్ము కోసం పదే పదే ఒత్తిడి చేయసాగాడు. దీంతో రైతు డయల్ 14400 ద్వారా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రైతు ఇచ్చిన సమాచారం మేరకు మందస్తు ప్రణాళికతో ఏసీబీ అధికారులు వలపన్నిన క్రమంలో రైతు వద్దనుంచి రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డట్టు ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌజన్య తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సౌజన్య వెల్లడించారు. ఈదాడుల్లో ఏసీబీ సీఐ పుల్లారావు, శ్రీనివాస్, డి.వాసుకృష్ణ పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ 'తలగడదీవి'కి వైఎస్ఆర్ లైఫ్ టైం అఛీవ్‌మెంట్ అవార్డు

**విజయవాడ క్రైం,నవంబరు 1,ప్రభాతవార్త:** బెజవాడ,పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తలగడదీవి శ్రీనివాస్ మంగళవారం ఎ-1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వైఎస్ఆర్ లైఫ్ టైం అఛీవ్‌మెంట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా వైఎస్ఆర్ లైఫ్ టైం అఛీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు.ఈయన గత 25 సంవత్సరాలుగా పోలీసు శాఖలో సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడ కోవిడ్ సోకిన ఖైదీలనున రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించే క్రమంలో ఈయన కూడ కోవిడ్ బారిన పడి అనంతరం కోలుకున్నారు. పోరంకి,శాలిపేటలో నివసించే షేక్ హారుకున్నీసా సచివాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.ఆమె భర్త ఇస్మాయిల్ అదనపు కట్నం కోసం వేధిస్తూ 20212 జులై 18న టీ కాసే గిన్నెతో ఆమెపై దాడి చేసి,గాయపరిచాడు. ఆమె దిశ పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేయమగా పెనమలూరు పోలీస్‌స్టేషన్ నుండి 7 నిముషాల్లో భాధితురాలి వద్దకు చేరుకొని ఆమెని రక్షించి,అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి పంపి,నిందితుని కస్టడీలోకి తీసుకున్నారని సభాముఖంగా ఆహుతులు ఆయన గురించి వివరించారు. ఈయన వైఎస్ఆర్ లైఫ్ టైం ఎఛీవ్‌మెంట్ అవార్డును సాధించిన దృష్ట్యా పలువురు పోలీసులు ఆయనకు అభినందనలు తెలిపారు.



ముఖ్యమంత్రి నుండి అవార్డును స్వీకరిస్తున్న దృశ్యం

# పౌర సరఫరాల సంస్థలో వెయ్యి కోట్లు కుంభకోణం

## సిబిఐ విచారణ జరిపించాలి: సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త:** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో సివిల్ సప్లయ్స్‌లో భారీ ఎత్తున గత మూడేళ్ళుగా ఎవ్వరూ ఊహించలేని విధంగా వెయ్యికోట్ల రూపాయలకుపైగా భారీ కుంభకోణం జరిగిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిబిఐ విచారణ చేయించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఈ జిల్లాలోనే సుమారు రూ.900 కోట్ల నుండి రూ.1000కోట్లు బియ్యాన్ని మాయం చేయడం జరిగిందని చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. ఇక రాష్ట్రం మొత్తం మీద మూడేళ్ళ వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లయ్స్ సంస్థల్లో ఇంకెన్ని కోట్ల కుంభకోణం జరిగి ఉంటుందోనని అనుమానంగా ఉందని ఆయన అన్నారు. దీనిపై సీఎం జేబు సంస్థలు అయిన సిబిసిఐడి, ఏసీబిలతో విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి రావని, వేలకోట్ల కుంభకోణంపై తక్షణమే సిబిఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై వెంటనే సీఎం స్పందించి చర్యలు చేపట్టకపోతే ఈ భారీ కుంభకోణం వెనుక సీఎం హస్తం ఉందని అనుమానించాల్సి వస్తుందన్నారు. ఈ దోపిడీ ప్రభుత్వంలో సీఎం నుంచి ఎమ్మెల్యే దాకా ప్రతి ఒక్కరు దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తూ, కొంతమంది అవినీతి అధికారులను అడ్డుపెట్టుకుని ప్రజాధనాన్ని పూర్తిగా దారి మళ్ళించేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల నుంచి జిల్లాలో కనీస మద్ధతు ధర కంటే ఒక పుట్టి ధాన్యానికి రూ.4వేలు తక్కువగా మధ్యవర్తుల ద్వారా కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేసిన రూ.4వేలను రైస్‌మిల్లర్‌లతో కుమ్మక్కై ఆయా ప్రాంతాల వైకాపా ఎమ్మెల్యేలు, నాయకులు అడ్డగోలుగా రైతులను ముంచేస్తూ దోచేస్తున్నారని ఆరోపించారు. తాను వ్యవసాయశాఖామంత్రిగా గత ప్రభుత్వంలో ఆనాటి సీఎం చంద్రబాబు అండతో కనీస మద్ధతు ధర నుంచి ధాన్యం కొనుగోళ్ళు చెల్లింపుల వరకు రైతన్నలకు అండగా ఉండి ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతన్నలకు చెల్లింపులు చేశామన్నారు. ఈ వైకాపాలో ఒక వైపున ఒక పుట్టి ధాన్యానికి 150 కేజీలు అధికంగా తీసుకుంటూ కనీస మద్ధతు ధర కూడా చెల్లించకపోగా, మరోవైపున ధాన్యం కొనుగోలు చేసి 6నెలలు పూర్తి అయినా చెల్లింపులు చేయకపోవడం దారుణమన్నారు. దానిపై జిల్లాకు చెందిన వ్యవసాయశాఖామంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డి నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. పక్కనున్న తెలంగాణ రైతులకు మద్ధతు ధర చెల్లించడంతోపాటు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ, కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని చెప్పి ఇప్పటి వరకు జమ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించాడు. ఇప్పటికైనా సీఎం జగన్ కళ్ళు తెరిచి పక్క రాష్ట్రం సీఎంని చూసి సిగ్గు తెచ్చుకుని రైతులకు అండగా ఉండాలని కోరారు. రైతులకు, హమాలీలకు, గోతాలకు, రైస్‌మిల్లర్‌లకు ఇవ్వాల్సిన డబ్బు ఇచ్చి ఉంటే ఇంత దోపిడి జరిగేది కాదు కదాని సోమిరెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన వ్యవసాయశాఖామంత్రికి రైతుల గోడు వినిపించదని, కేవలం గ్రావెల్, ఇసుక, భూముల కబ్జా మాఫియాలతో కలిసి దోచుకునేందుకే సమయం సరిపోవడం లేదని విమర్శించారు. వాస్తవాలు ఇలా ఉండగా సిగ్గులేని రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అది చేశాం, ఇది చేశాం, అన్ని కోట్లు ఇచ్చాం, ఇన్ని కోట్లు ఇచ్చామంటూ పచ్చి అబద్దాలతో నిస్సిగ్గుగా కోట్ల రూపాయల ఖర్చుతో తమ సొంత భజన బ్యాచ్ మీడియాలో ప్రకటనల రూపంలో అబద్ధాలు చెప్పడం క్షమించరాని నేరమన్నారు.

# రాజమండ్రి సెంట్రల్ జైలుకు జయలక్ష్మి బ్యాంకు నిందితులు

**కాకినాడ, సెప్టెంబర్ 01, (ప్రభాతవార్త బ్యూరో);** కాకినాడ జిల్లాలో సుమారు రూ.550 కోట్లు మేర కుంభకోణంకు పాల్పడ్డ జయలక్ష్మి కోఅపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ రాయవరపు విశాలక్ష్మి, బ్యాంకు ఎండీగా వ్యవహరిస్తున్న ఆమె భర్త రాయవరపు సీతారామాంజనేయులు, బ్యాంకు డైరెక్టర్‌గా ఉన్న జయదేవ్ మణిలను అరెస్ట్ చేసి కాకినాడ సబ్‌జైలుకు తరలించిన పోలీసులు అక్కడి నుంచి మంగళవారం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. జయలక్ష్మి కో అపరేటీవ్ బ్యాంకు తన ఖాతాదారులనుంచి కోట్ల రూపాయలు మేర వసూళ్ళ చేసి అపై బోర్డు తిప్పేసిన సంగతి తెలిసిందే.. ఈ కేసులో వీరు ముగ్గురు ఏ1, ఏ2, ఏ3 గా ఉన్నారు. బ్యాంకు నిధులను ఎటువంటి గ్యారంటీలు లేకుండా ఇష్టానుసారంగా మళ్లించారు. బాధితులు చాలా కాలంగా ఆందోళనలను చేస్తుండగా దీనిపై సహకార సంఘ అధికారులు విచారణ చేపట్టారు. వాస్తవాలు వెల్లడవంతో ఈ కేసును సీఐడీకు అప్పగించారు. ప్రస్తుతం ఈకేసు సీఐడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# బిజెపికి డిపాజిట్లు గల్లంతు కావాలి



రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

- మునుగోడులో ఒక వ్యక్తి అమ్ముడుపోతే ఉపఎన్నిక వచ్చింది
- నియోజకవర్గాన్ని అనాథలా వదిలేసిన కాంట్రాక్టర్ కాలకేయుడు
- యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?
- నియోజకవర్గ దత్తత హామీని నిలుపుకుంటా: రోడ్‌షోలో మంత్రి కెటిఆర్

**మునుగోడు, నవంబరు 1, ప్రభాతవార్త :** కార్పొరేట్‌లు, కాంట్రాక్టర్లకు వత్తాసు పలికే బిజెపికి డిపాజిట్లు గల్లంతయ్యే విధంగా మునుగోడు ప్రజలు ఉప ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి, టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. మునుగోడు ఎన్నికల్లో వామపక్షాలు బలపర్చిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం, మునుగోడు మండల కేంద్రాల్లో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, వామపక్షాల రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి ఆయన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధాని మోదీ జన్‌ధన్ ఖాతా కోలో మై దన్ దన్ పంద్రా లాక్ దేతుం అని చెప్పిన మాటలను నిలబెట్టుకోలేదన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని ఇచ్చిన హామీకి నేను కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎనిమిదేళ్లుగా నియోజకవర్గానికి చేసిన పనులు, తెచ్చిన పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణపై కుట్రలు చేస్తూ అడుగడుగునా ప్రగతిని అడ్డుకుంటున్న ప్రధాని మోదీని, బిజెపి నాయకులను ఉతికి ఆరేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను అమలు చేసిన పథకాలను అంకెలతో సహా వివరించి ప్రత్యర్థుల నోళ్లకు తాళం వేశారు. ఇక్కడ జరుగుతున్న పోరాటం రెండు భావజాలాల మధ్యన, రెండు పార్టీల మధ్యన కానీ ఇద్దరు వ్యక్తుల మధ్య కాదని ఆయన తెలిపారు. రూ. 18 వేల కోట్లకు అమ్ముడుపోయిన రాజగోపాల్‌రెడ్డి ఇంటింటికి తులం బంగారం ఇచ్చినా ఇస్తడు. తులం బంగారం ఇచ్చినా తీసుకోండి అవన్నీ దొంగ పైసలు, గుజరాత్ వాళ్ల పైసలన్నారు. బిజెపికి ఓటుతోనే సమాధానం చెప్పండన్నారు. మునుగోడును సస్యశ్యామలం చేయబోతున్నామన్నారు. రాచకొండకు కూడా లిఫ్టులు ఇస్తామన్నారు. రాజగోపాల్‌రెడ్డి రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టుకు మునుగోడు ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టాడన్నారు. నాలుగేళ్ల నుండి ఒక్క పని కూడా చేయలేదన్నారు. మునుగోడులో నెలకొన్న సమస్యల గురించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మునుగోడు ఉప ఎన్నిక రాలేదని, ఒక వ్యక్తి అమ్ముడుపోతే ఉప ఎన్నిక వచ్చిందన్నారు. తన వ్యక్తిగత స్వార్థ ప్రయోజనం కోసం నియోజకవర్గాన్ని అనాథలా వదిలేసిన కాలకేయుడు రాజగోపాల్‌రెడ్డి అని విమర్శించారు. మోదీ ప్రభుత్వం ఏర్పడిన సమయంలో గ్యాస్ సిలిండర్ ధర రూ. 400 ఉంటే ఇప్పుడు రూ. 1200లకు పెంచాడన్నారు. అదే విధంగా పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను కూడా పెంచి సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి కలిసి సమిష్టిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయానికి, అన్యాయానికి జరుగుతున్న పోరాటం మునుగోడు ఉప ఎన్నిక అని అన్నారు. మునుగోడులో జరుగుతున్నది ధర్మయుద్ధమన్నారు. 60 ఏళ్ల కాం గ్రెస్, బిజెపి పాలనలో మునుగోడు ఆగమైందని, 2014 తరువాతనే మునుగోడు అభివృద్ధి ప్రారంభమైందన్నారు. ఫ్లోరోసిస్ మహమ్మారిని తరిమికొట్టి మునుగోడును స్వచ్ఛగా మార్చింది కెసిఆర్ అని, ఇంకా మునుగోడును సస్యశ్యామలం చేసుకుని పూర్తిగా ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే టిఆర్ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. 14 నెలల్లో మునుగోడును బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామని నియోజకవర్గ ప్రజలు ఏ గట్టున ఉంటారో తేల్చుకోవాలన్నారు. మందు, మటన్ పెట్టగానే గందరగోళం కావద్దన్నారు. ఎవరి వలన మన బతుకులు బాగుపడతాయో ఆలోచించాలని, రైతుబంధు కావాలో, రాబంధు కావాలో ఆలోచించుకోవాలన్నారు. కెసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మునుగోడులో ప్రాజెక్టులను అడ్డుకున్న బిజెపిని, బిజెపికి అమ్ముడుపోయిన దొంగను ప్రజలు ఓటుతో తరిమికొట్టాలన్నారు.

## రేపటి నుంచి ఇంజినీరింగ్ క్లాసులు ప్రారంభం

### మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు మొదటి సెమిస్టర్ పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా జేఎన్‌టీయూ పరిధిలో కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరం క్లాసులు రేపటి(గురువారం)3 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధిం చిన 2022-23 విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌ను జేఎన్‌టీయూ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. నవంబర్ 3 నుంచి డిసెంబర్ 28 వరకు 8 వారాలపాటు మొదటి స్పెల్ క్లాసులను నిర్వహిస్తారు. ప్రాక్టికల్ పరీక్షలను మార్చి 10 నుంచి 16 వరకు నిర్వహిస్తారు. మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు 2 వారాలపాటు మొదటి సెమిస్టర్ పరీక్షలను నిర్వహిస్తారు. మొదటి సెమిస్టర్‌లో మొత్తం 91 పని దినాలుగా అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారు. ఏప్రిల్ 3 నుంచి సెకండ్ సెమిస్టర్ క్లాసులు ప్రారంభించి జూన్ 10 వరకు కొనసాగిస్తారు. వేసవి సెలవులను మే 15 నుంచి 27 వరకు 2 వారాలపాటు ఇవ్వనున్నారు. సెకండ్ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు ఆగస్టు 21 నుంచి 6 వరకు జరుగుతాయి. సెకండ్ సెమిస్టర్ పరీక్షలను ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 9 వరకు నిర్వహించనున్నారు. సెకండ్ సెమిస్టర్‌లో 90 రోజుల పనిదినాలు ఉండనున్నాయి.



## బృహద్ధమని పునఃస్థాపనకు 20 గంటల కార్డియాక్ ప్రక్రియ

### అరుదైన ఆపరేషన్ చేసిన కేర్ ఆస్పత్రి వైద్యులు

**హైదరాబాద్, నవంబరు 1,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో గల కేర్ ఆసుపత్రి వైద్యులు అరుదైన ఆపరేషన్ చేసి రోగి ప్రాణాలు కాపాడారు. బృహద్ధమని పునః స్థాపన కోసం 20 గంటల కార్డియాక్ ప్రక్రియతో కేర్ హాస్పిటల్స్ వైద్యులు రోగి ప్రాణాలను కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీటీవీఎస్ విభాగ అధిపతి డ్టార్ జి రామసుబ్రమణ్యం వివరించారు. మేడ్చల్‌కు చెందిన 43 సంవత్సరాల విజయ్‌కుమార్ స్టాన్‌ఫర్డ్ టైప్ అరోటిక్ డిసెక్షన్‌తో బాధపడుతున్నారు. మెదడు మరియు మూత్రపిండాలతో సహా ముఖ్యమైన అవయవాలకు రక్త సరఫరాను ప్రభావితం చేసే ప్రధాన ధమని లోపలి పొరలో ఇబ్బంది పడుతూ కార్డియాక్ అరెస్టు కాగా కేర్ హాస్పిటల్ కార్డియాక్ సర్జరీ విభాగం పునరుజ్జీవము ప్రసాదించినట్టు తెలిపారు. బెంటాల్స్ ప్రొసీజర్ ద్వారా బృహద్ధమనిని భర్తీ చేయడం మరియు ఘనీభవించిన ఎలిఫెంట్ ట్రంక్ అని పిలవబడే ఒక విప్లవాత్మక సాంకేతికతతో కూడిన 20 గంటల సుదీర్ఘ ప్రక్రియ ద్వారా అత్యాదునిక స్టెంట్ గ్రాఫ్ట్ ఎవిటా ఓపెన్ ప్లస్‌ని ఉపయోగిస్తూ ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్టు తెఇపారు. ఆపరేషన్ అనంతరం రోగి 48 గంటల్లో స్పృహలోకి వచ్చినట్టు తెలిపారు. ఆపరేషన్ అనంతరం ఎటువంటి సమ్యలు లేకుండా 12 రోజుల అనంతరం డిశ్చార్జ్ అయ్యాడని తెలిపారు. ఈ వైద్య బృందంలో వాస్కులర్ సర్జరీ విభాగం క్లినికల్ డైరక్టర్ డాక్టర్ పీసీ గుప్తా, డాక్టర్ సునీల్ బి పుల్లా నేతృత్వంలో ఆపరేషన్‌ను సక్సెస్‌పుల్‌గా నిర్వహించినటున్ట తెలిపారు.

## టిఆర్ఎస్ గ్లోబల్ రాష్ట్ర సమితిగా మారినా మాకెలాంటి అభ్యంతరం లేదు

### కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీ గ్లోబల్ రాష్ట్ర సమితిగా మారినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత్ జోడో యాత్ర బెంగాల్, అసోం, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలలోనూ కొనసాగు తుందన్నారు. రాష్ట్రంలో ఎంఐఎం, బిజెపిలు పరస్పరం సహకరించు కుంటున్నాయని జైరాం రమేష్ ఆరోపించారు. కాంగ్రెస్ అమ్ ఆద్మీ పార్టీకి కూడా దూరంగా ఉంటుందన్నారు. గుజరాత్ మోడల్ ఫేక్ మోడల్ అంటూ అభిప్రాయపడ్డారు. షోకాజ్ నోటీసులకు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చే వివరణ ఆధారంగా చర్యలు తీసుకుంటున్నటున తలిపారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి కెటిఆర్

### రోడ్డు ప్రమాదబాధిత దంపతులకు కాన్వాయ్ ఆపి ఓ కారులో ఆస్పత్రికి తరలింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 1:** టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి మానవత్వాన్ని చాటుకు న్నారు. మంగళవారం సాయంత్రం నల్లగొండలో మునుగోడు ఉప ఎన్నిక ప్రచారాన్ని ముగించుకుని... కెటిఆర్ హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. అయితే ఓ ఇద్దరు దంపతులు బైక్‌పై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆ దంపతులను గమ నించిన కెటిఆర్ తన కాన్వాయ్‌ను ఆపారు. ఆ తర్వాత కారు దిగిన కెటిఆర్... నేరుగా ఆ దంపతుల వద్దకు వెళ్లారు. గాయాలతో బాధపడుతున్న వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌కు తన కాన్వాయ్‌లోని ఓ వాహనంలో కెటిఆర్ పంపించారు.

## తెలంగాణ ప్రజల వ్యధల్ని అక్షరబద్ధం చేసిన ప్రజల మనిషి వట్టికోట ఆళ్వార్‌స్వామి

### బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 1, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజాసాహిత్యానికి పాదులు వేసి ప్రాణం పోసిన వ్యక్తి వట్టికోట ఆళ్వార్‌స్వామి అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు వట్టికోట ఆళ్వార్‌స్వామి జయంతి కార్యక్రమం మంగళవారం శ్రీ త్యాగరాయ గానసభలో ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. అళ్వార్‌స్వామి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ రచయితగా, ఉద్యమకారుడిగా, ప్రచారకణకర్తగా, పాత్రికేయుడిగా ఎంతో విశేషంగా సేవలను అందించారన్నారు. భాషా సాహి త్యాలను దగ్గర్నుంచి పౌరహక్కుల దాకా అన్ని ఉద్యమాల్లో పాలుపంచుకు న్నారన్నారు. తెలుగు రాజకీయ నవలలకు ఆదు ్యడు అని అన్నారు. ముఖ్యంగా గ్రంథాలయోద్యమంతోపాటు మొదలైన ప్రేరణ ఆళ్వార్‌స్వామి నిజామ్ వ్యతిరేకోద్యమం దాకా నడిచిందన్నారు. వంట పనిలో, ప్రూఫ్ రీడింగ్‌లో హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తున్న సమయంలో ఆయన పొందిన అనుభవాలు ఆయన ప్రజల మనిషిగా నిలబెట్టేలా చేశాయన్నారు. నిజామ్‌ను గడగడలాడించిన 'ఆంధ్రమహాసభ(నల్లగొండ) జిల్లా అధ్యక్షుడిగా, కమ్యునిస్టు పార్టీ నాయకుడిగా ప్రజాచైతన్యాన్ని కూడగట్టారన్నారు. కళలకు, నవలలకు ఆంధ్రాలో మార్కెట్‌లో ఉన్న ఆదరణ, ప్రోత్సా హం తెలంగాణ ప్రాంతంలో లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ విద్యాపరంగా వెనుకబడి ఉండడం వల్ల కొంత ఇబ్బంది ఉందన్నారు. ఉర్దూ సాహిత్య ప్రభావం కారణంగా తెలుగు సాహిత్యానికి ప్రాధాన్యత అంతగా లేదన్నారు. తెలంగాణ ప్రజల వ్యధలు, బాధలను అక్షరబద్ధం చేసిన ప్రజల మనిషి నవలను అందించారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని దాశరథితో పాటు జైలుశిక్ష అనుభవించారని, తెలంగాణలో గ్రంథాలయాల స్థాపనకు ఉద్యమించి ప్రజా జీవితంలో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమణి, గానసభ పాలక మండలి సంయుక్త కార్యదర్శి తాళ్లపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫోన్ ట్యాపింగ్‌పై హైకోర్టులో పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 1:** టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొను గోలు వ్యవహారంలో ఫోన్ టాపింగ్‌పై మంగళవారం హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. తంగేళ్ల శివప్రసాద్‌రెడ్డి అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేయగా. హైకోర్టు విచారణకు స్వీకరించింది. మ్మెల్యేలు,సామాన్యుల ఫోన్స్ తెలంగాణ ప్రభుత్వం టాపింగ్ చేస్తుం దని పిటిషన్ దాఖలైంది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ ప్రకారం సెక్షన్ 5(2) నిబంధనలు ఉల్లంఘించ ఫోన్ ట్యాప్ చేశారని పిటీషనర్ తెలిపారు. ఫోన్ టాప్‌లు చేయడంతోనే మొన్న జరిగిన ఫామ్‌హౌస్ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఫోన్ టాపింగ్‌పై సమగ్ర విచారణకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరారు. కాగా... ఈ కేసుకు సంబంధించి సిబిఐ విచారణ కోరుతూ బిజెపి వేసిన పిటిషన్‌తో కలిపి నవంబర్ 4న విచారిస్తామని హైకోర్టు తెలిపింది.

## చేనేత ఉత్పత్తులపై విధించిన 5 శాతం జిఎస్టీని రద్దు చేయాలి

### ప్రధాని మోడీకి పోస్టుకార్డు రాసిన బిసి కమిషన్ మెంబర్ కిషోర్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్‌టీని రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ బీసీ కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పోస్టుకార్డు రాశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీఎస్‌టీ పన్నుల్లో చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్‌టీ విధించడాన్ని తప్పుపడుతూ.. రాష్ట్ర ఐటీ, చేనేత జౌళీ శాఖ మంత్రి కెటి రామారావు



పిలుపుమేరకు అంబర్‌పేటలోని పోస్టాఫీస్ వద్ద స్వదస్తూరితో పోస్టుకార్డు రాసి ప్రధానికి పోస్టు చేసినట్టు కిషోర్ గౌడ్ తెలిపారు. తరతరాలుగా కులవృత్తులను చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ వాటినే నమ్ముకొని జీవనాన్ని కొనసాగిస్తున్న వృత్తులపై ఆధారపడిన వారికి ప్రభుత్వాలు అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. అటువంటి కులవృత్తుల వారికి రాయితీలు, సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ కేంద్రం లోని మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్‌టీ పన్ను విధించడం బాధాకరమన్నారు. వెంటనే 5 శాతం జీఎస్‌టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీఎస్‌టీని రద్దు చేసే వరకు వివిధ రూపాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు తెలిపారు.

## ఎమ్మెల్యేల కొనుగోలు అంశం ప్రగతిభవన్ స్క్రిప్ట్

- ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి. కె.లక్ష్మణ్



**హైదరాబాద్, నవంబరు 1,ప్రభాత వార్త:** ఎమ్మెల్యేల కొనుగోలు అంశం ప్రగతి భవన్ స్క్రిప్ట్ అని, ఎమ్మెల్యేలకు ఎర విషయంలో బిజెపిపాత్ర లేదని ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపి. డా.కె లక్ష్మణ్ అన్నారు. ఈమేరకు మంగళ వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే.. ముఖ్యమంత్రి ఎవరనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. తాను ముఖ్యమంత్రి సహా ఏపదవిని ఆశించడం లేదన్నారు. పార్టీ గెలుపుగుర్రాలకే అసెంబ్లీ టికెట్లు ఇవ్వడం జరుగుతుందని తాను పోటీచేసేదీ.. లేనిదీ బిజెపి హైకమాండ్ నిర్ణయిస్తుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికను బిజెపి ప్రతిష్టాత్మకంగా భావించడం లేదని.. అవినీతి చేయకుంటే కెసిఆర్ సర్కార్ జీవో 51ను ఎందుకు తీసుకొచ్చిందని ప్రశ్నించారు. మునుగోడులో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే టిఆర్ఎస్‌కు వేసినట్లేనని అన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. విభజన సమస్యల పరిష్కారానికి కమిటీ నియ మించారని ,రాష్ట్ర ప్రభుత్వం సహ కరించకపోవడం వల్లే ..వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ఆలస్య మైందన్నారు. జిహెచ్ ఎంసి, దుబ్బాక హుజూరాబాద్ ఫలితాలే మునుగోడులో పునరావృతం అవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణ భవిష్యత్ కోసం మునుగోడులో బిజెపిని గెలిపించాలని లక్ష్మణ్ విజ ్ఞప్తి చేశారు.

## అసిటమిప్రిడ్ పురుగుమందుపై నిషేధం

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** మెస్సర్స్ ఇన్సెక్టిసైడ్ (ఇండియా) లిమిటెడ్‌కు చెందిన అసిటమిప్రిడ్ ట్రేడ్ నేమ్ షార్ప్ క్రిమిసంహారిక పురుగు మందుపై తెలంగాణ వ్యవసాయ శాఖ నిషేధం విధించింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంగళవారం ఒక ప్రకటనలో బ్యాచ్ నెంబరు ఎస్ఒ264 బ్యాచ్‌కు చెందిన అసిటమిప్రిడ్ క్రిమి సంహారిక పురుగు మందు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో పరీక్షా కేంద్రంలో నాసిరకంగా వెల్లడైందని తెలిపింది. కావున ఈ బ్యాచ్ నెంబర్ కలిగిన ఇన్సెక్టిసైడ్ లిమిటెడ్ చే ఉత్పాదన చేయబడిన అసిటమిప్రిడ్ క్రిమిసంహారిక పురుగు మందును నిల్వ ఉంచడం, విక్రయించడాన్ని నిలిపివేయడమైనదని, ఈ విషయాన్ని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గోల్డ్ స్మగ్లర్లు



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నిందితుడు. ఇన్‌సెట్- వారి లభ్యమైన బంగారు క్యాప్సుల్స్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తున్న నలుగురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కిలో బరువున్న మూడు బంగారు క్యాప్సుల్స్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగ ళవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని గోల్కొండకు చెందిన మహమ్మద్ ఖాజా మొహినుద్దీన్ (38) ఓ ప్రైవేటు ఉద్యోగి. కొన్ని రోజుల క్రితం ఇతను విజిట్ వీ సాపై దుబాయ్‌కు వెళ్లాడు. అయితే దుబాయ్‌కు వెళ్లిన సమయంలో ఇతను తన వద్ద వున్న డబ్బులను ఖర్చు చేసేసి తిరిగి వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో అక్కడే వున్న ముస్తాక్ అనే వ్యక్తి తారాసపడ్డారు. దుబాయ్ నుంచి బంగారాన్ని హైదరాబాద్‌కు స్మగ్లింగ్ చేస్తే దండిగా లాభాలు వస్తాయని నమ్మించాడు. ఈ క్రమం లో కర్నాటకలోని కార్వాడ్ జిల్లా బత్కల్‌కు చెందిన రయీస్ అహ్మద్ హుస్సేన్ (48), ఫౌజన్ (38), బెంగళూరు చెందిన సరీం హుస్సేన్ (29)లను ముస్తాక్ ఖాజా మొహినుద్దీన్‌కు పరిచయం చేశాడు. నలుగురు కలిసి కిలో బరువున్న మూడు బంగారు కాప్సుల్స్‌ను హైదరాబాద్‌కు చేర్చాలని కోరాడు. ఇలా చేసినందుకు నలుగురికి వి మానం టికెట్లు ఇప్పించడంతో పాటు దారి ఖర్చులను భరిస్తానని చెప్పాడు. దీంతో పాటు కమీషన్ ఇస్తానని చెప్పాడు. ముస్తాక్ మాటలు నమ్మిన ఖాజా మొహినుద్దీన్‌తో పాటు మిగతా ముగ్గురు దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు కిలో బరువున్న మూడు బంగారు కాప్సుల్స్‌ను తెలివిగా తీసుకువచ్చారు. దీనిపై పక్కా సమాచారం అందుకు న్న టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు కస్టమ్స్ అధికారులు సోమవారం నాడు సిటీ కాలేజి వద్ద కాపుకాయగా నలుగురు స్మగ్లర్లు దొరికిపోయారు. దుబాయ్ నుంచి తెచ్చిన మూడు బంగారు కాప్సుల్స్‌ను సిటీ కాలేజి వద్ద దుబాయ్‌కు చెందిన ముస్తాక్ సూచించిన వ్యక్తులకు ఇచ్చే క్రమంలో నలుగురు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి కిలో బరువున్న మూడు బంగారు కాప్సుల్స్‌ను జప్తు చేశారు. నిందితులను కస్టమ్స్ శాఖ అదుపులోకి తీసుకుని విచారణ చేబట్టింది.

# చంపుకుంటారో.. సాదుకుంటారో మీ ఇష్టం

- ఆడబిడ్డను కంటతడి పెట్టనీయకండి
- స్రవంతిని గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిని చేస్తా
- మునుగోడును దత్తత తీసుకుంటా : పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**మునుగోడు, నవంబరు 1, ప్రభాతవార్త :** మునుగోడు ఆడబిడ్డ స్రవంతిరెడ్డి సంపు కుంటారో... సాధుకుంటారో మీ ఇష్టమని, ఆడబిడ్డ కంటతడి పెడితే రాజ్యానికి మంచిది కాదని ఆడబిడ్డను కంటతడి పెట్టనీయకండి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడులో నిర్వహించిన ఆడబిడ్డల ఆత్మగౌరవ సభలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి భార్య, స్రవంతిరెడ్డి మాతృమూర్తి గోవర్ధన్‌రెడ్డి చనిపోయిన తరువాత ఆమె బయటకు రావడం లేదని, ఇప్పుడు స్రవంతిని మీ చేతుల్లో పెట్టడానికి వచ్చారన్నారు. ఇప్పటి నుండి స్రవంతి మీ బిడ్డ సంపు కుంటారో సాధుకుంటారో మీ ఇష్టమన్నారు. ఈ ఎన్నికల్లో స్రవంతిని గెలిపిస్తే వచ్చే ఎన్నికల్లో 15 మంది మహిళలకు ఎమ్మెల్యే టికెట్‌లతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నలుగురు మహిళా ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తానని, ఆ నలుగురిలో స్రవంతి ఉంటుందని ఉంటుందన్నారు. స్రవంతిని గెలిపిస్తే మునుగోడును దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు. మునుగోడును అభివృద్ధి చేసే భాధ్యతను తాను తీసుకుంటానని ఆయన వ్యాఖ్యానించారు. మునుగోడు నియోజకవర్గానికి ఒక చరిత్ర ఉందన్నారు. ఈ గడ్డ మీద పుట్టిన ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి ఇక్కడి ఆడబిడ్డల పౌరుషాన్ని ప్రపంచానికి చాటారన్నారు. అటువంటి గడ్డ మీద ఇప్పుడు మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు తీసుకునే నిర్ణయం రాష్ట్ర భవిష్యత్‌ను మార్చబోతుందన్నారు. ఎనిమిదేళ్ల పాలనలో మోదీ చేసిన మోసం, కెసిఆర్ చేసిన ధోఖా మీద మారు తీర్పు ఇవ్వబోతున్నారన్నారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో ఎవరికీ రాని అవకాశం మీకు వచ్చిందన్నారు. మిమ్మల్ని, మమ్మ ల్ని, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యమకారులను మోసం చేసి నట్టేట ముంచి మన ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిన కెసిఆర్‌ను 100 మీటర్ల లోతులో పాతిపెట్టే అవకాశం మీకు దక్కిందన్నారు. గుజరాత్, ఢిల్లీల నుండి తీసుకువచ్చిన సీసాలు, నోట్ల కట్టలతో ఓట్లు కొనుగోలు చేయాలనుకుంటున్న బిజెపికి గుణపం చెప్పాల్సిన భాద్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. మునుగోడు ఎన్నికల్లో మూడు పార్టీల నుండి ముగ్గురు పోటీ చేస్తున్నారని, ఇప్పటి వరకు జరిగిన ఎని ్నకల్లో బిజెపి గెలవలేదన్నారు. ఎవరికో పుట్టిన బిడ్డను నా బిడ్డ అని బిజెపి నాయకులు సిగ్గు లేకుండా వ్యాఖ్యానిస్తున్నారన్నారు. రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఏమి తక్కువ చేసిందని, ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా చేస్తే కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి బిజెపిలో చేరాడన్నారు. బిజెపిలో చేరితే తమకెలాంటి అభ్యంతరం లేదని, ఎవడి మాటలో విని కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని చంపాలని బొడ్డులో కత్తి పెట్టుకుని తిరుగుతుండన్నారు. రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిన బిజెపి నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎంపి రంజితారంజన్ మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి మహిళలు తమ శక్తిని చూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణను అనుకున్న విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఒక మహిళకు ఓటు వేస్తేనే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళలను గౌరవించలేని వ్యక్తులకు స్రవంతి గెలుపు గుణపాఠం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి జ్యోతిమణి, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ మంత్రులు శ్రీధర్‌బాబు, గీతారెడ్డి, దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, మహిళలు పాల్గొన్నారు.



ఆడబిడ్డల ఆత్మగౌరవ సభలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

# సీనియర్ నటి విజయలక్ష్మి కెరీర్ అందరికీ స్ఫూర్తిదాయకం

**నందమూరి బాలకృష్ణ**



ఎల్. విజయలక్ష్మి బాలనటిగా సిపాయి కూతురు సినిమాతో తెలుగు ఇండ్రస్టకి పరిచయమై ఆ తర్వాత జగదేకవీరుని కథ, ఆరాధన, గుండమ్మకథ, నర్తనశాల, పూజాఫలం, బొబ్బిలియుద్ధం, రాముడు- భీముడు, భక్త ప్రహ్లాద వంటి ఎన్నో సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఉర్రూతలూగించి ఎన్నో అద్భుతాలు సృష్టించిన అలనాటి అందాల తార.. 50 ఏళ్ల క్రితం పెళ్లిచేసుకుని ఇండస్ట్రీకి దూరంగా ఉన్నారు. అప్పట్లో ఎన్టీఆర్‌తో సుమారు 15 సినిమాలకు పైగా తనునటించి సినీ ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు.. 50 ఏళ్ల తర్వాత మళ్లీ మొదటిసారిగా ఆంధ్రా ప్యారిస్ తెనాలిలో జరుగుతున్న నటుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా తాజాగా తెనాలిలో ఆమెకు అవార్డు అందజేశారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ఆమెను వ్యక్తిగతంగా కలిసి అభినందనలు తెలపాలని బాలకృష్ణ భావించారు. అందులో భాగంగా సినీ ప్రముఖుల సమక్షంలో నందమూరి బాలకృష్ణ ఎఫ్ఎన్‌సిసిలో ఆమెకు గౌరవ సత్కారం చేశారు. అనంతరం బాలయ్య మాట్లాడారు.. శకపురుషుడి శతాబ్ది పురస్కార గ్రహీత ఎల్.విజయలక్ష్మి గారికి శిరస్సు వంచి వందనాలు సమర్పిస్తున్నానని అన్నారు. 60వ దశకంలో చలనచిత్ర పరిశ్రమను ముందుకు నడిపిన అతిరథులు నిర్మించిన చిత్రాల్లో ఆమె నటనా ప్రయాణాన్ని కొనసాగించా రన్నారు.. ఈ సందర్భంగా ఆ అధినేతలు సురేష్ బాబు, తమ్మారెడ్డి, పరుచూరి గోపాలకృష్ణ, బసిరెడ్డివంటి వారికి ధన్య వాదాలు అన్నారు. అసలు శకపురుషుడి శతాబ్ది ఉత్సవాలకు అంకురార్పణ చేసింది కొమ్మినేని వెంకటేశ్వ రరావు, బుర్రా సాయి మాధవ్, ఆలపాటి రాజా, వైవిఎస్ చౌదరి వంటి వారు ముం దుండి నడిపారని అన్నారు..తనని గౌరవాధ్యక్షుడిగా పెట్టి తెనాలిలో పలు కార్యక్రమాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. సినిమాలేకాక ఆటు రాజకీయ, ప్రజా సేవ రంగంలో కూడ సేవలు చేసిన వారిని సత్కరించకునే మహత్కర కార్యక్రమం అన్నారు. అందులో భాగంగా విజయ లక్ష్మి గారికి ఇవ్వటం జరిగిందన్నారు. చరిత్ర పుటల్లోకి వెళజతే ఎర్నాకుళంలో పుట్టి నాట్యం నేర్చుకుని 59 నుంచి 69 వరకు పదేళ్ల సుదర్ఘీ ప్రయాణం సినిమారంగంలో చేశారన్నారు. వందకు పైగా నటిస్తూ అందులో 60కి పైగా నాన్నగారితో నటించారన్నారు. నాట్యంలో పలువురు నటీమణులు ఉన్నా ఎల్.విజయలక్ష్మిగారు కూచిపూడి, భరతనాట్య, కథాకళి, జావలి, వంటి ఎన్నో నాట్యాలు ప్రదర్శించా రన్నారు. అలా కళామతల్లి సేవ చేశారన్నారు. ఆమె నాన్నగారిని స్ఫూర్తిగా తీసుకుని అమెరికా వెళ్లి సిఎ చదివి వర్జీనియా యూనివర్సిటీలో బడ్జెట్ మేనేజర్‌గా ఉండటం చాలా విశేషం అన్నారు. ఆమె మహిళా సాధికారికతకు ప్రతీక అన్నారు. ఆమె ఎక్కిన మెట్లును భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. ఎల్.విజయలక్ష్మి మాట్లాడుతూ, ఎంతో అభిమానంతో తనను పిలిచి గౌరవించటం చూస్తుంటే కళ్లు చెమర్తున్నాయన్నారు. మీరంతా చాలా దయతో, ప్రేమతో నన్ను ఇక్కడికి రప్పించినందుకు బాలకృష్ణగారికి ఇతరులకు ధన్యవాదలు అన్నారు. కార్యక్రమంలో డి.సురేష్‌బాబు, తమ్మారెడ్డి భరధ్వాజ, వైవిఎస్ చౌదరి, పరుచూరి గోపాలకృష్ణ, కాజ సూర్యనారాయణ, ప్రసన్నకుమార్ , బసిరెడ్డి , రామసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 'యశోద'లో యాక్షన్ రియలిస్టిక్‌గా ఉంటుంది

## సమంత ఎపుడూ బెస్ట్ ఇవ్వటానికి ప్రయత్నిస్తారు..

**-యాక్షన్ కొరియోగ్రాఫర్ యానిక్ బెన్**

సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా 'యశోద'.. ఇందులో వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్ర చేశారు. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. హరి,హరీష్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో దేశంలోని అన్ని ప్రాంతాల ప్రేక్షకులనుంచి ప్రశంసలు లభిస్తున్నాయి.. ఈ



సినిమా ట్రైలర్ అంచనాలు పెంచేసింది.. నవంబర్ 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది..ఈ సినిమాలో డూప్ లేకుండా సమంత యాక్షన్ సీన్స్ చేశారు. కాగా మంగళవారం సీన్స్ మేకింగ్ వీడియోను విడుదల చేశారు.. సమంత డెడికేషన్, సినిఆమలో యాక్షన్ సీన్స్ గురించి ఆ వీడియోల యూనిక్ బెన్ మాట్లాడారు. యశోద యాక్షన్ కొరియోగ్రాఫర్లలో ఒకరైన యానిక్ బెన్ మాట్లాడుతూ, నేనెపుడూ యాక్టర్ సేఫ్‌గా ఉండేలా చూసుకుంటాను.. వాళ్లకు యాక్షన్ కొరియోగ్రఫీ పర్ఫెక్ట్‌గా తెలియాలి.. అందుకని, ముందుగా స్టంట్ పెర్ఫార్మర్లతో ఫైట్ కంపోజిషన్ చూపిస్తాం.. నటీనటులకు ట్రైనింగ్ ఇస్తాం.. అందువల్ల వాళ్లకు టైమింగ్ తెలుస్తుంది.. ఆ తర్వాత ఫైట్ తీస్తాం.. సమంత చాలా డెడికేషన్‌గా షూటింగ్ చేస్తారు.. ప్రతిసారి తన బెస్ట్ ఇవ్వటానికి ప్రయత్నిస్తారు. యాక్షన్ డైరెక్టర్‌న కోరుకునేఇద అదే కదా... అందుకని, ఆమెతో షూటింగ్ చేయటం బావుంటుంది.. యాక్షన్ ఎపుడూ రియల్‌గా ఉండటం నాకు ఇష్టం.. యశోదలో స్టంట్స్ కూడ రియల్‌గా ఉంటాయి.. రియల్ లైఫ్‌లో ఎలా జరుగుతుందో.. యశోదలో యాక్షన్ కూడ అలాగే రియలిస్టిక్‌గా ఉంటుంది..కిక్ బాక్సింగ్, జూడో, మిక్స్ మార్షల్ ఆర్ట్స్, యశోద యాక్షన్ సీన్స్‌లో ఉంటాయన్నారు. ద. ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్‌సిరీస్‌కు యానిక్



బెన్ వర్క్‌చేశారు. అందులో యాక్షన్ సీన్స్‌కు ఆయన డైరెక్షన్ చేశారు.. సమంతతో యశోద ఆయనకు సెకండ్ ప్రాజెక్టు హాలీవుడ్‌లో క్రిస్టోఫర్ నోలన్ సినిమాలకు కూడ ఆయనే వర్క్‌చేశారు. కాగా యశోద చిత్రానికి సంబంధించి ఉన్ని ముకుందన్, రావురమేష్, మురళీ శర్మ, సంపత్‌రాజ్, శత్రు, మధురిమ, కల్పికా గణేష్, దివ్య శ్రీపాద, ప్రియాంకా శర్మ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

# 'హిట్ వెర్సె'ను పరిచయం చేసిన డైరెక్టర్ శైలేష్ కొలను



గూఢచారి, ఎవరు వంటి వైవిధ్యమైన చిత్రాల్లో హీరోగా మెప్పించి మేజర్ చిత్రంతో పాన్‌ఇండియా రేంజ్‌లో తనదైన గుర్తింపు తెచ్చుకున్న హీరో అడివి శేష్.. ఆయన హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ హిట్ 2.. ఈచిత్రానికి మొదటి భాగంగా వచ్చిన హిట్ సినిమా ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు హిట్2 చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుం టోంది..మీనాక్షి చౌదరి ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై నాని,ప్రశాంతి త్రిపురనేని ఈసినిమాను నిర్మించారు.. హుజట్ యూనివర్స్ పరిచయం చేయటం హిట్ వెర్సె అని మేకర్స్ పరిచయం చేయటం అందరినీ ఎంతో సంతోష పెడుతోంది.. తాజాగా హిట్ వెర్సె అనే వీడియోతో దర్శకుడు శైలేష్ కొలను అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ వీడియోతో డైరెక్టర్ హిట్ ప్రపంచాన్ని అందరికీ పరిచయం చేశారు. కెడి పాత్రలో అడివిశేష్, చాలా కూల్ కాప్‌గా ఎలా ఉంటాడో ఎలివేట్ చేశారు. థ్రిల్, యాక్షన్, ఫన్ వంటివి కూడ ఈసినిమాలో ఎక్కువగా ఉంటాయని చెప్పారు.. ఇందులో హిట్ 1, హిట్ 2 మధ్య రిలేష్ ఉందని కూడ రివీల్ చేశారు. ఈ ప్రపంచంలో పెద్ద సంఖ్యలో డెవలప్ అవుతుందని తెలిపారు.చివరగా కూల్ కాష్ రోల్‌లోఅడివి శేష్ ఎంట్రీ ఆశ్చర్యంతో స్టన్ అయ్యారు. మూవీ టీజర్ డేట్‌ను నవంబర్ 3న రిలీజ్ చేయబోతున్నట్టు అనౌన్స్‌చేశారు. ఈ టీజర్‌ను బ్యాంగ్‌తో మేకర్స్ పూర్తిచేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం డిసెంబర్ 2న గ్రాండ్‌గా విడుదల కానుంది.




# 'ఆకాశం' ఫీల్ గుడ్ మూవీ

అశోక్ సెల్వన్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మితమవుతున్న చిత్రం ఆకాశం.. ఈచిత్రం నీదాం ఒరు వానమ్‌గా తమిళంలో నవంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ వయాకామ్18, రైజ్ ఈస్ట్ బ్యానర్లపై ఆర్ఎ కార్తీక్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రంలో రీతూవర్మ, అపర్ణ , బాలమురళి, శివాత్మిక రాజశేఖర్ హీరోయిన్లుగానటిస్తున్నారు. ఈసందర్భంగా



యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. హీచో అశోక్ సెల్వన్ మాట్లాడుతూ, తాను ఇంతకు ముందు నిన్నలా నిన్నలా సినిమాతో తెలుగుప్రేక్షకులకు ముందుకు వస్తే.. నన్నెంతో ఆదరించారన్నారు. ఇపుడు ఆకాశం సినిమాతో మరోసారిప్రేక్షకుల ముందుకు వస్తున్నానని అన్నారు.. ఇదొక మంచి ఫీల్ గుడ్ మూవీ అన్నారు.దీన్ని కూడ తెలుగుప్రేక్షకులు ఆదరిస్తారని భావిస్తున్నానని అన్నారు. మీ ప్రేమాభిమానులు ఎప్పటికీ కావాలన్నారు. మంచి కథతో ఈచిత్రం రాబోతోందన్నారు. దర్శకుడు ఆర్‌కె కార్తీక్ మాట్లాడుతూ, నేను తెలుగు సినిమాతో డైరెక్టర్‌గా డెబ్యూ చేయాలనుకున్నానని, అది ఆకాశం సినిమాతో కుదిరిందన్నారు. లవ్, ఎమోషన్స్ ఉన్న మంచి ఫీల్ గుడ్ మూవీ కథ అన్నారు. ఈసినిమా చూస్తే మీరు ప్రేమలో పడతారని అన్నారు. అందరి సహకారం కావాలన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ శివాత్మిక , సాగర్, రీతూవర్మ తదితరులు మాట్లాడారు.. నవంబర్ 4న ఈచిత్రం ప్రేక్షకులముందుకు తీసుకురావటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'ఇన్‌సెక్యూర్'.. విడుదలకు రెడీ



ఆర్కాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రంజిత్ కోడిప్యాక సమర్పణలో సిహెచ్ క్రాంతి కిరణ్ సహకారంతో అదిరే అభి (అభినవ కృష్ణ), అమీక్షా పవార్, ప్రగ్య నాయక్, సోనాక్షి వర్మ, హీరో హీరోయిన్లుగా సత్యనారాయణ ఏకారి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఇన్ సెక్యూర్... నవంబర్ 11న విడుదలకానుంది.. ఈసందర్భంగా దర్శక,నిర్మాత సత్యనారాయణ ఏకారి మాట్లాడారు.. తప్పు చేసి డబ్బు హోదాను అడ్డుపెట్టుకని చట్టం నుంచి ఎలాగైనా తప్పించుకోవచ్చు..అనే చెడు ఆలోచనను దూరం చేసే ప్రయత్నంగా ఇన్ సెక్యూర్ మూవీని నిర్మించామన్నారు.. ఈచిత్రంలో కీలక పోలీసు పాత్రలో సీతారామం ఫేమ్ మధు నంబియర్ నటించారన్నారు. ప్రముఖ ప్రొడ్యూ సర్ రాజేష్ నాయుడు కీలక పాత్రలో నటించారన్నారు.. నవంబర్ 11న ఈచిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.

# 'అలిపిరికి అల్లంత దూరంలో'..

కాస్కేడ్ పిక్చర్స్ పతాకంపై వై.రమేష్ డబ్బుగొట్టు, రెడ్డి రాజేంద్ర పి. నిర్మిస్తున్న చిత్రం అలిపిరికి అల్లంత దూరంలో.. స్టార్ డైరెక్టర్ నందిని రెడ్డి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన ఆనంద్.జె ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యూనిక్ రాబరీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.. అలాగే మా తిరుపతి పాట సెన్సేషనల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ప్రమోషనల్ మెటీరియసన మంచి బజ్‌ను క్రియేట్ చేసింది.. ఈచిత్రం విడుదల తేదీ ఖరారైంది.. నవంబర్ 18న ఈచిత్రం థియేటర్లలో విడుదలకానుంది.. ఈ మేరకు నిర్మాతలు రూపొందించిన రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు. వింటేజ్ డేస్‌ను గుర్తుకు తెస్తూ, దండోరా వేయించటం అలరిస్తోంది.. తిరుపతి నేపథ్యంలో వస్తున్న ఈచిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. నూతన దర్శకుడు ఆనంద్ తన తొలి సినిమాతోనే తనకంటూ ఒక ప్రత్యేక మార్క్ చూపించబోతున్నారని ప్రమోషనల్ మెటీరియల్ చూస్తే అర్థమవుతుంది.. నూతన నటీనటులతో నిర్మిస్తున్న ఈచిత్రంలో రావణ్ నిట్టూరి, శ్రీ నిఖిత అలంకృత షా, బొమ్మకంటి రవీందర్, అమృతవర్షిణి సోమిశెట్టి, లహరి గుడివాడ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఫణికల్యాణ్ సంగీతం అందిస్తున్నారు..



# హీరో ఆదిత్య ఓం: గ్రామీణ ప్రాంతాల్లో అంబులెన్స్ సేవలు



తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో నటించి వెండితెరపై హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు హీరో ఆదిత్య ఓం.. దర్శకుడిగా కూడ తనదైన ముద్ర వేసుకుంటున్న ఆయన సేవారంగంలోకూడ తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారు.. పలుసేవా కార్యక్రమాల ద్వారా ఆయన ఇప్పటికే ఎంతో మందికి మంచి చేశారు.. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చేరుపల్లిలోని ఐదు గ్రామాలను దత్తత తీసుకని దాదాపు 500 మందికి సహాయం చేశారు. తాజాగా కొత్తగూడెం జిల్లా, తాండూరులోని చెరుపల్లి , కొత్తపల్లి పరిసర గ్రామాలకు అంబులెన్స్ సేవలను అందించటానికి తనవంతు కృషిచేశారు.. అక్కడి గిరిజన గ్రామాల్లో చాలాకాలంగా పనిచేస్తున్న ఆదిత్య ఓం కోవిడ్ సమయంలో అంబులెన్స్ సేవలను లేకపోవటం , ఆ ప్రాంతంలో పాముకాటు కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోవటం చూసిచలించారు. దీంతో అక్కడ పేరుగాంచిన రోటరీ క్లబ్ మరియు దానికి సంబంధించిన స్థానిక సంస్థల ఆర్థికసాయంతో ఈ ప్రాంతాలకు




అంబులెన్స్ సేవలనుఅందించగలిగారు.. తన స్నేహితులు, స్వచ్ఛంద సంస్థలు అందించిన సహాయం మరియు స్థాని ప్రజల అవగాహన కారణంగా ఇది సాధ్యమైందన్నారు. ఈ గొప్ప పని వల్ల చాలా మంది ప్రాణాలు రక్షించబడతాయన్నాయని అన్నారు.

# వయసును దాచే.. సీతాఫలం



- సీతాఫలంలో ప్రొటీన్లు, ఖనిజాలు, విటమిన్లు, పీచు, పిండిపదార్థాలు, పొటాషియం, సోడియం, ఐరన్‌లు ఉన్నందున మంచి పోషకాహారం.
- ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.
- ఇందులో దండిగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని సూక్ష్మక్రిములతో పోరాడతాయి. రిటోఫ్లేవిన్ నోటిపూత రానీయదు.
- గుండెజబ్బులను నివారిస్తుంది. కంటిచూపును మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. వాపును తగ్గిస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది.
- ఇందులోని యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్లను, ట్యూమర్లను నిరోధిస్తే, మెగ్నీషియం శరీరంలో నీటిని సమంగా ఉంచుతంఉది. దానివల్ల కీళ్ల వద్ద ఆమ్మాల ఉత్పత్తిని నిరోధించినట్లవుతుంది.
- ఈ పండ్లలోని బి-కాంప్లెక్స్ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. విసుగు, యాంగ్జయిటీ, ఒత్తిడి, టెన్షన్, డిప్రెషన్‌ల బారి నుంచి కాపాడుతూ ఉత్సాహంగా ఉంచుతుంది.
- సీతాఫలం తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ముడతలు పడదు, మృదుత్వం, నునుపుదనం వస్తాయి. యాంటీ ఏజెనింగ్ క్రీమ్‌లా పని చేస్తుందంటే అతిశయోక్తి కాదు. కురులు దృఢంగా, పట్టుకుచ్చులా ఉంటాయి.
- రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గకుండా చేస్తుంది. మధుమేహం ఉన్నవారు కూడా తగిన మోతాదులో ఈ పండు తొనిచ్చు. జలుబు, దగ్గు ఉంటే మాత్రం దీనికి దూరంగా ఉండటం మంచిది. ❑

# రైతులకు, గ్రామీణులకు ఉపాధి కల్పిస్తూ..

**తన కూతురి అనారోగ్యానికి కారణం కల్తీ పాలని తెలుసుకుంది. పాపకు స్వచ్ఛమైన పాలను అందించాలనుకుంది. కానీ ఆమెలోని తల్లి మనసు అక్కడితో ఆగలేదు. నా కూతురు సరే మిగిలిన పసిపిల్లలు అనుకుంది. ఆమెలోని తల్లి మనసు అక్కడితో ఆగలేదు. . అదే ఆమెను వ్యాపారవేత్తగా మార్చింది. నాలుగేళ్ల లో కోట్ల వార్షిదాయాన్ని అందుకునే స్థాయికి చేర్చింది. పైగా ఎందరో రైతులకు, గ్రామీణులకు ఉపాధినీ కల్పిస్తున్న రూపాలీ కకాడే స్ఫూర్తి తెలుసుకుందాం..**



రూపాలీకో పాప పుట్టినప్పుడు బాగానే ఉన్నా అయిదేళ్లు వచ్చేసరికి నిత్యం ఏదోక అనారోగ్యమే తనకి ఎన్ని ఆసుపత్రులు తిరిగినా శ్వాశ్వత పరిష్కారం మాత్రం దొరక లేదు. ఎన్నో పరీక్షల తర్వాత పాలలో కల్తీ వల్ల ఆ చిన్నారి అలర్జీలకు గురువుతోందని చెప్పారు. దాంతో బయట పాలు మానేసింది రూపాలి. కానీ పాలు, వాటి ఉత్పత్తుల పోషకాలు పిల్లలకు చాలా కదా. మరి పాపకు పోషకాలెలా? అర్థం కాలేదు. తామే ఆవులను కొంటే అని ఆలోచించింద. దాన్నే స్టార్టప్ ప్రారంభించాలని, భర్తను తోడు తీసుకుని సొంతూరు పుణెలో కొందరు రైతులను కలుసుకొంది. వారి నుంచి లాబ్ కాందార్ జాతి ఆవులు 10 కొంది. ఉన్న కొద్ది పాటి సొంత స్థలంలో చిన్న డైరీఫాం ఊనాకసటే చేసింది. ఆ పాలను పాపకు అలవాటు చేసింది. పసిపిల్లలు ఉన్న స్నేహితులకు, తెలిసిన కుటుంబాలకూ పంపిణీ చేసేది. పాలను తీసిన వెంటనే చిల్లర్స్ లో

4

డిగ్రీల సెల్సియస్‌లో భద్రపరిచి, మరుసటి రోజుకల్లా పంపిణీ చేయడం పాల ఉత్పత్తుల ను వెంటనే విక్రయించ డం మొదలుపెట్టారు. అలా 2018లో 'ట్రూలీ దేశ' ప్రారంభమయింది.

**100కు పెరిగి...** తర్వాత రూపాలీ హెల్త్‌కేర్ అండ్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ తయారీ ప్రారంభించింది. నెయ్యి, వెన్న, పనీర్ వంటి తాజా పాల ఉత్పత్తులకు మంచి స్పందన వచ్చేది. దాంతో మావల్ తాలూకాలో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు చేశాం ఉంటుంది రూపాలీ. 'ఏడాదికే ఆర్డర్లు పెరిగాయి. రసాయనరహితంగా స్వచ్ఛమైన, తాజా పాల రుచి వినియోగదారులను పెంచింది. రెండో ఏడాదికల్లా కుల్ఫాడ్ దహీ, పెరుగు, మజ్జిగ, కోవా, పనీర్ వంటి ఉత్పత్తులనూ చేర్చాం. పాలను తీసిన 24 గంటల్లోపు వినియోగదారుడికి అందిస్తాం. 10తో మొదలుపెట్టి ఈ నాలుగేళ్లలో 100కు పైగా ఆవులను కొన్నాం. 60 మంది స్థానిక రైతులతోనూ అనుసందానమయ్యాం. వారి సాయంతో గోమూత్రం, పేడ సేకరించి, సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నాం. వీటి లాభాల్లో రైతులనూ భాగస్వాములను చేస్తున్నాం. వారి భూముల్లో సేంద్రియ పంటలను పండించేలా చేయూతనందిస్తున్నాం. బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుతో రోజూ 15 క్యూబిక్ మీటర్ల గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నాం. దీన్ని రైతుల కుటుంబాలు వాడుకుంటున్నాయి' అని చెప్పుకొస్తున్న రూపాలీ ఇప్పుడు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తోంది. తన సంస్థ వార్షికాదాయం రూ.2.71 కోట్లు. త్వరలో పాలతో ఐస్‌క్రీంలు తదితర కొత్త ఉత్పత్తులను తీసొకొచ్చే పనిలో ఉంది వీటన్నింటికన్నా మా ఉత్పత్తులు వాడే పిల్లల ఆరోగ్యాలే నాకు ఎక్కువ సంతోషాన్ని సాయి అంటారు తను.



# సానుకూల పెంపకం మెరుగు..

**సానుకూల పెంపకమే పిల్లల ఎదుగుదలకు, వారు భవిష్యత్తులో పురోభివృద్ధి దిశగా అడుగులేయడానికి ఉపయోగపడిందని ఓ అధ్యయనం ద్వారా తెలిసింది. వారి పెంపకంలో ప్రధానంగా నాలుగు రకాలు కనిపించాయి. మీదే రకమో చూడండి..**

**అధికార పూర్వకం..** ఈ తరహా పెంపకంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా ఉంటూ తాము పెట్టిన నియమాలను శివసావహంచేలా చేస్తున్నారు. ఎదురు ప్రశ్నించడానికి తల్లిదండ్రులు అనుమతించరు. పిల్లల వల్ల పొరపాటు జరిగితే శిక్షించడానికి కూడా వెనుకాడరు. దీంతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం కొరవడటం, ఆందోళన, ఒత్తిడి, భయం వంటివి ఎక్కువగా కనిపించాయి.



**అదో లోకం...** పిల్లలతో అతితక్కువ కమ్యూనికేషన్, వారి జీవనశైలితో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు బాధతారహితంగా ఉంటారు. ఈ పెంపకంలో పెరిగిన పిల్లలు ఎదుటి వారి భావోద్వేగాలకు ప్రతిస్పందించడంలో వెనకబడ్డారు. ఆందోళన, ఒత్తిడితో కనిపించారు. ఎదుటి వారిని ప్రేమించలేక పోవడంతోపాటు అనవరస ద్వేషాన్ని పెంచుకొని హింసకి కూడా వెనుకాడని ప్రమాదకరమైన స్వభావం ఈ పిల్లల్లో కనిపించింది.

**మితి మీరిన స్వేచ్ఛ..** పిల్లలు అడిగిన వాటన్నింటికీ అనుమతివ్వడం, క్రమశిక్షణ, నియమాలు లేకుండా పెంచడం కనిపించింది. పిల్లలతో తమకెటువంటి సంఘర్షణ ఎదురు కాకూడదని తల్లిదండ్రులు భావించారు. వారిపై నమ్మకతోపాటు ఎదురయ్యే అనుభవాలతో వారే పాఠాలు నేర్చుకుంటారనే ఉద్దేశంతో స్వేచ్ఛనిచ్చారు పిల్లల ప్రవర్తనలో చెడు కనిపిచినా హద్దులు గీయలేదు. ప్రతికూల పరిణామాలెదురైనా నిర్లక్ష్యంగా వ్యవహరిచారు. ఇలా పెరిగిన పిల్లల్లో ఆలోచన లేకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం, నియమాలను, హద్దులను అంగీకరించక పోవడం, దూకుడు స్వభావం అలవాటై పోయాయి.

**సానుకూల ధోరణి...** ముఖ్యమైన అంశాల్లో మాత్రమే చిన్నారులకు నియమాలు, నిబంధనలు విధించారు. భవిష్యత్తులో అవి ఎలా ఉపయోగపడతాయో సున్నితంగా అవగాహన కలిగించి, ఇష్ట పూర్వకంగా పాటించేలా చేశారు. సమయ పాలన విలువ తెలిసేలా చేశారు. వారికి ఎక్కవ సమయాన్ని కేటాయించడం వారు చెప్పేది వినడంతో పాటు, వారి భావోద్వేగాలకు స్పందించారు. పొరపాటు జరిగినప్పుడు మరోసారి అలా కాకుండా అవగాహన కలిగించారు. సొంత నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించారు. ఇవన్నీ వారిలో అందరిపట్ల గౌరవ మర్యాదలు, ప్రేమ వంటివి కలిగేలా చేశాయి. ❑

# అగరొత్తులతో లాభాలు..

**అగరొత్తు లేని ఇల్లుండవు కదూ! దేవడి మందిరంలనే కాదు తాజాదనం కోసమూ అగరొత్తులు వెలిగించుకుంటాం. వాటితో ఎన్నెన్ని లాభాలు ఒనగూరుతాయంటే..**




- అగరొత్తుల పరిమళం అశాంతని పోగొడుతుంది. అలజడి తగ్గించి ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. వాతావరణంలో ఉన్న కాలుష్యాలు హరిస్తాయి. స్వచ్ఛత చేకూరుతుంది.
- ప్రశాంతతను చేకూర్చడంలో అగరొత్తులు అద్భుతంగా పనిచేస్తాయి. శారీరక బడలిక, మానసిక అశాంతి లేదా ఆందోళనలు తొలగించి సేద తీరుస్తాయి. నిద్రలేమితో బాధపడే వారు స్లీపింగ్ పిల్స్ బదులు పడక గదిలో రెండు అగరొత్తులు వెలిగించుకుంటే సహజమైన మత్తు ఆవరించి హాయిగా నిద్రుతుంది.
- ఇందులో ఉన్న యాంటీబ్యాక్టీరియల్ గుణాలతో క్రిమి కీటకాలు నశిస్తాయి. దుర్గంధాలను తరమడంలోనూ ఉపయోగపడతాయి. బోస్వెల్లిక్ యాసిడ్ రక్తసరఫరా సాఫీగా సాగేట్టు చూస్తుంది. శరీరం దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది.
- ఆయుర్వేదంలో పరిమళ చికిత్స (అరోమా థెరపీ) ఉంది. మల్లె, గులాబీ, చందనం లాంటి అగరొత్తుల పరిమాళాలతో గుండె జబ్బులతో సహా అనేక వ్యాధులూ, ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం కలుగుతుంది. ముఖ్యంగా తలనొప్పి, మైగ్రేన్‌కు ఇది గొప్ప చికిత్స మానసిక రుగ్మతలను నయం చేయడంలోనూ ఉపయోగపడతాయి.
- వర్షాకాలంలో ముంజువాసన వస్తోందనో, అతథులు వస్తున్నారనో రూమ్ ఫ్రెషనర్ స్ప్రే చేయడం సాధారణం. అవి రసాయనభరితాలు. అగరొత్తులు వెలిగిస్తే సహజ సుగంధాలు వెదజల్లుతాయి.
- ధ్యానం చేసేటప్పుడు శ్వాసమీద మనసు కేంద్రీకరించలేకపోతే అగరొత్తులు వెలిగిస్తే ఫలితం ఉంటుంది. చుట్టూ ఆహ్లాదం పరుచుకుంటుంది. మెడిటేషన్ సెంటర్లలో నెగెటివ్ ఎనర్జీ పోగొట్టేందుకు అగర్‌బత్తీలు వెలిగించడం తెలిసిందే.
- అగరొత్తుల సుగంధాలతో ఏకాగ్రత, సృజనాత్మకత పెంపొందడమే కాదు, దాతృత్వ, ఔదార్య గుణాలు అలవడతాయని, మంత్రముగ్ధ లైనట్లు ఆనందిస్తారని అధ్యయనాలు నిరూపించాయి. ❑

# బొప్పాయి హాల్వా

బొప్పాయి-1 (1 కేజి),
మొక్కజొన్న పిండి,
మైదాపిండి-పావు కప్పు చొప్పున
పంచదార- ముప్పావు కప్పు,
చిక్కటి పాలు- 2 కప్పులు
నెయ్యి-6 టేబుల్ స్పూన్ల పైనే, కొబ్బరి తురుము- గార్నిష్ కోసం.

**తయారీ విధానం :** ముందుగా బొప్పాయి తొక్క, లోపల గింజలు తీసి.. మెత్తగా మిక్సీ పట్టుకుని ఒక బౌల్‌లోకి తీసుకోవాలి. దానిలో మొక్కజొన్నపిండి, మైదాపిండి, పంచదార, చిక్కటి పాలు పోసుకుని బాగా కలపాలి.




పంచదార కరిగేంత వరకూ కలిపి.. కళ్ళాయిలో పోసుకుని..చిన్న వంట మీద.. ఆ మిశ్రమాన్ని గరిటెతో కలుపుతూ ఉండాలి దగ్గరపడేంత వరకూ. మధ్య మధ్యలో ఒక టేబుల్ స్పూన్ చొప్పున నెయ్యి వేస్తూ ఉండాలి. దగ్గర పడిన తర్వాత మిగిలిన నెయ్యి మొత్తం వేసుకుని, బాగా కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి.ఒక బౌల్‌కి నెయ్యిరాసి అందులో ఈ మిశ్రమాన్ని వేసుకుని చల్లారనివ్వాలి. అప్పై నచ్చిన షేప్‌లో ముక్కలు కట్ చేసుకుని కొబ్బరి తురుముతో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❑

# జుట్టుకి ఈ జాగ్రత్తలు పాటిస్తున్నారా?

బయట దొరికే కొన్ని షాంపూలు అందరికీ పడకపోవచ్చు. ఎలాంటి సందర్భాల్లో జుట్టు డ్యామేజ్ అయ్యే ఆస్కారం లేకపోలేదు. చివర్లు చిట్లపోవడం, జుట్టు పొడిబారిపోవడం, వెంట్రుకలు రాలిపోవడం.. మొదలైన సమస్యలు ఎదురవచ్చు. ఈ క్రమంలో ఇంట్లోనే సహజసిద్ధమైన పదార్థాలతో షాంపూ తయారుచేసుకుని వాడితే కొంతవరకు ఫలితం ఉండచ్చుంటున్నారు నిపుణులు.

**ఇందుకోసం...** డిస్టిల్డ్ వాటర్-అరకప్పు, లిక్విడ్ క్యాస్టైల్ సోప్-బాటిల్‌లో సగం మోతారులో తీసుకోవాలి. కలబంద గుజ్జు-అరకప్పు, విటమిన్ ఇ నూనె - 10 చుక్కలు, వెజిటబుల్ గ్లిజరిన్-2 టీస్పూన్లు, ఏదైనా అత్యవసర నూనె-కొన్ని చుక్కలు
వీటన్నింటినీ ఒక బాటిల్‌లోకి తీసుకొని బాగా కలిసేంత వరకు షేక్ చేయాలి. ఇలా తయారుచేసుకున్న షాంపూను తలస్నానం చేసే



ముందు జుట్టుపై మర్దన చేసుకొని కొన్ని నిమిషాలపాటు అలాగే ఉంచుకోవాలి. ఆపై చల్లటి నీటితో తలస్నానం చేయాలి. ఈ సహజసిద్ధమైన షాంపూ డ్యామేజ్ అయిన జుట్టును రిపేర్ చేయడంతో పాటు జుట్టు ఆరోగ్యాన్ని పెంచుతుందని సూచిస్తున్నారు నిపుణులు.

**ఈ చిట్కాల ద్వారా..** ఇదే విధంగా వివిధ కారణాల వల్ల జుట్టు డ్యామేజ్ అయినప్పుడు ఇంట్లోనే కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా పరిష్కారం పొందవచ్చు.

- జుట్టును కర్లీగా, స్ట్రెయిట్‌గా చేసుకోవడానికి వాడే హెయిర్‌స్టైలింగ్ టూల్స్ వల్ల వేడి ఉత్పత్తవడం కారణంగా కూడా జుట్టు డ్యామేజ్ అయ్యే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భాల్లో జుట్టు తత్వాన్ని బట్ట నాణ్యమైన హెయిర్ సీరమ్ వాడచ్చు. వేడి వల్ల డ్యామేజ్ అయిన జుట్టును తిరిగి రిపేర్ చేసుకోవచ్చు. అయితే ఈ విషయంలో సౌందర్య నిపుణుల సలహాలు తీసుకోవడం మంచిది.
- రోజువారీ తీసుకునే ఆహారంతో కూడా డ్యామేజ్ అయిన జుట్టును తిరిగి రిపేర్ చేసుకోవచ్చు. ఈ క్రమంలో సీజనల్ పండ్లు, ఆకుకూరలు, ఆకుపచ్చటి కాయగూరలు, ఉసిరి.. వంటివి క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది.
- జుట్టు డ్యామేజ్ కాకుండా ఉండాలంటే సాధ్యమైనంతవరకు వేడి ఉత్పత్తుల్ని వాడక పోవడమే మంచిదంటున్నారు నిపుణులు. ఒకవేళ వాడాల్సి వస్తే.. వెంట్రుకలు పాడవకుండా ముందుగా సన్‌స్క్రీన్ హెయిర్ స్ప్రే, హెయిర్ జెల్.. వంటివి రాసుకోవాలని సూచిస్తున్నారు. మరో ముఖ్య విషయం ఏంటంటే.. జుట్టు ఆరోగ్యం కోసం వాడే ఉత్పత్తుల విషయంలో ఎలాంటి సందేహాలున్నా, ఏ జుట్టు తత్వానికి ఎలాంటి ఉత్పత్తుఉ వాడాలో తెలియకపోయినా నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ❑

## చెలి చిట్కా

రోజూ వాడే వంటనూనె డబ్బాలో పొట్టుతీసిన రెండు మూడు వెల్లుల్లిరెబ్బలు వేస్తే మంచి వాసన వస్తుంది.



# చామంతి నిరంతరం..

**నర్సరీలో చామంతి మొక్కను చూసిన వెంటనే మనసు పారేసుకోవడం సహజం. అక్కడి నుంచి ఇంటికి తెచ్చుకునే తొట్టెలో కొమ్మలు కనపడనంతగా మొగ్గలుంటాయి. అవన్నీ పూలైన తర్వాత మొక్క మరోసారి మెగ్గతొడగదు. అలా కాకుండా నిరంతరం చామంతి పూయాలంటే నిపుణులు కొన్ని చిట్కాలు చెబుతున్నారు.**

మొక్కను తెచ్చిన వెంటనే పెద్ద తొట్టెలోకి ముందుగా మార్చుకోవాలి. ఒక పెద్ద తొట్టెలో 50 శాతం ఎర్రమట్టి, 25 శ్శాతం చొప్పున కోకోపిట్, పేడ , కప్పు ఇసుకను బాగా కలిపి దానికి కొంచెం వేప పిండి కలపాలి. ఇందులో నర్సరీ నుంచి తెచ్చిన మొక్కను నాటితే చాలు. ఆరోగ్యంగా పెరుగుతుంది. మరిన్ని కొమ్మలు వస్తాయి. లేదంటే తెచ్చినప్పుడు మొక్కకు ఉన్న మొగ్గలు మాత్రమే పూలవుతాయి. ఆ తర్వాత మొక్క వడలిపోయినట్లు అవుతుంది. మార్చుకునే తొట్టెకు ఆదనపు నీరు బయటకు వెళ్లడానికి రంధ్రాలు ఏర్పాటు చేసుకోవాలి. లేదంటే నీరెక్కువై మొక్క త్వరగా చనిపోతుంది. తొట్టెను రోజంతా ఎండలో ఉంచితేనే చామంతి మొక్క ఎదుగుదల బాగుంటుంది. ఉదయం లేదా సాయంత్రం తొట్టెలోని మట్టి తడిగా ఉందా లేదా గుర్తించి నీటిని అందించాలి.

**ఎరువులు...** మొక్కలు మొగ్గ తొడగక ముందు మాత్రమే ఎరువులు వేయాలి. మొగ్గలు వచ్చిన తర్వాత ఎరువులను ఆపేయడం మంచిది. లేదంటే మొక్క ఎదుగుతూనే ఉంటుంది తప్ప. మొగ్గ తొడగడం ఆలస్యమవుతుంది. ఎండిన ఆరటి తొక్కలు, కోడిగడ్డు పెంకులను మిక్సీలో వేసి మెత్తని పొడిగా చేయాలి. దీన్ని వారానికొకసారి మొక్క మొదట్లో వేస్తే సేంద్రియ ఎరువుగా పని చేసి పూలెక్కువగా పూస్తాయి. మొక్క ఆరోగ్యంగా ఎదుగుతుంది. ఉల్లి పాయ తొక్కలను మిక్సీలో వేసి కొంచెం నీటిని కలిపి రసంలా చేయాలి. మెత్తగా వచ్చే ఈ రసాన్ని కూడా చామంతి మొక్కకు ఎరువుగా వాడొచ్చు. వంటింటి వ్యర్థాలను ఎరువుగా చేసి వేస్తే మొక్క నిత్యం మొగ్గ తొడుగుతూనే ఉంటుంది.



**ఎక్కువగా..** ప్రతిసారీ పూలు విరిసిన తర్వాత ఆ కొమ్మ చివర కట్ చేస్తుండాలి. రెండు మూడు నెలలకొకసారి ముదిరిన కొమ్మల చివరలు కత్తిరిస్తుంటే పక్క నుంచి మరిన్ని కొమ్మలొచ్చి మొక్క గుబురుగా పెరుగుతుంది. ప్రతి కొమ్మ చివరా ఎక్కువగా మొగ్గలు తొడుగుతుంటాయి. ఆరోగ్యంగా ఉండటమే కాదు. ప్రతికొమ్మకూ పూలు విరబూస్తాయి. ❑

# శివతత్వమే కార్తికం

**శివత్తవం కార్తీక మాసం** బహుపుణ్య ప్రదం. ఈ మాసం ఒక విశిష్టమైనది. మానవునికి మనోవికాసం కాగలదు. శివారాధన ప్రతినిత్యం పుణ్యప్రదం. ఈ కార్తీకమాసంలో కార్తీక సోమవారం ప్రధానమైనది శివునికి ప్రీతికరం, శుభకరం, శివభక్తులకు అత్యంత ప్రీతికరం శివనామస్మరణ భక్తిశ్రద్దలతో చేసిన వారికి సకల శుభ ములు సంప్రాప్తిస్తాయి పరమ శివుడు భోళా శంకరుడు కోరిన వరాలిచ్చే కొంగు బంగారం లాంటి ధైవం పరమేశ్వరుడు, ఈశ్వరుడు, ముక్కంటి జటాజూటదారి, త్రినేత్రుడు, లింగేశ్వరుడు, జగదీశ్వరుడు, మహిశ్వరుడు, మల్లేశ్వరుడు, విశాదరుడు, గంగాధర, సాంబశివ, కైలాసనాధుడు, స్థితి, లయ కారుడు అయిన ఆ పరమశివునికి అనేక నామదేయాలు వున్నాయి. శివ లింగానికి అభిషేకం, అర్చనలు చేయడం, ఈ శివారాధనలో ప్రతి నిత్యం ఆదరణీయాలు చిన్నప్పుమార్కండేయుడు తన అపారమైన భక్తి ప్రవత్తులతో మృత్యువునే జయించాడు. సిరియాలుడు శివ నామస్మరణతో సాక్షాత్తు పరమ శివుణ్ణి ప్రసన్నం చేసుకోగలిగాడు అడవిలో వేటాడే కన్నప్ప శివభక్తికి పరీక్షలో నెగ్గి భక్తకన్నప్పగా మారిపోయాడు రావణుడు చూపిన కన్నప్ప శివ భక్తికి పరీక్షలో నెగ్గి భక్తకన్నప్పగా మారిపోయాడు రావణుడు చూపిన నిశ్చలమైన భక్తకి కైలాసమే కదిలి పోయింది. తుదకు అత్యాశతో ఆత్మలింగం పొందగలిగా కానీ అహంతో మళ్లీ పోగొట్టుకున్నాడు. ఇక శ్రీకాళహస్తి పవిత్ర పుణ్యక్షేత్రం అనగా శ్రీ అనగా సాలె పురుగు, పాము, అనగా కాళము, హస్తి అనేది ఏనుగు, ఈ మూడు ప్రాణులు కలిసి పోటీ పడి శివలింగం వల్ల పూజలు చేయడం తుదకు వీటి త్యాగం ఫలితంగా ఈ ప్రాంతానికి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం అని పేరొచ్చింది. శివాష్టకం, శివార్చన, లింగాష్టకం, కాళీ విశ్వేశ్వరుడు అయిన ఆ పార్వతీ పరమేశ్వరునికి మణిభూషితాలు 'ఓమ్ నమ శివాయ' అన్న నామస్మరణలో ఎంతో పరమార్థం దాగివుంది. నిజమైన భక్తిప్రవత్తులు కల వారికి శివుడే వరం ప్రాదిస్తాడు అని ప్రతీగతి. ఈ కార్తీక మాసం పరమ పవత్రమైనది. జ్యోతిర్లేంగాలు దర్శనం కూడా మనకు మోక్ష ప్రాప్తిని కలిగిస్తాయి శివ పురాణంలో శివతత్వం గురించి వివరించడం జరిగింది. మోక్ష ప్రాప్తికి శివనామ స్మరణ అత్యంత ప్రధానమైనది కార్తీక మాసం.

**-ఎల్.ప్రఫుల్ల చంద్ర**

ఆధ్యాత్మికం

# కివీస్‌జట్టుకు తడాఖా చూపించిన ఇంగ్లీష్ బ్యాటర్లు




## 20 పరుగుల తేడాతో కివీస్ ఓటమి

## మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జోస్ బట్లర్

**బ్రిస్బేన్:** సెమీస్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఇంగ్లండ్‌జట్టు తన తడాఖాచూపించింది. వరుస విక్టరీలతో దూసుకుపోతున్న న్యూజిలాండ్‌జోరుకు కళ్లెంవేసింది జోస్ బట్లర్‌సేన. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లు కోల్పోయి 159 పరుగులుమాత్రమే చేసింది. దీనితో 20 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ కొట్టింది ఇంగ్లండ్. గ్లెన్ ఫిలిప్స్ 367 బంతుల్లో 62 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు మూడుసిక్సర్లతో సూపర్ ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకపోయింది. కేన్ విలియమ్సన్ 40 బంతుల్లో 40 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ బౌలర్లలోక్రిస్‌వోక్స్ సామ్‌కరన్ చెరో రెండు వికెట్లు తీసారు. బెన్‌స్టోక్స్ మార్క్‌వుడ్ చెరోవికెట్ దక్కించుకున్నారు. ఈ విక్టరీతో ఇంగ్లండ్ రెంబోస్థానానికి ఎగబాకింది. న్యూజిలాండ్ అగ్రస్థానంలోనే కొనసాగింది. ఈమెగా టోర్నీలో కివీస్‌కు ఇదే తొలి ఓటమి. 180 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. న్యూజిలాండ్ ఓపెనర్ దేవాన్ కాన్వే కేవలం మూడు పరుగులుమాత్రమేచేసి క్రిస్‌వోక్స్ బౌలింగ్‌లో జోస్ బట్లర్‌కి క్యాచౌట్ అయ్యాడు. దీనితో 8 పరుగులకే తొలివికెట్ కివీస్ నష్టపోయింది. తర్వాత కాసేపటికే మరో ఓపెనర్ ఫిన్ అలెన్ కూడా సామ్‌కరన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. అలెన్ 11 బంతుల్లో 16 పరుగులు చేసాడు. దీనితో జట్టు స్కోరు 28 పరుగులవద్ద రెండో వికెట్ నష్టపోయింది కివీస్‌జట్టు. తర్వాత కెప్టెన్ కేన్ విలియమ్సన్‌తో కలిసిన గ్లెన్‌ఫిలిప్ జట్టును ఆదుకున్నాడు. ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును ముందుకు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో వీరిద్దరూ 50 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితేప్రమాదకరంగా మారుతున్న ఈజోడీని స్టోక్స్ విడదీశాడు. 40 పరుగులుచేసిన కేన్ విలియమ్సన్ ఆదిల్‌ఆషీద్‌కి క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితోమూడో వికెట్‌కి 91 పరుగుల విలువైన భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత గ్లెన్‌ఫిలిప్స్ అర్ధసెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. చివరిలో ఇంగ్లండ్ బౌలర్లు సూపర్‌బౌలర్లుగా మారారు. గెలుపుదిశగా సాగిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా తలకిందులైంది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. 36 బంతుల్లో 62 పరుగులుచేసిన ఫిలిప్స్‌కూడా ఔట్ అవడంతో కివీస్ చివరి 15బతుల్లో 45పరుగులు అవసరం అయింది. అంతకుముందు టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ రెచ్చిపోయింది. జట్టు బ్యాటర్లు రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 179పరుగులుచేసిన ఇంగ్లండ్ జట్టులో జాస్ బట్లర్ 47 బంతుల్లో 73 పరుగులుచేసింది.ఏడుఫోర్లు రెండు సిక్సర్లు ఉన్నాయి. అలెక్స్ హేల్స్ 40 బంతుల్లో 52 పరుగులు ఏడుఫోర్లుఒక సిక్సర్ అర్ధసెంచరీలతో చెలరేగారు. చివరిలో లియామ్ లివింగ్‌స్టోన్ 14 బంతుల్లో 20 పరుగులు చేసాడు. హ్యారీబ్రూక్ ఏడు, మొయిన్ ఆలీ ఐదు బ్యాటింగ్‌లోనిరాశ పరిచారు. న్యూజిలాండ్ బౌలర్లలో లూకీ ఫెర్గుసన్ రెండు వికెట్లుతీసాడు. టిమ్‌సౌథీ, మిచెల్ శాంట్నర్, ఇష్‌సోదీ తలా ఒక వికెట్‌తీసారు.




## ఆసీస్‌కు చిక్కులు తెచ్చిన కివీస్ ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టుకు ఇపుడు పెద్ద సమస్య వచ్చిపడింది. గ్రూప్‌వన్ కీలకపోరులో న్యూజిలాండ్‌పై ఇంగ్లండ్ 20 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇంగ్లండ్‌కు సెమీస్ ఛాన్స్ మెరుగుపడితే ఆస్ట్రేలియాకు కొత్త కష్టం వచ్చింది. న్యూజిలాండ్‌సైతం ఈ ఓటమితో సులువుగా సెమీస్‌కు చేరలేని దుస్థితి ఏర్పడింది. వర్షం కారణంగా గ్రూప్‌వన్‌లో మూడు మ్యాచ్‌లు రద్దవడం, ప్రధాన జట్లు న్యూజిలాండ్, ఆసీస్, ఇంగ్లండ్ పోటాపోటీగా తలపడుతుండటంతోగ్రూప్వన్ సెమీఫైనల్ ఆసక్తికరంగా ఉంది. నాలుగు మ్యాచ్‌లు పూర్తయేనాటికి న్యూజిలాండ్ ఐదు పాయింట్లుతో గ్రూప్‌వన్‌లో అగ్రస్థానంలో నిలిచింది.
ఇంగ్లండ్‌సైతం ఐదు పాయింట్లతోనే రెండోస్థానంలో ఉంటే ఆస్ట్రేలియాకూడా అవే పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. ఆసీస్ తొలిమ్యాచ్‌లో న్యూజిలాండ్ భారీ విజయాన్ని అందుకోవడంతో ఆ జట్టు రన్‌రేట్ 2.233గా ఉండటంతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా రన్‌రేట్ 0.304నెగిటివ్‌గా ఉండటంతో కలవరపెడుతోంది. నాలుగు ఐదు స్థానంలో ఉన్న శ్రీలంక ఐర్లాండ్ సెమీస్‌రేసు నుంచి తప్పుకున్నాయి. ఎలాంటి సమీకరణాలు లేకుండా న్యూజిలాండ్ సెమీస్‌చేరాలంటే శుక్రవారం ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో విదిగా గెలవాలి. సేఫ్‌సైడ్‌గా మెరుగైన రన్‌రేట్‌కూడా రావాలి. కివీస్ ఓడినా వర్షంతో రద్దయినా ఆజట్టు సెమీస్ అవకాశాలు కోల్పోయినట్లే. రద్దయితే కివీస్‌ఖాతాలో ఒక పాయింట్‌చేరుతుంది.
అప్పుడు ఆజట్టు సెమీఫైనల్‌చేరాలంటే ఇంగ్లండ్, ఆస్ట్రేలియా ఆడే తదుపరి మ్యాచ్‌ల్లో ఒకటి రద్దవ్వాలి. అప్పుడు మెరుగైన రన్‌రేట్‌కారణంగా కివీస్‌టోర్నీలో ముందడుగు వేస్తుంది. ఇంగ్లండ్ శ్రీలంకతో శనివారం జరిగేమ్యాచ్‌లో తప్పక గెలవాలి. ఓడినా రద్దయినా ఆ జట్టు కథ ముగిసినదే. ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్‌తో శుక్రవారం మ్యాచ్లఓజరిగే మ్యాచ్‌లో భారీ తేడాతో గెలవాలి. వందకుపైగా పరుగులు తేడా ఉండాలి. అలా అయితేనే జట్టుసెమీస్‌కు వెళుతుంది. ఓడినా, రద్దయినా జట్టుకథ కంచికే. మొత్తంమీదగ్రూప్‌వన్‌సెమీఫైనల్ మ్యాచ్‌లు చిన్నదేశాలు, వర్షంతోపాటు రన్‌రేట్‌పై ఆధారపడి ఉన్నాయి.

## బ్యాటింగ్‌లో రాహుల్‌కు కోహ్లీ పాఠాలు

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా వైస్‌కెప్టెన్ రాహుల్ వైఫల్యాలు కొనసాగుతున్ననేపథ్యంలో ఇపుడు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ పాఠాలు ఆతడికి అనివార్యం అయ్యాయి. మూడు మ్యాచ్‌లు కలిపి 22 పరుగులుమాత్రమేచేసిన రాహుల్‌ను జట్టునుంచి తొలగించాల్సిందేనంటూ అభిమానులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్న తరునంలో రాహుల్ బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో ఆడటం అనుమానమేనని అంచనాలు వేస్తున్నారు. బంగ్లామ్యాచ్‌కు ముందు టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌లో బిజీగా ఉంది. టీమిండియా రన్‌మెషిన్ కోహ్లీ కెఎల్‌రాహుల్‌కు బ్యాటింగ్ పాఠాలు చెప్పడం ఆసక్తికరంగా ఉంది. ప్రస్తుతం ఈ విడియోవైరల్‌గా మారింది. నెట్స్‌లో చాలాసేపు రాహుల్, కోహ్లీ మాట్లాడుకుంటూ కనిపించారు. ఈ సమయంలో కోచ్ రాహుల్ ద్రవిడ్ బ్యాటింగ్‌కోచ్ విక్రమ్ రాథోడ్‌కూడా రాహుల్‌ప్రాక్టీస్‌ను గమనించారు. కోహ్లీతో 20 నిమిషాలపాటుమాట్లాడిన రాహుల్ నెట్స్‌లోప్రాక్టీస్ ప్రారంభించాడు. ప్రాక్టీస్‌లోకూడా రాహుల్‌వద్దకువెళ్లిన కోహ్లీ ఫుట్‌వర్క్స్, స్టాన్స్ విషయంలో చిట్కాలు కొన్ని చెప్పాడు.




## అఫ్ఘాన్‌పై శ్రీలంక ఘనవిజయం

### ఆరువికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్తాన్ ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్‌లోభాగంగా గబ్బా వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘ నిస్తాన్ మీద శ్రీలంక ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొమ్మిది బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించి శ్రీలంక విజయాన్ని ముద్దా డింది. దీనితో సెమీస్‌కు వెళ్లేందుకు అవకాశాలను శ్రీలంక సజీవంగానే ఉంచుకుంది. మ్యాచ్‌లో ధనంజయ బ్యాటింగ్‌తో చెలరేగాడు. 42 బంతుల్లో 66 పరుగులుచేసి జట్టు విజయం సాధించడంలో కీలకంగా మారాడు. కుశాల్‌మెండిస్ 27 బంతుల్లో 25 పరుగుల ఉచరిత్ 18 బంతుల్లో 19 పరుగులు రాజపక్ష 14 బంతుల్లో 18 పరుగులుచేసారు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో హసరంగామూడు వికెట్లు, లాహీరు కుమార రెండు వికెట్లు తీయగా ధనంజయకూడా ఒక వికెట్‌తీసాడు. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచు కున్న ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 144 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంకముందుంచారు.ఓపెనర్ గుర్బాజ్ 24బంతులుఆడి 28 పరుగులుచేయగా ఉస్మాన్‌ఘని 27 బంతులకు 27 పరుగులుచేసాడు. ముజీబుర్ రెహ్మాన్ రెండు వికెట్లు తీయగా రషీద్‌ఖాన్ రెండుతీసినా లక్ష్యఛేదనలో శ్రీలంకను కట్టడిచేయలేకపోయారు.

## బంగ్లాజట్టుతో అమీతుమీకి టీమిండియా రెఢీ

### నేడు అడిలైడ్‌లో రెండుజట్లమధ్య అసలైన పోరు

**అడిలైడ్:** టీ20 ప్రపంచకప్ 2022లో దక్షిణాఫ్రికా చేతిలో ఖంగుతిన్న టీమిండియా మరో కీలకపోరుకు సిద్ధం అయింది. బుధవారం అడిలైడ్ వేదికగా బంగ్లా దేశ్‌తో పోటీపడుతోంది. సెమీస్‌రేసులో నిలవాలంటే టీమిండియా ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిందే. భారత్‌తో పోలిస్తే బంగ్లాదేశ్ చాలా చిన్నజట్టే అయినా ఏమాత్రం లైట్‌తీసుకోడానికి అవకాశం లేదు. 2016 టి20 ప్రపంచకప్‌లో బంగ్లా ఓడించినంతపనిచేసింది. ఈ క్రమంలోనే టీమిండియా అన్ని విధాలుగా సిద్ధమవుతోంది. అయితే ఈమ్యాచ్‌లో అడిలైడ్ పిచ్ కోహ్లీకి కలిసొస్తుంది.ఇప్పటివరకూ మూడు ఫార్మాట్లలోకలిపి తొమ్మిది మ్యాచ్‌లు ఆడిన విరాట్ 13 ఇన్నింగ్స్‌లో 843పపరుగులుచేసాడు. ఇందులో ఐదు సెంచరీలు ఉండగా అత్యధికస్కోరు 141. అడిలైడ్‌లో ఒకే ఒక టి20 మ్యాచ్ ఆడిన విరాట్ 90పరుగులతో అజేయంగా ఉన్నాడు. అసలే వర్షం ముప్పు ఉన్న ఈమ్యాచ్‌లో ఫలితం తేడా కొడితే భారత్ తట్టాబుట్టాసర్దుకుని ఇంటికి రావాల్సిందేనని కామెం ట్‌చేస్తున్నారు. గ్రూప్2లో ఐదు పాయింట్లతో దక్షిణాఫ్రికా టాప్‌లో ఉండగా భారత్ 4 పాయింట్లతో రెండోస్థానంలో ఉంది. బంగ్లాదేశ్ సైతం నాలుగుపాయింట్లతో ఉన్నప్పటికీ రన్‌రేట్‌కారణంగా మూడోస్థానానికి పరిమితమైంది. భారత్ సెమీస్ చేరాలంటే బంగ్లాదేశ్‌పై గెలవడంతోపాటు జింబాబ్వేను ఓడించాలి. ఈ రెండింటిలో ఒక్కటి ఓడినా వర్షంతో రద్దయినా విపత్కరపరిస్థితులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.



## ఫిఫా వరల్డ్‌కప్‌కు పాల్ పోగ్బా దూరం!

**దోహా:** ప్రపంచవ్యాప్తంగా అత్యంత క్రేజ్ ఉన్న సాకర్ సమరానికి కొద్దిరోజులుమాత్రమే మగిలి ఉంది. ఈనెల 20నుంచి డిసెంబరు 18వరకూ జరగనున్న ఫిఫా వరల్డ్‌కప్ మెగా టోర్నీకోసం అభిమానులు ఆసక్తితో ఉన్నారు. 2018లో అంచనాలకు భిన్నంగా ఫేవరేట్ టీమ్స్‌కు చెక్‌పెడుతూ టైటిల్ ఛాంపియన్‌గా నిలిచిన ఫ్రాన్స్ ఈసారి డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగనుంది. గత ప్రపంచకప్‌లో ఫ్రాన్స్ విజేతగా నిలవడంతో ఆజట్టుస్టార్ ఆటగాడు, మిడ్ పీల్డర్ పాల్ పోగ్బాది కీలకపాత్ర. అయితే ఈసారి మాత్రం ఫ్రాన్స్ ఆశలు అవిరయ్యేలా ఉన్నాయి.ఇప్పటికే స్టార్‌ప్లేయర్ ఎన్‌గోలో కాంటే గాయంతో ఫిఫా వరల్డ్‌కప్‌కు దూరంకాగా తాజాగా పోల్ పోగ్బా కూడా సాకర్ సమరంనుంచి వైదొలిగాడు. సెప్టెంబరులో మోకాలికి సర్జరీచేయించుకున్న పోగ్బా ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ఆతని ఏజెంట్ రఫేలా పిమెంటా వివరాలు వెల్లడించింది. ప్రపంచకప్‌కు ముందే తన క్లబ్‌టీమ్ జువెంటస్‌కు అందుబాటులో ఉంటాడని భావించారు. కానీ 29ఏళ్ల పోగ్బా కోలుకోడానికి మరింత సమయం పడుతుంది. గడచిన రెండువారాల్లోజరిపిన వైద్య సమీక్షలుచూస్తేపోగ్బా తన మోకాలిసర్జరీనుంచి పూర్తిగా కోలుకోలేదని తేలినట్లు ఆమె చెప్పింది.

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.50 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు మరోసారి భారీగా నమోదయ్యాయి. అక్టోబరు నెలకుగానూ రూ. 1,51,718 కోట్లు వసూలైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాదితో పోలిస్తే వసూళ్లు 16.6 శాతం మేర పెరగడం విశేషం. గతేడాది ఇదే సమయంలో రూ.1.30 లక్షల కోట్ల మేర జిఎస్‌టి వసూళ్లు జరిగాయి. తాజా వసూళ్లలో సిజిఎస్‌టి కింద రూ.26,039 కోట్లు, ఎస్‌జిఎస్‌టి కింద రూ.33,396 కోట్లు వసూలైనట్లు కేంద్రం తెలిపింది. ఐజిఎస్‌టి కింద రూ.81,778 కోట్లు సమకూరినట్లు పేర్కొంది. రూ.10,505 కోట్లు సెస్సుల రూపంలో వసూలైనట్లు వెల్లడించింది. జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత ఈ యేడాది ఏప్రిల్‌లో అత్యధిక వసూళ్లు నమోదయ్యాయి. ఆ నెలలో రూ.1.67 లక్షల కోట్లు జిఎస్‌టి వసూళ్లు జరిగాయి. వసూళ్లపరంగా అక్టోబరు నెల రెండోస్థానంలో నిలిచింది. మరోవైపు రూ.1.4 లక్షల కోట్లపైన జిఎస్‌టి వసూళ్లు నమోదవ్వడం ఇది వరుసగా ఎనిమిదోసారి. జిఎస్‌టి అమల్లోకి వచ్చాక తొమ్మిదో సారి కావడం విశేషం. ఇక తెలుగు రాష్ట్రాల జిఎస్‌టి వసూళ్ల విషయానికి వస్తే, ఎపిలో గతేడాది ఇదే నెలలో రూ.2879 కోట్లు వసూళ్లు జరగ్గా, ఈ యేడాది రూ.3,579 కోట్లు వసూలైనట్లు కేంద్రం తెలిపింది. గతేడాదితో పోలిస్తే జిఎస్‌టి వసూళ్లలో 24శాతం వృద్ధి నమోదైంది. తెలంగాణలో గతేడాది అక్టోబర్‌లో రూ.3,854 కోట్లతో పోలిస్తే ఈ యేడాది 11శాతం అధికంగా 4,284 కోట్ల రూపాయలు వసూళ్లు జరిగినట్లు కేంద్రం తెలిపింది.





## తగ్గిన వాణిజ్య సిలిండర్ల ధర

**ముంబై, నవంబరు 1:** ద్రవ్యోల్బణంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు నవంబర్ 1న ఇంధన కంపెనీలు కొంత ఊరటనిచ్చాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్లపై ఏకంగా రూ.115.50ను తగ్గించాయి. అయితే డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్ల ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. దేశంలో జులై నెల నుంచి ఇప్పటి వరకు వీటి ధరలను చమురు సంస్థలు మార్చకుండా స్థిరంగా కొనసాగిస్తున్నాయి. ఢిల్లీలో 19 కిలోల ఇండియన్ గ్యాస్ సిలిండర్ కొత్త ధర రూ.1,744గా ఉండగా, గతంలో రూ.1,859.50గా ఉంది. ముంబైలో రూ.1,696కి చేరుకున్నాయి. చెన్నైలో రూ.1,893కి చేరుకోగా, కోల్‌కతాలో రూ.1,846కి చేరుకున్నాయి. ఢిల్లీలో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.1,053గా ఉండగా, కోల్‌కతాలో రూ.10,79, చెన్నైలో 1,068.50, ముంబైలో రూ.1,052గా నమోదవుతున్నాయి. జులై వాణిజ్య సిలిండర్ ధర రూ.9 తగ్గింది. జూన్‌లో రూ.198, ఆగస్టులో రూ.36, సెప్టెంబర్‌లో రూ.100, అక్టోబర్ నెలలో రూ.25.50 చొప్పున తగ్గించింది. నవంబర్ నెలలో కంపెనీలు రూ.115.50 మేర తగ్గించింది. మొత్తంగా చూస్తే జూన్ నుంచి ఇప్పటి వరకు వాణిజ్య సిలిండర్ ధర రూ.619 మేర తగ్గింది. ఇది కమర్షియల్ సిలిండర్ వినియోగదారులకు పెద్ద ఊరట.



## టాటా స్టీల్ మాజీ ఎండి మృతి

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత ఉక్కు మనిషిగా పేరొందిన ఇరానీ టాటా స్టీల్ రిటైర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ జంషెడ్ జె ఇరానీ సోమవారం అర్ధరాత్రి జంషెడ్‌పూర్‌లో కన్ను మూసినట్లు టాటాస్టీల్ తెలిపింది. ఇరానీ 2011లో టాటా స్టీల్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి పదవీ విరమణ పొందారు. టాటా స్టీల్ కంపెనీ పేరును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన జంషెడ్ ఇరానీ 43యేళ్ల పాటు సంస్థ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అతను జూన్, 1936న నాగ్‌పూర్‌లో జిజి ఇరానీ, ఖోర్షెడ్ ఇరానీలకు జన్మించాడు. అతనికి భార్య డైసీ, ముగ్గురు పిల్లలున్నారు. గుణాత్మక ఉద్యమానికి మార్గదర్శకులలో ఇరానీకి గుర్తింపు ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో పోటీ పడగల నాణ్యతను కొనసాగించినప్పటికీ, ప్రపంచంలోనే అతి తక్కువ ధర కలిగిన ఉక్కు ఉత్పత్తిదారుగా అవతరించడంపై దృష్టిసారించి, టాటా స్టీల్‌ను తిరిగి ఆవిష్కరించుకునేలా అతను ప్రారంభించాడు. అతను 2003లో టాటా ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించాడు. జూన్2, 1936న నాగ్‌పూర్‌లో జిజి ఇరానీ, ఖోర్షెడ్ ఇరానీ దంపతులకు జన్మించారు. అతను 1956లో సైన్స్ కళాశాల నుంచి బిఎస్‌ఇ, 1958లో నాగ్‌పూర్ విశ్వవిద్యాలయం నుంచి జియాలజీలో ఎంఎస్ఇ పొందాడు. తర్వాత అతను యుకెలోని షెఫీల్డ్ విశ్వవిద్యాలయానికి జెఎన్‌గా వెళ్లాడు. టాటా స్కాలర్, అక్కడ అతను 1960లో మెటలర్జీలో మాస్టర్స్, 1963లో పిహెచ్‌డిని పొందాడు. ఇరానీ 1963లో షెఫీల్డ్‌లోని బ్రిటీష్ ఇరన్ అండ్ స్టీల్ రీసెర్చ్ అసోసియేషన్‌తో తన వృత్తిపరమైన వృత్తిని ప్రారంభించాడు. అయితే దేశం పురోగతికి దోహద పడాలని ఎల్లప్పుడూ తహతహలాడేవాడు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్‌కు అసిస్టెంట్‌గా 1968లో టిస్కోలో చేరడానికి భారతదేశానికి తిరిగి వచ్చాడు. అతను 1978లో జనరల్ సూపరింటెంట్‌గా, 1979లో జనరల్ మేనేజర్‌గా, 1985లో టాటా స్టీల్‌కు ప్రెసిడెంట్‌గా మారారు. ఆ తర్వాత 1988లో టాటా స్టీల్‌కు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసి 2001లో పదవీ విరమణ చేశారు. అతను 1981లో బోర్డ్ ఆఫ్ టాటా స్టీల్‌లో చేరారు. 2001 నుంచి ఒక దశాబ్దం పాటు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. టాటా స్టీల్, టాటా సన్స్‌తో పాటు, డాక్టర్ ఇరానీ టాటా మోటార్స్, యు టాటా టెలిసర్వీసెస్‌తో పాటు టాటా గ్రూప్ కంపెనీలకు డైరెక్టర్‌గా కూడా పనిచేశారు.



## అమెరికా సంస్థ నిర్ణయంతో యాక్సిస్ బ్యాంకు పతనం

**ముంబై, నవంబరు 1:** అమెరికాలోని బోస్టర్ ఆధారిత బైన్ కేపిటల్ మంగళవారం మార్కెట్లో బ్లాక్ డీల్ ద్వారా యాక్సిస్ బ్యాంకులో 1.24శాతం వాటాను విక్రయించింది. ఈ షేర్ల విక్రయ విలువ దాదాపు రూ.3,400 కోట్లుగా ఉందని సమాచారం. ఇందుకు ఫ్లోర్ ధర ఒక్కో షేరుకు రూ.888గా నిర్ణయించబడినట్లు తెలుస్తోంది. దీనికి ముందు మార్కెట్లు ముగిసే సమయానికి యాక్సిస్ బ్యాంకు షేర్లు రూ.906 వద్ద ముగిశాయి. బైన్ కేపిటల్‌కు యాక్సిస్ బ్యాంకులో మూడు ఫండ్‌ల ద్వారా 4.24 శాతం వాటాను కలిగి ఉంది. యాక్సిస్ బ్యాంకు మూల ధన స్థావరాన్ని విస్తరించడంలో సహాయపడటానికి నవంబరు 2017లో బోస్టన్‌కు చెందిన బైన్ ఒక ప్రైవేట్ రుణదాతలో రూ.11,626 కోట్లపెట్టుబడి పెట్టే ఒక కన్సార్టియానికి నాయకత్వం వహించింది. యేడాది ప్రాతిపదికన 25.25శాతం పెరిగింది. గడచిన ఆరు నెలల్లోనే 20శాతం రాబడిని అందించింది. అక్టోబరు 27, 2022న ఈ షేరు యేడాది గరిష్టమైన రూ.920కి చేరుకుంది. స్టాక్ యేడాది కనిష్ట ధర రూ.618.25గా ఉంది.




# వాణిజ్యం

## ఈక్విటీ సూచీలకు విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్ల అండ

**ముంబై, నవంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు మార్కెట్లకు మద్దతు నిచ్చాయి. ఉదయం సెన్సెక్స్ 61,065.58 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 374.76 పాయింట్లు లాభపడి 61,121.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 133.20 పాయింట్లు పెరిగి 18,145.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.65 రూపాయల వద్ద స్థిరపడింది. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, టిసిఎస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, రిలయన్స్, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీయ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరు త్రైమాసికంలో బలమైన త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సన్‌ఫారా షేర్లు ఇంట్రాడే మూడు శాతానికిపైగా పెరిగి 1,048 రూపాయల వద్ద రికార్డు గరిష్టానికి చేరాయి.

## యుపిఐ లావాదేవీలు 730 కోట్లు

**ముంబై, నవంబరు 1:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ లావాదేవీలు అక్టోబరులో రికార్డుస్థాయిలో 730 కోట్లకు చేరాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) వెల్లడించింది. ఈ లావాదేవాల విలువ రూ.12.11 లక్షల కోట్లని తెలిపింది. వార్షిక ప్రాతిపదికన లావాదేవీల సంఖ్యలో 73శాతం, విలువ 57శాతం పెరిగాయి. 2021 అక్టోబరులో లావాదేవీల సంఖ్య 325 కోట్లే కావడం విశేషం. పండుగ సీజన్ నేపథ్యంలోనే లావాదేవీల సంఖ్య, విలువ గణనీయంగా పెరిగాయి. గత రెండేళ్లుగా లావాదేవీలు విస్తరిస్తూ వస్తున్నాయి. కొవిడ్ కారణంగా మధ్యలో కొన్ని నెలలు మినహాయిస్తే ప్రతినెలా వృద్ధి నమోదవుతూనే ఉంది. ఈ యేడాది మేలో తొలిసారి యుపిఐ లావాదేవీల విలువ రూ.10 లక్షల కోట్లు దాటింది.

## బైజూస్ ఉద్యోగులకు ఉద్వాసన

### క్షమించాలంటూ సిఇఒ రవీంద్రన్ భావోద్వేగం

**ముంబై, నవంబరు 1:** ఎడ్టెక్ మేజర్ బైజూస్ ఇటీవలి కాలంలో భారీగానష్టాలను మూటకట్టుకుంది. కరోనా తర్వాత భారీగా అడ్వర్టైజింగ్ కోసం వెచ్చించడంతో ఈ స్టార్టప్ పరిస్థితి కొంత దిగజారింది. ఖర్చులను తగ్గించుకోవటానికే ఇప్పుడు ఉద్యోగులను భారీగా తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. బైజూస్ దాదాపు 2,500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. దీనిపై వ్యవస్థాపకుడు, సిఇఒ రవీంద్రన్ స్పందించారు. ఈ నిర్ణయాన్ని తప్పని పరిస్థితుల్లో తీసుకోవాల్సి వచ్చిందని, అందుకు తనకు 'నిజంగా క్షమించాలని' ఆయన ఇ-మెయిల్ ద్వారా కోరారు. తొలగింపునకు గురవుతున్న ఉద్యోగులు తనలో 5శాతమేనని ఆయన వ్యాఖ్యానించారు. లాభాలు ఆర్జించాలంటే భారీమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇ-మెయిల్‌లో వెల్లడించారు. కంపెనీని సుస్థిరమైన వృద్ధిబాటలో నడిపించేందుకు తీసుకున్న నిర్ణయంగా చెప్పారు. దీనిని లే ఆఫ్ కింద చూపడడం లేదని, కంపెనీని స్థిరమైన వృద్ధిబాటలో ఉంచడం ద్వారా తొలగించిన ఉద్యోగులను తిరిగి తీసుకురావడం ఇప్పుడు తనకున్న ప్రథమ ప్రాధాన్యతని భావోద్వేగ వీడ్కోలు నోట్‌లో ఉద్యోగకులకు తెలిపారు. ఉద్యోగులు తన జీవితంలో భాగమని అందులో వ్యాఖ్యానించారు. దేశంలో అత్యంత విలువైన స్టార్టప్ అయిన బైజూస్ గత నాలుగు సంవత్సరాలుగా విపరీతంగా అభివృద్ధి చెందింది. "ఇప్పుడు స్థిరంగా అభివృద్ధి చెందడం" లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీకి 2018-21 హైపర్ గ్రోత్ సంవత్సరానికి కంపెనీ వెల్లడించింది. కానీ 2022 కంపెనీ వ్యాపారంలో అనుకోని మార్పును తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు విస్తరించిన కంపెనీ ప్రస్తుతం లాభదాయకతకు ప్రాధాన్యత ఇస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.